VIS ALAANDHRA, VIJAYAWADA, Phone 376

* * * Regd No. H. 203

విశాలాంధ్ర

706430

సంపుటి 15 సంచిక 150] విజయవాడ • 2-9-1965 గురువారం [6 పేజీలు 8 పై

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15:50	17 00
మూడు మాసాలు	7.75	8.50
ఒక మాసం	2:65	2.90

కుష్టు సమస్త మహా వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్పిసిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంధే రఘురామ గుప్త
అమర జ్యోతి ప్రొడక్ట్స్ మారాపురం, కర్నూలు జిల్లా.

భారతీయ భాషల్లో సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణ

దేశం ముక్కచెక్కలు కావడానికి దారితీయదని లోక్‌సభలో నందా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

సర్వీస్ కమిషన్ పరీక్షలకు ప్రాంతీయ భాషలను వాడటంవల్ల దేశం ముక్కచెక్కలయ్యే ప్రమాదం లేదని హోం మంత్రి నందా నేడు లోక్‌సభలో చెప్పారు.

ప్రాంతీయ భాషలలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు అవకాశం కల్పించడం వల్ల భాషా ప్రాతిపదికపై దేశం ముక్క చెక్కలయ్యే ప్రమాదం గురించి, కేంద్ర ప్రభుత్వం ఆలోచించిందా అని శ్రీ హేంబారువా అడిగిన ప్రశ్నకు నందా జవాబు చెప్తూ అన్ని పరిణామాలను గురించి ఆలోచించిన తర్వాతనే కేంద్రం ఈ నిర్ణయం చేసిందని అన్నారు. ఈ నిర్ణయం పరిణామం విషయంలో గౌరవ సభ్యుని మాటలతో ప్రభుత్వం ఏకీభవించటం లేదు అని స్పష్టం చేశారు.

"రాజ్యాంగంలో పేర్కొనబడిన ప్రాంతీయ భాషలన్నింటిలో సర్వీస్ కమిషన్ పరీక్షలు జరపాలనేది ప్రభుత్వ విధానమని" అంతకు ముందు శ్రీ యం. యస్. ద్వివేది ప్రశ్నకు డిప్యూటీ మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా జవాబు చెప్పారు.

ఈ సంవత్సరం సెప్టెంబరు నెలనుండి సివిల్ సర్వీసు కమిషన్ పరీక్షలకు హిందీని ప్రత్యామ్నాయ భాషగా అనుమతించాలనే నిర్ణయాన్ని ఎందుకు అమలు జరపకుండా వాయిదావేశారని శ్రీ ద్వివేది ప్రశ్నించారు.

ఏభాషా గ్రూపుకు చెందిన వారికి అవకాశాలు లేకుండా ఉండేటట్లు చూస్తామని మరొక ప్రశ్నకు మిశ్రా జవాబుగా చెప్పారు.

అఖిలభారత సర్వీసులకు కోటా పద్ధతిని ఎందుకు అంగీకరించలేదో స్టేట్ మంత్రి శ్రీ హాథీ వివరించారు.

కాశ్మీరుపై త్వరలో యూథాంట్ ప్రకటన

స్వరణ్ సింగ్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 31

కాశ్మీరు పరిస్థితిపై ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్ రేపో మాపో ఒక ప్రకటన చేయవచ్చునని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు పార్లమెంటు విదేశీ వ్యవహారాల ఉపసంఘ సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

దౌత్య రంగంలో, ముఖ్యంగా ఐరాసలో కాశ్మీరు సమస్యపై సంభవించగల పరిణామాలను గురించి నేటి సమావేశంలో చర్చించినట్టు తెలుస్తున్నది.

కాశ్మీర్ విషయంలో ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను ఈ సమావేశంలో అంతా హార్దికంగా బలపర్చారట.

గుజార్లకు పారితోషికం

హెలికాప్టర్ ప్రమాదంలో గాయపడిన భారత సైనికులకు సహాయం చేసిన అయిదుగురు గుజార్లకు కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ నేడు శ్రీనగర్‌లో వెయ్యేసి రూపాయల పారితోషికం అందజేశారు.

శ్రీనగర్‌కు ఉత్తరంగా ఇంజన్ చెడిపోవటంవల్ల హెలికాప్టర్ కొండలపై దిగింది. ఆ సంఘటనలో గాయపడిన భారత సైనికులను ఆ అయిదుగురు గుజార్లు అన్ని విధాల సహాయం చేసి వారి ప్రాణాలను కాపాడారు.

విజయానికి అభినందనలు

హాజీపీర్ కనుమను భారత సైనికులు వశపర్చుకొన్న సందర్భంలో, అభినందనలు తెలుపుతూ కాశ్మీర్ గవర్నరు డాక్టరు కరణ్ సింగ్, ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ భారతరక్షణ మంత్రికి సందేశాలు పంపారు.

దున్నపోతును గుద్ది పట్టాలు తప్పిన రైలు ఇంజన్

అంబాలా, సెప్టెంబరు 1

శ్రీనగర్‌నుంచి వస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజను మంగళవారం [illegible] కురుక్షేత్ర స్టేషన్ యార్డులో పట్టాలు దాటుతున్న దున్నపోతును గుద్దిన ఫలితంగా పట్టాలు తప్పింది.

అస్సాం-నాగభూమి సరిహద్దులు

యథాతథంగా వుంచడానికి అంగీకారం

కోహిమా, ఆగస్టు 31

అస్సాం-నాగభూమి సరిహద్దుల వివాదంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించేవరకు, వాటిని యథాతథంగా కొనసాగించాలని అస్సాం, నాగభూమి ముఖ్యమంత్రులు ఆగస్టు 28 వ తేదీన సమావేశమై, ఒక ఒప్పందానికి వచ్చారు.

కార్మిక సహకార సంస్థల కిచ్చే అప్పులపై వడ్డీరేటు

తగ్గించాలని సూచన

చండీఘర్, ఆగస్టు 31

కార్మిక నిర్మాణ సహకార సంస్థలకు యిస్తున్న అప్పులపై వసూలు చేస్తున్న 9 శాతం వడ్డీరేటు "అన్యాయమైనది. దానిని తగ్గించాలని, అప్పుడే ఆ సహకార సంస్థలు మనగలుగుతాయని ఇక్కడ జరుగుతున్న అఖిలభారత కార్మిక, నిర్మాణ సహకారసంస్థల గోష్ఠిలో పలువురు డిమాండు చేశారు.

ఆ సహకార సంస్థలకుగల పెట్టుబడి పరిమితమైనది గనుక, చేసినపనులకు బిల్లులను త్వరితంగా చెల్లించాలని, సహకార సంస్థలలో కార్మికులు వాటాలను ఖరీదుచేయడానికి ప్రభుత్వం అప్పులు యివ్వాలని. ఆ అప్పును వాయిదా పద్ధతిమీద కార్మికుల కూలినుంచి మినహాయించాలని ఈ గోష్ఠిలో సూచనలు చేశారు.

ఈ గోష్ఠి నేటితో ముగిసింది.

ఇప్పట్లో డి. ఏ. పెంచేది లేదట!

లోక్‌సభలో శ్రీ భగత్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

ఈసారి కేంద్ర ఉద్యోగుల కరువుభత్యం మార్చి 12 మాసాల్లో సగటున సగటున 165 పాయింట్లు పెరిగితే పునఃపరిశీలించబడుతుంది. అని ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ యీ రోజు లోక్‌సభలో చెప్పారు.

ప్రస్తుతానికి అందిన సమాచారాన్నిబట్టి ఈ సంవత్సరం జూన్ నాటికి సూచిక సగటున 160.75 పాయింట్లు వుందని ఆయన చెప్పారు.

ధరలు విపరీతంగా పెరుగుతున్నందున దాస్‌కమిషన్ సిఫారసులను అనుసరించి ఆరేసి మాసాలకొకసారి యిచ్చిన కరువు భత్యం పునఃపరిశీలించబడాలన్న ఒక సభ్యుని సూచనను ఆయన తిరస్కరించారు.

మూడో పేకమిషన్‌ను ఏర్పాటుచేసే ఆలోచనయేమీలేదని ఆయన శ్రీఅర్జున్ అరోరా ప్రశ్నకు జవాబు యిచ్చారు.

నాజర్‌కి, ఫైజల్‌కి శాస్త్రి సందేశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 31

ఏమెన్ సమస్యపై ఐక్యఅరబ్ రిపబ్లిక్, సౌదీ అరేబియాలు ఒడంబడిక చేసుకున్నందుకు హర్షాన్ని వెలిబుచ్చుతూ భారత ప్రధాని శ్రీ శాస్త్రి అధ్యక్షుడు నాజర్‌కి, రాజు ఫైజల్‌కి సందేశాలు పంపారు.

ఊరీ రంగంలో భారత సైనికుల పోరాట పటిమ

పి. టి. ఐ. ప్రత్యేక విలేకరి వివరణ

ఊరీరంగంలోని యుద్ధరేఖ, ఆగస్టు 31

కాశ్మీరులోని ఊరీ రంగంలో యుద్ధవిరమణ రేఖను అధిగమించి పాక్ ఆక్రమిత కాశ్మీరులో 8 మైళ్ళ దూరం చొచ్చుకు పోయిన భారత రక్షణ దళాలు ప్రస్తుతం తమ స్థానాలను సుస్థిరం చేసుకొంటున్నవని ఆ రంగంనుంచి పి. టి. ఐ. ప్రత్యేక విలేకరి రాస్తున్నారు.

ఈ రంగంలో భారత రక్షణ దళాలు హాజీపీర్ కనుమతోపాటు మరొక ఏడు గుట్టలను కూడా ఆక్రమించుకొన్నారు.

ఈ పీర్ పంజాల్ పర్వతశ్రేణి భారత సైనిక బలాల ఆధీనం కావడంతో, పూంచ్ ప్రాంతంలో భారత రక్షణ దళాల శక్తి ఎదురులేనంతటిదని సైనిక పర్యాలోచకులు భావిస్తున్నారు.

సరిగ్గా ఈ ప్రాంతంనుంచే పాక్ ఆక్రమణ ప్రవేశకారులు పెద్ద సంఖ్యలో ఈ మధ్య కాశ్మీరులోకి చొరబడ్డారు. ఈ ప్రాంతంలోని పాక్ దుండగులను ఏరివేసే కార్యక్రమంలో ప్రస్తుతం భారత సైనికులు నిమగ్నులై వున్నారు.

హాజీపీర్ కనుమ పడిపోయినందువల్ల పాక్ సైనికబలాలు మోర్టార్లతో [illegible] కాల్పులకు భారత సైనిక దళాలు దీటైన జవాబు యిస్తున్నాయి.

ఈ రంగంలోని భారత సైనికులలో ఆత్మవిశ్వాసం వ్యక్తమవుతున్నది. "శత్రువులను నరకానికి పంపిస్తాం" అని భారత సైనికులు ఆత్మవిశ్వాసంతో అంటున్నారు.

పాక్ ఆక్రమిత "ఆజాద్ కాశ్మీర్" అధ్యక్షులు భారతదేశాన్ని [illegible] ప్రకటన [illegible] చేసిన [illegible], తమ ప్రాంతంనుంచి భారత సైనిక దళాలు ఖాళీచేసి వెళ్ళిపోవటం మంచిదని ఆయన తన ప్రకటనలో [illegible]. పాక్ రేడియో ప్రచారాలు ఏమైనా భారత సైనికులు పకపకా నవ్వుతున్నారు.

అయితే, భారత సైనికులలో [illegible] [illegible] భావం కానరావటంలేదు. ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోనటానికైనా వారు సిద్ధంగా వున్నారు.

శత్రువులపై భారత సైనిక దళాలు సాగిస్తున్న కాల్పులు ఈ కొండలలో ప్రతిధ్వనిస్తున్నాయి.

ఇక్కడకు సమీపానగల గ్రామాలలో పౌర జీవనం యథావిధిగా సాగిపోతున్నది. భయోత్పాతం ఎక్కడా కానరావటంలేదు. భారత సైనికులకు స్థానికులు అన్నివిధాల సహకారం అందజేస్తున్నారు.

భారత సైనికులు ద్విముఖమైన ముట్టడి ద్వారా హాజీపీర్ కనుమను వశపర్చుకొన్నారు. ఒకవైపు ఒక దళం, నడుమ మరొకదళం నడిచివేశాయి. సంకుల భీకర పోరాటం జరిగింది.

మూడు గంటలపాటు హోరాహోరీ పోరాటం జరిగినపిమ్మట, స్థావరాలు భారత సైనికుల వశమయ్యాయి.

పాక్ సైనికులు చెల్లాచెదురై పారిపోయారు. కనీసం 12 శత్రుశవాలను భారత సైనికులు చూశారు. పెద్దమొత్తంలో ఆయుధ సామగ్రి, ఆహారపదార్థాలు మన సైనికుల వశమయ్యాయి.

సంఘర్షణ ముగిసిన తరువాత భారత సైనిక దళాల పురోగమనం నిరాఘాటంగా సాగిపోయింది.

హాజీపీర్ కనుమను వశపర్చుకోవడానికి ముందు భారత సైనికులు యుద్ధవిరమణ రేఖను దాటి, 14 మైళ్ళ దూరం పాక్ ఆక్రమిత కాశ్మీరులోకి చొచ్చుకుపోయారు.

బొంబాయిలో టాక్సీ, గ్యాస్ కార్మికుల సమ్మెలు

7 వేల టాక్సీలు, గ్యాస్ సరఫరా పూర్తిగా బంద్

బొంబాయి సెప్టెంబరు 1

బొంబాయిలో నేడు టాక్సీ డ్రైవర్లు, బొంబాయి గ్యాస్‌కంపెనీ కార్మికులు సమ్మెలు ప్రారంభించారు.

బోనస్ సమస్యపై గ్యాస్‌కంపెనీ కార్మికులు 1500 మంది నేటినుంచి సమ్మె సాగిస్తున్నారు. దీని ఫలితంగా గ్యాస్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.

బొంబాయిలో నిన్న టాక్సీ డ్రైవర్ల ప్రదర్శనపై పోలీసులు జరిపిన క్రూరమైన లాఠీచార్జీకి నిరసనగా టాక్సీ డ్రైవర్లంతా సమ్మెచేశారు.

బొంబాయిలోని 7 వేల టాక్సీలు ఈవేళ వీధులలో తిరగటంలేదు.

దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి బొంబాయి నగరం చేరిన ప్రయాణీకులు టాక్సీలు లేక రైల్వేస్టేషనులందు, విమానాశ్రయంలోను, రేవులలోను గుంపులు గుంపులుగా మిగిలిపోయారు.

సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఫెర్నాండెజ్ ఈ సమ్మెకు నాయకత్వం వహిస్తున్నారు.

వీరి సౌకర్యార్థం "బెస్టు" సర్వీసువారు అదనపు బస్సులను నడుపుతున్నారు. ఈ వేళ "ప్రయివేటు" టాక్సీల పంట బాగా పండింది.

బోనస్ ఆర్డినెన్సుపై హైకోర్టులో కంపెనీ దావా

బొంబాయి, ఆగస్టు 31

బోనస్ ఆర్డినెన్సును సవాల్‌చేస్తూ బొంబాయి గ్యాస్‌కంపెనీ అనే ఒక పారిశ్రామిక సంస్థ పెట్టుకున్న దరఖాస్తును మహారాష్ట్ర హైకోర్టు నేడు దాఖలు చేసుకున్నది.

ప్రదర్శకులపై కాల్పులు

బొంబాయి, ఆగస్టు 31

బొంబాయిలో నేటి సాయంత్రం టాక్సీవారి ప్రదర్శనపై పోలీసులు ఎనిమిది రౌండ్ల రివాల్వర్ కాల్పులు జరిపారు.

దాదాపు వేయిమందికి పైగావున్న ప్రదర్శకులు రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంముందున్న పోలీసు వలయాన్ని ఛేదించుకొని ముందుకు పోవడానికి ప్రయత్నించారని పోలీసులు ఆరోపిస్తున్నారు.

కాల్పులు జరపడానికి ముందు పోలీసులు ప్రదర్శకులపై లాఠీ చార్జీ, భాష్పవాయు ప్రయోగాలు జరిపారు.

ఈ కాల్పుల మూలంగా ఒక్కవ్యక్తి మాత్రమే గాయపడినట్లు, కాల్పులు గాలిలోకి కాల్చడం జరిగిందని బొంబాయి పోలీసు కమిషనర్ నేడిక్కడ పత్రికల వారితో చెప్పారు.

ప్రదర్శకుల సమూహం మూడు వందల టాక్సీలతో సచివాలయం ముందుకు వచ్చారని, వీరిలో కొందరు పోలీసులపై రాళ్ళు రువ్వారని ఆయన ఆరోపించారు.

రాళ్ళు రువ్విన ఫలితంగా 12 మందికి పైగా పోలీసు అధికార్లు గాయపడ్డారని, సమీపంలోని కొన్ని భవనాలు, ప్రయివేటు మోటారుకార్ల గాజుకిటికీలు బద్దలయ్యాయని ఆయన అన్నారు.

పెట్రోలు ధరలు పెరిగిన కారణంగా తమ బాడుగ మైలుకి 25 పైసలు పెంచాలని బొంబాయి టాక్సీవారి యూనియన్‌లు డిమాండ్ చేస్తూ ఈ ప్రదర్శనను నిర్వహించింది.

ఎస్. టి. వో ఆఫీసులోని దుండగులొకరి తరఫున, తప్పుడు పరిపాలనకు నిరసనంగా ప్రదర్శకులు ఒక దిష్టిబొమ్మను ప్రదర్శించారని టాక్సీ పనివారి యూనియన్ అధ్యక్షుడు జార్జి ఫెర్నాండెజ్ తెలిపారు.

ఈ టాక్సీలనుండి దాదాపు వేయిమంది ప్రదర్శకులు తిరిగి ఈ దిష్టిబొమ్మను తీసుకొని సచివాలయంముందుకు వెళ్ళడానికి ప్రయత్నించారని, వీరిని నిరోధించడానికి పోలీసులు ప్రయత్నించగా ప్రదర్శకులు ఈ దిష్టిబొమ్మను పోలీసు అధికారిమీదికి విసిరి వేశారని పోలీసు కమిషనర్ అన్నారు.

ఈ గంద్రగోళంలో కొంతమంది ప్రదర్శకులు పోలీసువలయాన్ని దాటుకొని ముందుకు పోవడానికి ప్రయత్నించారని, ఈ సందర్భంలో పోలీసులు లాఠీచార్జీ బాష్పవాయు ప్రయోగం జరిపారని ఆయన అన్నారు.

ఏదీ లెక్కచేయక ప్రదర్శకులు పోలీసులపై రాళ్ళు రువ్విన అనంతరం ముగ్గురు పోలీసు అధికార్లు ప్రదర్శకులపై 8 రౌండ్ల రివాల్వరు కాల్పులు జరిపారని చెప్పారు.

కాశ్మీర్‌లో ఎవరు దురాక్రమణదారో చెప్పలేడట!

సింహళ ప్రధాని ధోరణి

కొలంబో, ఆగస్టు 31

కాశ్మీర్‌లో ఎవరు దురాక్రమణదారో తాను ఖచ్చితంగా చెప్పలేనని సింహళ ప్రధాని డడ్లీ సేనానాయకే నేడు పార్లమెంటులో అన్నారు.

భారత-పాకిస్తాన్‌లు రెండూ సరిహద్దులు దాటి సైన్యాలను పంపుతున్నాయి. అటువంటప్పుడు ఏ దేశానికి దురాక్రమణదారని నేను ముద్ర వేయాలి? అని ఆయన అన్నారు.

విదేశీ మంత్రిత్వశాఖ పద్దులపై జరిగిన ఓటింగ్ సందర్భంలో శ్రీ లంక ఫ్రీడం పార్టీ సభ్యులు [illegible] ఈ విషయమై ప్రస్తావించగా ప్రధాని పై విధంగా జవాబు చెప్పారు.

'కాశ్మీర్ [illegible] దేశం కాదు అది" డడ్లీ సేనానాయకే అన్నారు.

ఏ. ఐ. సి. సి. సభ తాలూకు బాకీలు

మధ్యప్రదేశ్ ప్రభుత్వం లాయర్ నోటీసు

భోపాల్, ఆగస్టు 31

1957 సంవత్సరంలో ఇండోర్‌లో జరిగిన ఏ. ఐ. సి. సి. సభ తాలూకు కొన్ని బాకీలు రాబట్టుకొనేటందుకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి లాయర్ నోటీసు యిచ్చేందుకని నిర్ణయించింది.

ఈ సభ తాలూకు రాష్ట్రప్రభుత్వానికి రావలసిన మొత్తం 47 వేల రూపాయలు. అయితే దానిలో 14 వేల మొత్తానికి మాత్రమే నోటీసు ఇస్తారట. మిగతా పనుల గురించి వివాదం వుందట: అందుకని ఆ విషయం పెద్ద మనుషుల ముందు పెట్టి పరిష్కారం చేసుకోవాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

ఈ విషయం గురించి రాష్ట్ర శాసనసభలో యీరోజు అర్ధగంట [illegible] జరిగింది.

67 పాక్ దుండగుల శవాలు స్వాధీనం

భారత రక్షణ బలగాలకు కొంతమంది పాక్ సైనికాధికారుల వశం

న్యూఢిల్లీ, ఆగస్టు 31

భారతీయ సైనికులు పట్టుకున్న ప్రాంతాలలో ఇంతవరకూ 63 పాక్ దాడిదారుల శవాలు దొరికినట్లు నేటి ఉదయానికి ఇక్కడికి అందిన సమాచారం తెల్పుతున్నది. మరో 51 మంది పాక్ దాడిదార్లు గాయపడ్డారు. వీరుగాక ఇంకా అనేకమంది పాక్ దాడిదార్లు మరణించటమో లేక గాయపడటమో జరిగింది.

ఒక పాకిస్తానీ సైనిక మేజర్, ఇతర హోదాలలోవున్న మరో 13 మంది పట్టుబడ్డారు. ఈ స్థావరాలను పట్టుకొనడంలో జరిగిన సంఘర్షణలో 14 మంది భారత సైనికులు మరణించారు.

జమ్మూ-కాశ్మీర్‌లోని వివిధ రంగాలలో భారత రక్షణ బలగాలు పాక్ దాడిదారులను గాలించి పట్టుకుంటున్నారు. యూరికి దక్షిణంగా యుద్ధవిరమణ రేఖపై 200 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని మన సైనిక దళాలు ఖాళీ చేయిస్తున్నాం.

ఈ నెల 29 వ తేదీన దక్షిణ రంగంలో జరిగిన పెద్ద సంఘర్షణలో 2 వందల మంది పాక్ దాడిదార్లపై భారత సైనికులు రెండు వైపుల నుండి కాల్పులు జరిపి భారీనష్టాలు కలిగించారు. ఈ పోరాటంలో పాక్ దాడిదారు 41 శవాలను భారీఎత్తున ఆయుధాలను, మందుగుండు సామగ్రిని వదలివేసి పారిపోయారు.

రెండో పెద్దసంఘర్షణ ఈనెల 29వ తేదీన కాశ్మీర్ లోయలో జరిగింది. దీనిలో 27 మంది పాక్ దాడిదార్లు వధించబడ్డారు. పెద్దసంఖ్యలో గాయపడ్డారు.

మరొక రంగంలో సంఘర్షణ జరిగిన ప్రాంతంలోనే పాక్ దాడిదార్లు మరో 31 శవాలను పూడ్చివేసినట్లు గ్రామీణుల సమాచారం అందింది.

వీరుగాక అదనంగా మరో 18 మంది పాక్ దాడిదార్లను భారత సైనికులు పట్టుకొన్నట్లు గత 24 గంటలలో అందిన సమాచారం తెలుపుతున్నది.

వీరిలో 17 మంది పోలీస్ సేనను పరిసరాలలో జరిగిన సంఘర్షణలలో చిక్కారు. భారత సైనిక బలగాలు వీరిని వెన్నంటి తరిమి పట్టుకొన్నాయి.

యుద్ధవిరమణరేఖ ప్రాంతంలోనూ, ఇతర రంగాలలోనూకూడా కాల్పులు కొనసాగుతూనే వున్నాయి.

పంజాబీ సుబాకు సుముఖ వాతావరణం

సంత్ ఫతేసింగ్ సూత్రబద్ధ వైఖరి ఫలితం

అమృతసర్, ఆగస్టు 31

పంజాబీసుబా సమస్యపై కేంద్రప్రభుత్వం సంత్ ఫతేసింగ్‌తో తెరవెనుక రాయబారాలు నడిపిస్తున్నట్లు తెలుస్తున్నది.

కేంద్ర హోమ్ మంత్రి ప్రత్యేక దూత శ్రీ రామనాథ్‌సేన్ ఈమధ్యనే ఇక్కడ సంత్ ఫతేసింగ్‌తో రహస్య చర్చలు జరిపి, తిరిగి వెళ్ళారు.

పార్లమెంటులో పంజాబీసుబా సమస్యపై కేంద్ర హోంమంత్రి చేయవలసిన ప్రకటన వాయిదా పడటంకూడా, ఈ సమస్య పరిష్కారానికి గల అవకాశాలను సూచిస్తున్నదని ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

హిందువుల వైఖరిలో మార్పు

పంజాబీసుబా సమస్యపై హిందువుల వైఖరిలో కూడా స్పష్టమైనమార్పు కానవస్తున్నది. ఉదాహరణకు ఆర్యసమాజ నాయకులలో ఒకరైన శ్రీ వీరేంద్ర ఈమధ్య సంత్‌ఫతేసింగ్‌ను కలుసుకొని, పంజాబీసుబా ఏర్పడితే "హిందువుల హక్కులకు" రక్షణ ఏమి కల్పిస్తారని ప్రశ్నించారు. ఆ విషయంలో తెల్ల కాగితంపై ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ తాను తప్పకుండా సంతకం పెట్టగలనని సంత్‌ఫతేసింగ్ సమాధానమిచ్చారు. సంత్‌ఫతేసింగ్‌తో సమావేశం సంతృప్తికరమైనదని శ్రీ వీరేంద్ర ఆ సమావేశానంతరం బహిరంగంగా ప్రకటించారు.

తారాసింగ్ వైఖరిపై విమర్శ

పంజాబీసుబాకోసం సంత్ ఫతేసింగ్ ప్రారంభించిన ఉద్యమాన్ని మాస్టర్ తారాసింగ్‌కూడా బలపరుస్తున్నారు. అంతమాత్రాన మాస్టర్ తారాసింగ్ వివాదమైన 'సిక్కుల స్వయం నిర్ణయాధికారం' అన్నదానిని తాను బలపర్చడంలేదని సంత్‌ఫతేసింగ్ పి. టి. ఐ. ప్రత్యేక విలేకరికి స్పష్టంచేశారు.

మీరు నా ఉద్యమాన్ని బలపర్చదల్చుకుంటే మీ స్వయం నిర్ణయాధికార నినాదాన్ని ప్రచారం చేయటం మానుకోవాలని కూడా నేను తారాసింగ్‌కు స్పష్టంచేశాను. అందుకు నా సలహాను ఆయన సమ్మతించారు కాని, దురదృష్టవశాత్తు ఆయన తన మాటను నిలబెట్టుకోవటం లేదు." అనికూడా సంత్‌ఫతేసింగ్ వివరించారు.

"భాషాప్రయుక్త రాష్ట్రాలు కోరేవారికి దుష్పదేశాలు రుచదాము"

పంజాబ్ తాత్కాలిక గవర్నరు ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 31

భాషా ప్రయుక్త రాష్ట్రాలు కావాలని కోరుకున్నవారికి దుష్ఫలితాలు అందుకోవాలని పంజాబ్ తాత్కాలిక గవర్నరుగా నియమితులైన శ్రీ ఉజ్జ్వల్ సింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

అయితే ఆయన సంత్ ఫతేసింగ్ పంజాబీ సుబా సాధనకు తలపెట్టిన ఉద్యమం గురించి ప్రత్యక్షంగా ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదు.

సింగపూర్‌లో బ్రిటిష్ సైనిక స్థావరాలు

విదేశాలపై దాడికి వినియోగించరాదని ప్రధాని లీ ప్రకటన

సింగపూర్, ఆగస్టు 31

విదేశాలపై దాడికి సింగపూర్‌ను వేదికగా చేసుకోవడానికి బ్రిటన్ ప్రయత్నించిందే 24 గంటలలో తమదేశంలోని బ్రిటిష్ సైనిక స్థావరాలను ఖాళీచేయవలసిందిగా తన ప్రభుత్వం కోరుతుందని, సింగపూర్ ప్రధాని లీ నేడన్నారు.

బ్రిటిష్ సైనిక స్థావరాలు సింగపూర్ ఉనికికి అవసరమనికూడా అదే సందర్భంలో ఆయన అన్నారు.

ఏవో పత్రికా విలేకరుల కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

ఇండొనేసియా దాడిచేస్తే ఏమిచేస్తారని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్తూ "అప్పుడేమి చేస్తాం. అ దాడి [illegible] - దానికి ఎవరు దాడి అవసరం" అన్నారు.

కాని తమకుకూడా సింగపూర్ [illegible] తెలుసుకోవటం అవసరం అని చెప్పారు.

1981 లో బ్రిటన్‌తో [illegible] విషయమై [illegible] అవసరమని తాను కోరుతున్నానని అన్నారు.

కోలారు బొగ్గుగని కార్మికుల సమ్మె కొనసాగింపు

రాబర్ట్సన్ పేట, ఆగస్టు 31

కోలారు బంగారు గని కార్మికులు సుమారు 13 వేలమంది నేటికూడా పనులకు వెళ్ళలేదు.

నిన్న జరిగిన కార్మికుల సమావేశంలో సమ్మె విరమణపై ఎట్టి నిర్ణయం జరగలేదు. నేటికి సమ్మె ప్రారంభమై 18 వ రోజు.

కేంద్ర [illegible] ఉపమంత్రి శ్రీ వి. ఆర్. [illegible] కార్మికసంఘ నాయకులతో ఆగస్టు 21న [illegible] జరిపిన చర్చలు [illegible] సమ్మె విరమణకు [illegible] అంగీకారం కుదిరింది.

ఈ ప్రాంతంలో జరుగుతున్న సమ్మెను [illegible] [illegible] ఆరోపణలపై రాబర్ట్సన్‌పేట పోలీసులు 26 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.

వీరితో కలుపుకొని యింతవరకు మొత్తం అరెస్టయినవారి సంఖ్య 88 కి చేరుకుంది.

ద. వియత్నాంలో అమెరికా సేనలకు హాంగ్ కాంగ్ రేవునుండి సరుకులు

చైనా ఇంతవరకూ అభ్యంతరం చెప్పని వైనం

హాంకాంగ్, ఆగస్టు 31

హాంకాంగ్‌ద్వారా చైనా తయారుచేసిన వస్తువులు దక్షిణ వియత్నాముకు చేరి, అక్కడ అమెరికా సైన్యాలకు చక్కగా ఉపయోగపడుతున్నా, ఇంతవరకు చైనా తన అభ్యంతరాన్ని తెల్పలేదు.

వియత్నాంలో అమెరికా సైనిక చర్యలు మితిమీరిన నాటినుంచి బ్రిటిష్ వలస అయిన హాంకాంగ్ వాణిజ్యం బాగాభివృద్ధి చెందింది. వియత్నాంలోని అమెరికా సైన్యాలకు హాంకాంగ్ [illegible], హాంకాంగ్ [illegible] అమెరికా [illegible] యుద్ధ సామగ్రిని సైగాన్‌కి తరలిస్తారు.

అమెరికా సప్తమ నౌకాదళం ఓడలు మందిసిటీ కోసం, ఇతర పనులకోసం హాంకాంగ్ రేవుకి ప్రతిరోజూ వస్తుంటాయి.

అమెరికాకు, దక్షిణ వియత్నాంకు అవసరమయిన అనేకరకాల పారిశ్రామిక వస్తువులు హాంకాంగ్‌లో అమ్ముడుపోతాయి. ప్రతిరోజు హాంకాంగ్ నుంచి ఈ సరుకుల్ని తీసుకొని పడవలు సైగాన్‌కు పోతుంటాయి.

ఇక్కడ [illegible] హాంకాంగ్ సైగాన్‌కు [illegible] ఈ యంత్రసామగ్రిలో అత్యధికం [illegible] చైనానుంచి వస్తున్నవే. ఈ విధంగా చైనా తయారువస్తువులు హాంకాంగ్ ద్వారా సైగాన్ చేరుతున్నాయి. ఈ రకం వ్యాపారం ద్వారా పెకింగ్ ప్రభుత్వానికి విదేశీ ద్రవ్య మారకం పుష్కలంగా లభిస్తుంది.

హాంకాంగ్ ద్వారా దక్షిణ వియత్నాంలో [illegible] పెకింగ్ ప్రభుత్వం ఇంతవరకు తన అభ్యంతరం వ్యక్తం చేయటంలేదు. హాంకాంగ్‌కు ఆహారం చైనానుండి వస్తుంది. దానిని ఆ మెరికా [illegible] హాంకాంగ్ [illegible] చేస్తుందేమోనని చైనా [illegible] అభ్యంతరం పెట్టని [illegible].

వియత్నాం గెరిల్లాలకు సహాయం చేసి, ఉత్తర వియత్నాంపై అగ్నివర్షం కురిపించడానికి ఉపయోగపడుతున్న వస్తువుల [illegible] కంటే విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించుకోవటం ముఖ్యమని చైనా ప్రభుత్వం భావిస్తున్నట్టున్నదని హాంకాంగ్‌లోని వాణిజ్య పరిశీలకులు అంటున్నారు.

ఉత్తర సరిహద్దున చైనా సైన్యం

సిడ్నీ, ఆగస్టు 31

మన దేశం ఉత్తర సరిహద్దు ఆవల 3 లక్షల చైనా సైన్యం మోహరించి వుందని భారత ప్రభుత్వ న్యాయ మంత్రి శ్రీ ఏ. కె. సేన్ యీ రోజు యిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

అక్కడ 11 డివిజన్లు (పదాతిదళ డివిజన్లు), మొత్తం 20 డివిజన్ల చైనా సైన్యం వుంది. వారు భారత దేశపు ఉత్తర సరిహద్దు [illegible] మైళ్ళ పొడుగునా మోహరించి వున్నారు అని ఆయన చెప్పారు.

సహకార జాతీయ బ్యాంక్ ఏర్పాటు

కేంద్రానికి సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 31

సహకార రంగం ఆర్థిక వ్యవస్థను బలపరచడానికి జాతీయ సహకార బ్యాంకు ఒకటి ఏర్పాటు చేయడం అవసరమని, ఆ బ్యాంకు [illegible] ఒక నిపుణుల కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

ప్రభుత్వం, రిజర్వ్‌బ్యాంక్ [illegible] [illegible] బ్యాంకు [illegible] కమిటీ సిఫార్సు చేసింది.

నాగార్జునసాగర్ నిర్వహణకు కేంద్రం విముఖత

న్యూఢిల్లీ, ఆగస్టు 31

నాగార్జున సాగరు ప్రాజెక్టును కేంద్రం తీసుకొనే ప్రసక్తి లేదని, కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో స్పష్టంగా చెప్పారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ యమ్. యస్. మూర్తి తెచ్చిన తీర్మానంపై జరిగిన అరగంట చర్చకు మంత్రి జవాబిస్తూ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ముఖ్యమయినదని ప్రతి రాష్ట్రమూ ఏదో ఒక ప్రాజెక్టును కేంద్రం తీసుకోవాలని కోరుతున్నాయని అన్నారు.

రాజ్యాంగ [illegible] దేశంలోని [illegible] ప్రాజెక్టులన్నిటిని [illegible] ఏకపక్షాన్ని [illegible] [illegible] అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు [illegible] కేంద్రం [illegible]. ఈ సంవత్సరానికి [illegible] [illegible] అన్నారు.

కేంద్ర ప్రభుత్వం కేవలం [illegible] [illegible] కాదని, [illegible] ద్వారా కేంద్రం [illegible] అన్నారు. [illegible] కేంద్రం [illegible] అన్నారు.

నాగార్జునసాగర్‌ను కేంద్రం తీసుకోవాలనే [illegible] [illegible], [illegible] కేంద్రం [illegible] [illegible] విమర్శించారు.

విశాలాంధ్ర

పాక్ దుండగులపై ఎదురు దాడి

కాశ్మీర్‌లో భారత సైన్యాలు, పాక్ దుండగులపై ఎదురు దాడి చర్యలు ప్రారంభించాయి. యుద్ధ విరమణ రేఖకి అవతలవున్న కీలకమైన కొన్ని స్థావరాలను స్వాధీనం చేసుకున్నాయి. యూరీ రంగంలో, యుద్ధ విరమణ రేఖకి ఆవలవున్న హాజీపీర్ కనుమను ఆక్రమించుకున్నాయి. ఈ కనుమగుండానే పాకిస్తాన్ దుండగులు పెద్ద ఎత్తున భారత భూభాగంలోకి ప్రవేశించారు. కనుక ఈ కనుమను స్వాధీనం చేసుకోవడంద్వారా, పాకిస్తాన్ ఆక్రమ ప్రవేశకులు తిరిగిభారత దేశంలోకి రాకుండా మార్గాలను మూసి వేసినట్లేనని ప్రభుత్వ వర్గాలు ప్రకటిస్తున్నాయి.

భారత సేనల ఎదురు దాడులకు దేశప్రజ యావన్మందీ సంతృప్తిని వెలిబుచ్చి తీరుతారు. కాశ్మీర్‌పై పదే పదే దురాక్రమణ జరుపుతున్న పాకిస్తాన్ దుండగుల దుశ్చర్యలు తిరిగి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవటం అత్యవసరం. "ముందు ముందు పాక్ దురాక్రమణ చర్యలకు అవకాశం లేకుండా చేసేందుకే" భారతసేనలు పై కీలక స్థానాలను ఆక్రమించుకున్నాయని కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ స్పష్టం చేశారు.

ఈ సైనిక చర్యలతో పాటు కాశ్మీర్‌లో అక్రమంగా ప్రవేశించి రహస్యంగా తలదాచుకుంటున్న పాకిస్తానీ చొరబాటుదారుల ఏరివేత కార్యక్రమంకూడా త్వరితగతిని సాగుతున్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్నది.

కాగా, పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చినట్లు, యింతటితో ప్రమాదం తీరిపోయినట్లు భావించటంమాత్రం పూర్తి పొరపాటు.

పాకిస్తాన్ దుండగులు ఇంత పెద్ద ఎత్తున కాశ్మీర్‌లో ప్రవేశించటానికిగల కారణాలు రెండు:

పాక్‌ప్రభుత్వం, ఈ దుండగులకు సకలఆయుధాలను సప్లయిచేసి కాశ్మీర్‌లోకిప్రవేశపెట్టింది ఇది మొదటికారణం

ఐరాస పర్యవేక్షకులు, ముఖ్యంగా వారి అధిపతినిమ్మో, ఉద్దేశపూర్వకంగా ఈ దురాక్రమణదారుల ప్రవేశానికి అనుమతించారు. ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదులు, భారత, పాకిస్తాన మధ్య తగాదా ఏర్పడ్డపుడల్లా పాకిస్తాను బలపరచే దుష్టవిధానంలో భాగమే నిమ్మో దుశ్చర్య.

కనుక, శక్తివంతమైన సైనిక చర్యలతోపాటు పాశ్చాత్యరాజ్యాల కుట్రల పట్ల అప్రమత్తతను ప్రదర్శిస్తూ, వారి పన్నాగాలను ఎప్పటి కప్పుడు దృఢంగా ప్రతిఘటించటం ద్వారానే, కాశ్మీర్‌లో పాక్ దురాక్రమణ తిరిగి జరగకుండా ప్రభుత్వం నివారించగలదు. కాని, ఆ విధమైన ఖచ్చితమైన సామ్రాజ్య వ్యతిరేక ధోరణి ప్రభుత్వ వర్గాల ప్రకటనలో ఎచ్చటా కనపడదు.

ఐరాస కార్యదర్శి యూథాంట్ ఆదేశంమేరకు, జనరల్ నిమ్మో ఐరాస కార్యాలయానికి వెళ్ళి, కాశ్మీర్ ఘటనలపై ఒక నివేదిక ఇచ్చాడు కాని ఆ నివేదికను ప్రకటించటానికి యూథాంట్ సిద్ధపడటంలేదు. నిమ్మో తిరిగి శ్రీనగర్‌కు వస్తున్నాడు.

"జనరల్ నిమ్మోతో కలిసి కాశ్మీర్‌లో యుద్ధ విరమణ పరిస్థితిని ఐరాస ప్రధాన కార్యదర్శి సమగ్రంగా పరిశీలించారు. ఈవిషయంలో నూతన ప్రయత్నాలను ఆయన చేయసంకల్పించారు. ఈ సమయంలో ఆ ప్రయత్నాలను వెల్లడించటం సహాయకారికాదు" అని యూథాంట్ ప్రకటించారు.

కాశ్మీర్‌పై భారత ప్రభుత్వం మెదలువంచి, పాకిస్తాన్‌దురాక్రమణను కప్పిపుచ్చటానికే ఐరాస కార్యదర్శి ప్రయత్నిస్తున్నాడని ఎంచవలసి ఉంటుంది.

కాశ్మీర్ ఘటనలపై ఆగస్టుమొదట్లో ఒక ప్రకటన తయారుచేసి కూడా ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదుల వత్తిడి ఫలితంగా ఆ ప్రకటనను యూథాంట్ విడుదలచేయక ఆపివేశాడు. మధ్యవర్తి పేరుతో రాల్ఫ్ బంచ్‌ని కాశ్మీర్‌కు పంపాలని ప్రయత్నించి, భారతప్రభుత్వ వ్యతిరేకత ఫలితంగా ఆఖరు క్షణంలో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు. ఇప్పుడు జనరల్ నిమ్మో ఇచ్చిన నివేదికనుగాని, తన కొత్త ప్రయత్నాలనుగాని ప్రకటించకుండానే, తిరిగి ఐరాస పర్యవేక్షక దళాధిపతిగా నిమ్మోను కాశ్మీర్ పంపుతున్నాడు

ఈ చర్యలన్నిటిలోనూ పాశ్చాత్య రాజ్యాల అదృశ్యహస్తం ఉన్నది.

5 వేల పైచిలుకు పాకిస్తాన్ దుండగులు, సివిలియన్ దుస్తులలో ఆయుధాలతోసహా, యుద్ధ విరమణ రేఖని దాటుతుండగా వారిని అనుమతించటమేగాక, సివిలియన్ దుస్తులలో ఉన్నవారిని ఆటంకపరిచే అధికారం తనకులేదని ఆత్మసమర్థన చేసుకున్న మోసకారి నిమ్మో. దాడిచేసే దుండగులు సివిలియన్ దుస్తులతో కాక, సైనిక యూనిఫారాలలో ప్రవేశిస్తారని నిమ్మో అనుకున్నాడా?

నిమ్మో, తదితర ఐరాస పర్యవేక్షకుల విద్రోహం, కాశ్మీర్ దుర్ఘటనల కన్నిటికీ మూలకారణం. దానికి తోడు కేంద్ర ప్రభుత్వ, ఏమరపాటు భారత సైనికవర్గాల, గూఢచారిశాఖల నిర్లక్ష్యం. వీటన్నిటి ఫలితంగానే కాశ్మీర్ రాజధాని సమీపానికి దుండగులు రాగలిగారు.

దేశభక్తిపూరితులైన కాశ్మీర్ ప్రజలు ముందుగా పాకిస్తాన్ దాడి మూకలను గురించి సమాచారం అందించినా, పట్టించుకోని భారత సైనికాధికారుల నిర్లక్ష్యం ఈసందర్భంలో తీవ్రంగా గర్హించవలసి వుంది.

చివరకు కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ తదితరుల చొరవ ఫలితంగా శ్రీనగర్‌కు ప్రమాదం కొద్దిలో తప్పిపోయింది. పాకిస్తాన్ దుష్టపన్నాగాలు ప్రస్తుతానికి భగ్నమయ్యాయి

ఇప్పటికీ వేలాది పాకిస్తానీ దుండగులు కాశ్మీర్‌లో తలదాచుకొనివున్నారు. వీరి ఏరివేత పూర్తికానిచో తిరిగి పాకిస్తాన్ పెద్దఎత్తున సైనికదాడిచేస్తే ఆ దురాక్రమణకు వీరు తోడ్పడుతారనటంలో సందేహంలేదు. అసలు కాశ్మీర్‌లోకి వారిని ప్రవేశపెట్టటంలో పాకిస్తాన్ ఉద్దేశమే అది.

ఇటి ప్రమాదకర పరిస్థితులు కొనసాగుతుండగా ఈ దురాక్రమణకు పూర్తి తోడ్పాటు ఇచ్చిన జనరల్ నిమ్మోను తిరిగి కాశ్మీర్‌లో అడుగు పెట్టనివ్వటం, కొరివితో తల గోక్కోవటం తప్ప మరొకటికాదు. కనుక నిమ్మో తిరిగి కాశ్మీర్‌లో అడుగు పెట్టటానికే భారత ప్రభుత్వం అంగీకరించరాదు.

కచ్ ఒప్పందంలోనూ సామ్రాజ్యవాదుల మధ్యవర్తిత్వాన్ని అంగీకరించటంద్వారా భారతప్రభుత్వం, ప్రమాదకరమైన లొంగుబాటు ప్రదర్శించింది. తిరిగి ఈనాడూ అదేవిధమైన ధోరణి ప్రదర్శిస్తున్నది

ఈ లొంగుబాటు విసర్జించనిదే, కేవలం సైనికచర్యల ద్వారా కాశ్మీర్ సుస్థిరరక్షణ సాధ్యంకాదు.

కాశ్మీర్ రక్షణకు కాశ్మీర్ ప్రజల ఐచ్ఛిక సహకారం అవసరం రహస్యంగా దాగివున్న వేలాది పాక్ దుండగుల ఏరివేత మరొక విధంగా సాధ్యం కాదు. కనుక కాశ్మీర్‌లో పౌరరక్షణ దళాలను ఏర్పరచుటద్వారాను, ప్రజల ఐచ్ఛిక సహకారాన్ని పొందటానికి ఇతర చర్యలు తీసుకోవటంద్వారాను ప్రభుత్వం ఇందుకు పూనుకోవాలి

కాశ్మీర్ సంరక్షణ యావత్ భారత దేశానికే సంబంధించిన సమస్య. భారత ప్రజలఅందరి సహకారంతోనే తిరిగి పాక్ దుండగులు మన భూభాగంపై దాడులు చేయకుండా కాపాడుకోగలం. సరిహద్దు రాష్ట్రమైన మణిపూర్‌లో ఆహార సమస్యను పరిష్కరించటానికి బదులు, అన్నార్తులపై కాల్పులు జరుపుతున్న ప్రభుత్వం పాకిస్తాన్ దురాక్రమణకు వ్యతిరేకంగా మణిపూర్ ప్రజల సహకారాన్ని ఎలా పొందగలదు? కనుకనే దేశరక్షణసమస్యలోఅంతర్భాగంగా, దేశంలోని తిండి దొంగలపై కఠిన చర్యలు తీసుకుని టోకు ధాన్య వ్యాపారాన్ని జాతీయం చేసి, ఆహార సమస్యను పరిష్కరించవలసిందిగా ప్రజాతంత్ర పార్టీలన్నీ ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

సామ్రాజ్యవాదుల కుట్రలపట్ల ఖచ్చితమైన వ్యతిరేకత, ఆహారసమస్యా పరిష్కారానికి నిర్దిష్టమైన చర్యలు ఈ రెండూ లేనిదే, కేవలం సైనికచర్యల ద్వారానే కాశ్మీర్ రక్షణ పూర్తవుతుందని ప్రభుత్వం భావిస్తే అది పూర్తి పొరపాటు అవుతుంది.

వీర వియత్నాం విముక్తి పోరాటం

1945 సెప్టెంబరు 2 న వియత్నాం స్వాతంత్ర్యం ప్రకటించింది. ఆనాటినుండి సెప్టెంబరు 2 వియత్నాం జాతీయ దినంగా పరిగణింపబడుతూ వుంది. గత 20 సంవత్సరాలుగా వియత్నాం ప్రజలు తమ స్వాతంత్ర్య రక్షణకై, మొదట ఫ్రెంచి సామ్రాజ్యవాదులతోనూ, ఆతరువాత అమెరికన్ సామ్రాజ్యవాదులతోనూ సాగిస్తున్న వీరోచిత పోరాట చరిత్రను ఈ వ్యాసం వివరిస్తున్నది.

శ్రీ సాధన్ ముఖర్జీ

రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ, జపాన్లు ఓడిపోయాక ఫ్రెంచి, బ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్యవాదులు ఆగ్నేయాసియాలో తమ దురాక్రమణ లక్ష్యాల సాధనకు చర్యలు ప్రారంభించారు.

వీరు యీ ప్రాంతాన్ని ఒక కొత్త యుద్ధరంగంగా మార్చారు. క్రమేణా అనేక దురాక్రమణలతో ప్రారంభమైన వీరి చర్యలు కొరియా యుద్ధంలో పరాకాష్ఠనందుకొన్నవి. జాతీయ విముక్తి ఉద్యమాలకు, వలస వాదులకు మధ్య యుద్ధంగా యిది పరిణమించింది.

చాంగ్ కై షేక్‌ను తరిమివేసి సోషలిస్టు రాజ్యంగా అవతరించిన నవ చైనాను పునరాక్రమించుకోవాలనే దుష్టచింతనలతో అమెరికా, కొరియా విభజనను శాశ్వతం చేసింది. దక్షిణ కొరియాలో తిష్టవేసింది. ఆ తరువాత జరిగిన విషయాలన్నింటినీ యిక్కడ తడవ వలసిన అవసరంలేదు. 194 సెప్టెంబరు రెండవ తేదీకే జపాన్ లొంగిపోయింది. 8 వ తేదీన అమెరికా సైన్యాలు దక్షిణ కొరియాలో ప్రవేశించాయి.

1945 సెప్టెంబర్ 2 వ తేదీనే వియత్నాం స్వతంత్ర ప్రకటన జరిగింది. తాత్కాలిక ప్రభుత్వం యేర్పడింది. అంతకు క్రితం నెలలోనే అక్కడ ఆగస్టు విప్లవమనే పేరిట చరిత్ర ప్రసిద్ధమైన సంఘటన జరిగింది.

జాతీయ తిరుగుబాటు

వియత్నాం భూభాగం చాలాకాలంగా ఫ్రెంచి ఆక్రమణలో వుండింది. దూరప్రాచ్యరంగంలో రెండవ ప్రపంచయుద్ధం యింకా ముమ్మరంగా సాగుతుండగానే 1945 మార్చి 9 న జపాన్ సైన్యాలు ఇండో చైనాపై దాడి చేశాయి. ఒక రోజయినా తిరస్కరించకుండానే ఫ్రెంచి సైన్యాలు లొంగిపోయాయి.

వియత్నాం జాతీయ విముక్తి పోరాటంలో యింతటితో ఒక నూతన దశ ప్రారంభమైంది. ప్రస్తుత శతాబ్దం రెండవ దశాబ్దం నుండే వియత్నామీయులు తమ దేశ విముక్తికోసం పోరాడుతున్నారు. 1930 జనవరి 6 వ తేదీన ఇండో చైనా కమ్యూనిస్టు పార్టీ యేర్పడింది ఆ తరువాత దాని పేరును వర్కర్స్ పార్టీగా మార్చారు. అనేక తిరుగుబాట్లూ, సమ్మెలకూ నాయకత్వం వహిస్తూ పార్టీ అభివృద్ధి చెందింది.

మార్చి 9 న జపాన్ సైన్యాలు ఫ్రెంచి బలగాలను తరిమివేయటంతోనే ఇండో-చైనా కమ్యూనిస్టుపార్టీ ఫాసిస్టు జపాన్‌వారికి వ్యతిరేకంగా బృహత్ విముక్తి ఉద్యమానికి పిలుపు యిచ్చింది. క్రమేణా ఈ విముక్తి ఉద్యమం పురోగమించింది. పలు ప్రాంతాలు విముక్తి చెంద నారంభించాయి.

1945 ఏప్రిల్‌లో ఉత్తరవియత్నాం సైనిక సభ జరిగింది. విముక్తి సైన్యాలకు కేంద్ర నాయకత్వం ఏర్పాటయింది. సార్వత్రిక తిరుగుబాటుకు పథకాలు సిద్ధమైనాయి

జూలైలో పోట్స్‌డాం సభ జరిగింది. ఈ సభ అనంతరం సోవియట్ యూనియన్ ఆగష్టులో మంచూరియా రంగంలో జపాన్‌పై పెద్ద ఎత్తున దాడి ప్రారంభించింది.

సరిగా అదేసమయానికి వియత్నాం దేశభక్తులుగూడ జపాను మూకలపై దాడి ప్రారంభించారు.

ఆగష్టు 19 న దేశవ్యాపితంగా విప్లవ తిరుగుబాటు జరిగింది. ఇదే ఆగష్టు తిరుగుబాటు జపాన్‌మూకలు ఓడిపోయాయి. రాజ్యాధికారం ప్రజల హస్తగతమైంది. జపాన్ వాళ్ళ చెప్పు చేతల్లో మెలిగిన బావోదై చక్రవర్తి పదవీ భ్రష్టుడైనాడు.

పాతికేండ్లపాటు జాతీయ విముక్తి పోరాటానికి నాయకత్వం వహించిన డాక్టర్ హోచిమిన్, పామ్‌వాన్ డాంగ్ ప్రభృత ప్రజానాయకులు ఒక స్వాతంత్ర్య ప్రకటనను సిద్ధం చేశారు.

వియత్నాం జాతీయోద్యమ పిత డాక్టర్ హోచిమిన్ యీ ప్రకటనను హనోయ్‌లో చదివారు. 80 సంవత్సరాలపాటు దేశభక్తులు గావించిన రక్తతర్పణ నేటికి యీ ప్రకటనలో ప్రతిఫలించిందని ఆయన చెప్పారు. రాజ్యాధికారం ఫ్రెంచివారినుండిగాక జపాన్ నుండి ప్రజల హస్తగతమైనదని ఆయన ప్రకటించారు.

బంధ విముక్తి

"వంద సంవత్సరాలుగా మనలను బంధించిన దాస్య శృంఖలాలు తెగిపోయాయి. వియత్నాం స్వతంత్రమైంది. రాచరికాన్ని వదిలించుకున్నాం. ఆస్థానంలో ప్రజాతంత్ర రిపబ్లిక్ ఏర్పడింది. వియత్నాం తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధులుగా ఫ్రాన్స్‌తో యింత వరకు వుంటున్న వలస సంబంధం అంతమైందని ప్రకటిస్తున్నాం. వియత్నాం ఫ్రాన్స్‌ల మధ్య గతంలో కుదుర్చుకొనబడిన ఒప్పందాలన్నీ రద్దయిపోయాయి. వియత్నాంలో యికపైన ఫ్రాన్సుకు ఏలాంటి ప్రత్యేక హక్కులులేవు". అని డాక్టర్ హోచిమిన్ ప్రకటించారు.

ఈ స్వాతంత్ర్య ప్రకటన జరిగిన మూడు వారాలకే అంటే సెప్టెంబర్ 25 న (194) బ్రిటన్ తోడ్పాటుతో ఫ్రెంచి బలగాలు వియత్నాంమీద దాడి చేశాయి. సైగాన్ నగరాన్ని ఆక్రమించుకున్నాయి.

వియత్నాం యుద్ధానికి యీ విధంగా నాంది ప్రస్తావన జరిగింది. దక్షిణ వియత్నాంలో పెద్ద భాగాన్ని ఫ్రెంచి వలసవాదులు పునరాక్రమించుకున్నారు. దీంతో వియత్నాం జాతీయ విముక్తి పోరాటం ఒక కొత్తదశలో ప్రవేశించింది.

ఫ్రెంచి వారితో ఒకవైపు యుద్ధం జరుగుతూ వుండగానే 1946 జనవరిలో దేశ వ్యాపిత సాధారణ ఎన్నికలు జరిగాయి. జాతీయ పార్లమెంటులో 300 స్థానాల్లో రెండు వందల ముప్ఫయి స్థానాలు విముక్తి సంఘటన (వియత్‌మిన్)కు లభించాయి.

మార్చి మొదటి వారంలో జాతీయ పార్లమెంటు సమావేశం జరిగింది. డాక్టర్ హోచిమిన్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 1946 మార్చిలో ఫ్రాన్స్ వియత్నాం ప్రజాస్వామిక రిపబ్లిక్‌ను గుర్తించింది. ఆ తరువాత వరుసగా ఫ్రాన్స్‌తో అనేక ఒప్పందాలు జరిగాయి. రక్తపాతాన్ని నివారించేకోసం కొత్త రిపబ్లిక్ ఫ్రెంచి వారికి అనేక ముఖ్యమైన సౌకర్యాలు కల్గించింది.

1946 మార్చి ఒప్పందాన్ని ధృవపరుస్తూ ఫ్రెంచి, వియత్నాం ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వాల మధ్య సంధిపై సంతకాలు జరిగాయి. ఉభయుల మధ్య శత్రు చర్యల నిలిపివేతకు అంగీకారం కుదిరింది. దక్షిణ వియత్నాంపై సార్వభౌమాధికారం, విదేశాంగ వ్యవహారాల్లో వియత్నాం ప్రజారిపబ్లిక్‌కు స్వేచ్ఛ, యిత్యాది అంశాలపై 1947 సంవత్సరం జనవరిలోగా సంప్రతింపులు ప్రారంభం కావాలని అంగీకరించబడింది.

ఫ్రెంచి ప్రభుత్వం యీ సంధిని వమ్ముచేసి ఉల్లంఘించింది. నవంబర్ 20 వ తేదీన హైఫాంగ్ రేవుపైన దాడిచేసింది. డిసెంబరు 17 న హనోయ్‌పై దాడితో ప్రారంభించి రిపబ్లిక్‌పై వరుసగా దాడులు మొదలు పెట్టింది. వియత్నాం దేశభక్తులు యీ దాడులన్నింటినీ వీరోచితంగా ప్రతిఘటించి నిలద్రొక్కుకున్నారు

ఈ వీరోచిత ప్రతిఘటన 8 సంవత్సరాల పాటు నిరంతరంగా కొనసాగింది. వియత్నాం దేశభక్తులు యెన్నో త్యాగాలు చేశారు.

1954 మే 7 న జరిగిన డీన్ బీన్ ఫూ పోరాటంలో వలసవాదులవెన్ను విరిగింది. ఆ తరువాత మరికొద్దిరోజుల పాటు అక్కడ కూడా ఫ్రెంచి సైన్యాలు కొంత గింజుకున్నా ఫలితమేమీ లేదని తేలిపోయింది

ఇండో చైనా వివాద పరిష్కారానికి 1954 ఏప్రిల్ 24 జెనీవాలో సంప్రతింపులు ప్రారంభమైనాయి. శాంతి స్థాపన జరగకుండా సమస్య పరిష్కారం కాకుండా అమెరికా ఆదినుంచి యీ సంప్రతింపులను అడ్డుకొడుతూనే వచ్చింది.

అమెరికా కుతంత్రాలు

తన ఎత్తున్న యుద్ధపు ఎత్తులు పారకపోగా డల్లెస్ వెళ్ళిపోయాడు. అతనికి స్థానంలో బెడెల్ స్మిత్ వచ్చాడు. అమెరికా గూఢచారిశాఖ మెకార్థీ మరొకా ఆ కా అతడి వెంట నిలబడి జెనీవా సంప్రతింపులను విచ్ఛిన్నం చేయటానికి తంటాలుపడింది.

ఫ్రెంచి ప్రధాని మెండేస్ ఫ్రాన్స్ జూలై 20 లోగా ఇండో చైనా శాంతి సాధిస్తాననీ, లేదా తన పదవికి రాజీనామా యిచ్చి పోతాననీ తన దేశ ప్రజలకు వాగ్దానం చేశాడు. ఈ గడువు దగ్గరపడేకొద్దీ అమెరికన్ మంతనాలు కుట్రలు మరింత ముమ్మరమైనవి.

చివరకు ఒప్పందం కుదిరింది అమెరికా ప్రతినిధి యీ ఒప్పందంలో తన ప్రభుత్వానికి సంబంధం లేదని ప్రకటన చేశాడు అయితేకుదిరిన పోరాట విరమణ ఒప్పందాన్ని మార్చేటందుకు తమ ప్రభుత్వం బల ప్రయోగానికి పూనుకోదంటూ కల్లిబొల్లి కబుర్లు చెప్పారు.

ఇండోచైనాపై ఆధిపత్యం సంపాదించేటందుకు చేసిన తమ ప్రయత్నం విఫలమవటంతో వేరే ఎత్తుగడ కుట్రలకు ఒడిగట్టనారంభించింది. ఫ్రెంచివారికి యుద్ధపరికరాలు సరఫరా చేసేటందుకటూ ఓం ప్రథమంగా అమెరికా ఇండో చైనా రంగంలోకి ప్రవేశించింది. 1950 మార్చి 19 వ తేదీన రెండు అమెరికా నౌకలు యుద్ధ సామాగ్రితో సైగాన్ నదిలోకి ప్రవేశించాయి

1951-54 మధ్య కాలంలో గూఢచారి చర్యలు, విధ్వంసక చర్యలు జరుపుతూ మొత్తం వందమందికి పైగా అమెరికన్లు ఇండో చైనాలో పట్టుబడ్డారు.

ఇండో చైనాపై వారి దాడులకు ఫార్మోసా స్థావరమైంది.

1954లో తమ బంటు గో దిన్ దియం నే నేవాదికి అమెరికన్లు సైగాన్‌లో పట్టం కట్టారు.

జెనీవా ఒప్పందం జరిగిన 80 రోజులకు 17 వ అక్షాంశరేఖ పోరాట విరమణ రేఖగా ఉత్తర వియత్నాంలో అధికార మార్పిడి జరిగింది. ఉత్తర వియత్నాంనుండి ఫ్రెంచి సైన్యాలు వెడలిపోయాయి

పోరాట విరమణకు అంగీకరించిన మీదట ఏమన్నీ 300 రోజులలో పూర్తి కావాలనీ, వియత్నాం ఏకీకరణ కోసం 1956 జూలైలో సాధారణ ఎన్నికలు జరపాలని జెనీవా ఒప్పందం నిర్దేశించింది.

ఈ ఎన్నికలు జరగలేదు. ఫ్రెంచివారి భృత్యుడు చక్రవర్తి బావోదాయ్ తిరిగి వచ్చాడు. అతను రోజుకొకటి చొప్పున మంత్రివర్గాలను మార్చ నారంభించాడు. అయినా నిలదొక్కుకోలేకపోయాడు. అమెరికావారు పరువు ఆర్థిక స్వప్రయోజనాల అర్థాంలో

(మిగతా 6 వ పేజీలో)

వ్యాఖ్యలు-విమర్శలు

అమెరికాలో నీగ్రో ప్రజలపై జాత్యహంకారుల కిరాతక చర్యలు

నీగ్రోల పౌరహక్కుల కొరకు జరుగుతున్న ఆందోళనను బలపరుస్తున్న వ్యక్తిని పట్టుకొని, అమెరికా నగరం అలబామా వద్ద నడిబజారులో శ్వేత జాతి దురహంకారులు నాలుక కోసివేశారు. అతడు గిలగిలా తన్నుకొని మరణించాడన్న వార్త వింటున్న మన కందరికీ ఘోరాతిఘోరంగా కన్పించుతుంది.

అలాంటి పైశాచిక చర్యను సాగించిన అమెరికన్ శ్వేత జాత్యహంకారులు మానవత్వాన్ని కోల్పోయారనే జుగుప్స, క్రోధాన్ని కూడా నాగరిక ప్రపంచానికంతటికీ కలుగుతుంది.

ఐతే స్వేచ్ఛా ప్రపంచానికంతటికీ నాయకత్వం వహించుతున్నామనీ, కమ్యూనిజాన్ని అరికట్టేందుకు దీక్షాకంకణం ధరించామనీ ప్రగల్భాలు పలికే అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తమ దేశంలో పట్టపగలు నడిబజారులో ఇలాంటి కిరాతక చర్యలు జరుగుతున్నందుకు ఎందుకు సిగ్గుపడడా! అన్న ఆశ్చర్యం కూడ కలుగుతుంది.

అలబామా హింసాకాండ ఏదో ఆకస్మిక ఘటన లాంటిదికాదు. అలాంటి చిత్రహింసలు, మర్డర్లు, పోలీసులు, నేషనల్‌గార్డ్సు కంచె మొదలు. వారి ప్రోత్సాహం, మద్దతుతో ఎన్నో జరుగుతున్నాయనే వార్తలు కాలిఫోర్నియా ముఖ్యపట్టణమైన లాస్ ఏంజెల్స్ నగరంనుంచి వస్తున్నాయి.

మరుగులోవున్న నీగ్రోలపై పోలీసులు పశువులలాగు తుపాకులు కాల్చారనే విషయాన్ని అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ స్వయంగా అంగీకరించక తప్పలేదు

మరికొన్ని హత్యల అనంతరం పోలీసులు 52 మంది నీగ్రోలను అరెస్టు చేశారు. వారి చేతుల్లో ఐనపరాన సాక్ష్యాలున్నట్టు ఫోటోగ్రాఫులు చూపారు. వారంతా ఆత్మరక్షణార్థం దుండగులనేటుగా నిరూపించదానికే ఇలా చేశారని ప్రసిద్ధ నీగ్రో నటుడు డిక్ గ్రెగరీ పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

అమెరికా ఉపాధ్యక్షుడు శ్వేతజాతీయుల కంటే ముఖ్యంగా నీగ్రోలు తీవ్రమయిన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అంగీకరించారు ప్రతి పదుగురు నీగ్రో కార్మికుల్లో ముగ్గురికి ఏ ఒక్క సాంకేతిక విద్య రాదు. ఇరవై ఐదు సంవత్సరాలకు పైబడిన నీగ్రోలలో సగం మందికి పైగా సెకండరీ విద్యయినా రాదు. కొన్ని ప్రాంతాలలో 41 శాతం నీగ్రోలు నిరుద్యోగులుగా వున్నారు. ఈ దారుణమైన పరిస్థితుల నుండి బయటపడాలనీ, సమాన పౌరహక్కులు సాధించాలనీ నీగ్రోలు కృషిచేస్తుంటే, వారిని పోలీసులు, శ్వేత జాత్యహంకారులు ఘోరహింసల పాల్జేస్తున్నారు.

పై వార్తలు ఆఫ్రికా దేశాల్లోని ప్రజలను తీవ్రంగా ఆందోళన పరుస్తున్నాయి. టాంజానియా పత్రిక 'నేషనలిస్టు' యిలా వ్రాసింది :

"పూర్వం ఆఫ్రికానుంచి వెళ్ళి ప్రస్తుతం అమెరికాలో వుంటున్న నీగ్రోలు తమను మానవ మాత్రులుగా చూడమంటున్నారు. ఈ కనీస హక్కులను అడిగినందుకే వారిపై హింసాకాండ జరుగుతోంది. పోలీసు కుక్కలను ఉసిగొల్పుతున్నారు బాంబులు వేస్తున్నారు. అరెస్టులు చేసి, జైళ్ళలో కుక్కుతున్నారు 'స్వేచ్ఛా ప్రపంచానికి' మొనగాళ్ళమని చెప్పుకొంటున్న అమెరికాలోనే ఇవంతా జరుగుతోంది" అంటూ వ్యాఖ్యానించింది.

అమెరికాలో జాతి వివక్షత తీవ్రరూపం ధరించిందనీ, అందువల్ల నీగ్రో సమస్యను ప్రపంచ ప్రజా వేదిక ముందుకు తీసుకురావలసిన అవసరం ఏర్పడిందనీ, మాలి దేశపు ప్రెస్ పత్రిక వ్రాసింది.

ఈజిప్టు పత్రిక "అల్-అహ్రాం" లో వ్యాసం వ్రాస్తూ యూసఫ్ నవ్వాబ్ అమెరికాలో నివసించుతున్న నీగ్రోలు "వివక్షపోరాటంలో పాల్గొనటం మినహా మరోగత్యంతరం లేదని" వ్యాఖ్యానించారు.

'మలేషియాపట్ల భారత్ వైఖరిలో మార్పులేదు'

విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 31

మలేషియా నుండి సింగపూర్ విడిపోయిన కారణంగా మలేషియా-భారత సంబంధాలలో ఎట్టి మార్పులేదని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్ గుప్తా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ పేర్కొన్నారు.

ససెక్స్ నమూనాలో నెహ్రూ యూనివర్శిటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 31

ఇంగ్లండులోని ససెక్స్ యూనివర్శిటీ నమూనాలో ఢిల్లీలో నెలకొల్పే నెహ్రూ యూనివర్శిటీని అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడు రాజ్యసభలో పేర్కొన్నారు

ఈ యూనివర్శిటీకి ఢిల్లీలోని 17 లేక 18 కాలేజీలు అనుబంధించబడుతాయి మిగతా కాలేజీలన్నీ ఢిల్లీ యూనివర్శిటీకి అనుబంధింపబడుతాయి.

ఢిల్లీకి దక్షిణ దిశగా 8 మైళ్ళ దూరంలో 300 ఎకరాల స్థలంలో నెహ్రూ యూనివర్శిటీని నెలకొల్పుతారు.

నెహ్రూ యూనివర్శిటీ బిల్లును సెలెక్టు కమిటీకి నివేదించాలనే తీర్మానాన్ని సభలో ప్రతిపాదిస్తూ శ్రీ చాగ్లా పై విషయాలను పేర్కొన్నారు.

విద్యా పరిశోధన ప్లానింగులలో ఈ యూనివర్శిటీకి సలహా లిచ్చుటకు, సస్సెక్స్ యూనివర్శిటీలో మాదిరిగా, ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

మతకల్లోలాల గురించి జాగ్రత్తలు

కలకత్తా, ఆగస్టు 31

రాష్ట్రంలో ఎక్కడా మత సంబంధమైన అల్లర్లు చెలరేగకుండా జాగ్రత్తలు తీసుకోవలసిందిగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్లసేన్ జిల్లా మేజిస్ట్రేట్లకు యీ వారం ఆదేశాలు పంపారు.

దేశ ఐక్యమత్యానికి ఎంతో దీనవశ్యం. కాశ్మీర్ సరిహద్దులో పాక్ దుండగుల ఫలితంగా తీవ్ర పరిస్థితి యేర్పడిన యీ దశలో యిది మరింత అవసరం అని ఆయన హెచ్చరించారు.

చక్కెర కంట్రోలు తొలగించుటలేదు

రాజ్యసభలో ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ ఆగస్టు 31

మొత్తం దేశ అవసరాలు పోను 40 శాతం పంచదారను ప్రభుత్వం నిల్వ వుంచుతూ వస్తోంది. అందుచేత పంచదార కంట్రోలును ఎత్తివేయటం అనే సమస్యలేదనీ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చావన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

వివిధ రాష్ట్రాలకు కేటాయించిన పంచదార కోటాల్లో ప్రతి నెలా 18 వేల టన్నుల పంచదార అధికంగా యివ్వబడుతోందని ఆయన చెప్పారు.

1964-65 సంవత్సరంలో పంచదార ఉత్పత్తికి ఒక లక్ష్యం నిర్ణయించలేదనీ కాని వర్తమాన సంవత్సరంలో చక్కెర ఉత్పత్తి సుమారు 34 లక్షల టన్నులు ఉంటుందని శ్రీ జగదేవ్‌సింగ్ సిద్ధాంతి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

వచ్చే సంవత్సరానికి కూడా ఉత్పత్తి లక్ష్యం నిర్ణయించలేదనీ. తృతీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరమైన జరిగిపోయిన సంవత్సరానికి మాత్రం చక్కెర ఉత్పత్తి లక్ష్యం 35.6 లక్షల టన్నులు నిర్ణయించబడిందనీ, పంచదార చెరకుకు రేటు నిర్ణయించలేదని మంత్రి చెప్పారు.

పాకిస్తాన్ పై ఫక్తూన్ నాయకుల ఖండన

న్యూఢిల్లీ ఆగస్టు 3

పాకిస్తాన్‌లో ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ నాయకత్వాన గల ఏడు ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని నేటిక్కడ ఆజాద్ పక్తూనిస్తాన్ హైకమాండ్ నాయకులు పూర్తిగా బలపరుస్తూ, కాశ్మీరులో పాకిస్తాన్ జరుపుతున్న దురాక్రమణ చర్యలను విశేషంగా ఖండించారు.

ముస్లిమేతర మైనారిటీల పట్ల తూర్పు పాకిస్తాన్ నిర్బంధం

స్వరణ్‌సింగ్ ఆందోళన

న్యూఢిల్లీ ఆగస్టు 31

తూర్పు పాకిస్తాన్‌లో ముస్లిమేతర మైనారిటీ జాతులపట్ల నిర్విరామంగా కొనసాగిస్తున్న నిర్బంధం అత్యంత ఆందోళనకరంగావుందనీ. దానికి సులువైన పరిష్కార మార్గం ఏమీ కనపడటంలేదనీ విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

ఇటువంటి విషయంలో ఐరాస చేయగలిగింది ఏమీలేదనీ శ్రీ ఎ. యం. మీర్ సలహాకు సమాధానంగా మంత్రి చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌నుంచి భారత దేశం వస్తున్న ప్రవాస కుటుంబాలు, వ్యక్తుల ఆస్తిపాస్తుల రక్షణ విషయంలో ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకోబోతుందో తెలియజేయవలసిందిగా పలువురు సభ్యులు కోరారు.

భారత దేశం ప్రవాసం వస్తున్న కుటుంబాల ఆస్తిపాస్తుల రక్షణకు ఏ విధమైన పథకం ఏదీలేదనీ అత్యంత విచారకరమైన పరిస్థితులలో అలా ప్రవాసం వచ్చిన వారికి పునరావాస సౌకర్యాలు కలుగజేస్తున్నామనీ శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

జనసంఘ పార్లమెంటు సభ్యుడు శ్రీ కపూర్ మంత్రి సమాధానానికి నిరసనగా సభనుండి వెళ్ళిపోయారు.

కాశ్మీరు ప్రజలపై పాక్ దుండగుల అత్యాచారాలు

నౌగామ్ దారుణోదంతం

న్యూఢిల్లీ ఆగస్టు 31

కాశ్మీర్‌లో ప్రవేశించిన పాకిస్తాన్ సాయుధమూక ప్రజలపై సాగిస్తున్న అత్యాచారాలు పెచ్చుపెరిగిపోతున్నట్టు వార్తలు అందుతున్నాయి.

కాశ్మీరు లోయకు వాయవ్యంగా గల నౌగామ్‌లో 21 మంది గ్రామస్థులను పాక్ దుండగులు కాల్చి చంపారు. ఈ వార్త తెలియగానే, భారత రక్షణ దళాలు హుటాహుటిని అక్కడకు వెళ్ళి, పాక్ దుండగులలో 36 మందిని మట్టుపెట్టాయి

ఆగస్టు 8 వ తేదీన ఆ గ్రామానికి చెందిన యువకులు కొందరు ప్రక్కనేగల అడవినుంచి వంట చెరకు తెచ్చుకోవడానికి వెళ్ళారు. అడవిలోదాగిన పాక్ దుండగీండ్రు వారికంటపడ్డారు. వెంటనే ఆ యువకులు తమ గ్రామానికి తిరిగివచ్చి తాము చూసిన విషయాన్ని తమ పెద్దలకు తెలిపారు

ఆ గ్రామస్థులు వెంటనే ఆ సమాచారాన్ని భారత సైనిక దళాలకు చేరవేశారు. భారత సైనికులు వెంటనే ఆ అడవి ప్రాంతానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు కాని, పాక్ దుండగీండ్రు ఆయుధ సామాగ్రిని అక్కడే వదిలేసి, పారిపోయారు.

మరునాటిరోజు సాయంత్రం పాక్ దుండగులు నలువైపుల నుండి ఆ గ్రామాన్ని చుట్టుముట్టారు ఇళ్ళలోనూ లూటీలు చేశారు. ముందుగురు నలుగురు గ్రామ పెద్దలను బోయ్‌నెట్‌లతో పొడిచి చంపారు. ఈ అత్యాచారానికి గ్రామస్థులంతా తమ అసమ్మతి తెలిపారు. దానిపై పాక్ దుండగీండ్రు గ్రామస్థులలో మరొక 17 మందిని నిలబెట్టి తుపాకులతో కాల్చి చంపారు. తరువాత వారు ఇళ్ళకు నిప్పంటించారు. దోచుకున్న ఆస్తితో వారు వెళ్ళిపోయారు.

తగలబడుతున్న ఇళ్ళ మంటలను, పొగలను దూరంలో నుంచి చూసి భారత గస్తీ దళాలు వెంటనే ఆ గ్రామం దిశగా తరలి వెళ్ళాయి దారిలో కాపువేసి, విజయోన్మాదంతో తిరిగి వస్తున్న పాక్ సాయుధ మూకపై కాల్పులు ప్రారంభించారు.

ఆ పోరాటంలో దుండగులు 36 గురు అక్కడికక్కడే నేలకూలారు ఇంకా అనేకులు గాయపడ్డారు తాము దోచుకొన్న ఆస్తిని అక్కడేవదిలేసి శత్రుమూక పలాయనం చిత్తగించింది.

మరునాటిరోజు ఉదయాన గ్రామస్థులు ఆ సంఘర్షణ జరిగినచోటుకు వచ్చారు. ఆ వస్తువులు వారికి భారత సైనికులు యిచ్చివేశారు.

శ్రీనగర్ సమీపంలో సంఘర్షణ

గతరాత్రి శ్రీనగర్ సమీపంలో పాక్ దుండగులకు భారత సైనికులకు కొద్దిపాటి సంఘర్షణలు జరిగాయి

శ్రీనగర్‌కు ఉత్తర దిశగా జరిగిన సంఘర్షణలో ఒక పాక్ దుండగుడు మరణించాడు. మరొకడు తీవ్ర గాయాలు పొందాడు. ఆ మూక సామగ్రి కొంత భారత సైన్యం వశమయింది.

గతరాత్రి శ్రీనగర్‌కు పశ్చిమ దిశగా మరొక సంఘర్షణ జరిగింది. శత్రుమూక పారిపోయింది. ఈ సంఘర్షణలో భారత సైనికులు ఒకరు గాయపడ్డారు. శత్రుమూకకు వాటిల్లిన నష్టాల వివరాలు తెలియలేదు

మరొక రెండుచోట్ల కూడా పాక్‌సాయుధ మూక భారత సైనికులపై దొంగచాటుగా కాల్పులు జరిపి పారిపోయారు

ఇది ఇలా వుండగా రెండు రోజుల క్రితం జరిగిన సంఘర్షణలో గాయపడిన పాక్ సైనికులు ఇద్దరు గతరాత్రి శ్రీనగర్‌కు పడమటి వైపు భారత సైనికులకు చిక్కారు.

స్థానిక ప్రజలు ఈ దుండగుల ఆచూకీ భారత సైనికాధికారులకు అందజేశారు.

మూడు వారాల క్రితం శ్రీనగర్‌నుంచి తరిమి వేయబడిన పాక్ సాయుధ మూకలో తాము వున్నామనీ, శ్రీనగర్ రేడియో స్టేషను నాశనంచేయటం తమ లక్ష్యమని తాము పాక్ సైన్యానికి చెందినవారమని వారిరువురు చెప్పారు.

పోలీసు మృతులకు ఎస్టేట్ డ్యూటీ మినహాయింపు

ఆర్థికమంత్రి సమ్మతి

న్యూఢిల్లీ ఆగస్టు 31

శత్రువులకు వ్యతిరేకంగా జరిపే పోరాటాల్లోనూ సంఘ వ్యతిరేకుల చేతుల్లోనూ మరణించిన పోలీసుల ఆస్తులపై ఎస్టేట్ డ్యూటీ రద్దుకు నేడు ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి లోక్‌సభలో సమ్మతించారు. వచ్చే పార్లమెంటు సమావేశంలో యీ అంశం చేర్చబడగలదని ఆయన చెప్పారు.

సైనిక దళాలవారికి యిటువంటి మినహాయింపు యివ్వబడుతోంది

మంత్రి ప్రకటనను సభ్యులంతా హర్షించారు.

అమెరికా శాంతిసంఘ వాలంటీర్ల కృషి

శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 31

అమెరికా శాంతిసంఘ వాలంటీర్లు భారత దేశ అభివృద్ధి కార్యక్రమంలో ప్రయోజనకరంగా తోడ్పడ్తారని విదేశాంగ సహాయకమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

చీపురుపల్లి మినరల్ కంపెనీ యజమానుల అక్రమం

చీపురుపల్లి, ఆగస్టు 27

శ్రీకాకుళంజిల్లా, చీపురుపల్లిలో సత్యనారాయణ ఖైతాన్; ఖైతాన్ మినరల్ డెవలప్‌మెంటు కంపెనీలు ఒకే మానేజిమెంటుకింద నడుస్తున్నాయి. ఈ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల ఇక్కట్లు యీనాడు భారతదేశంలో మరెచ్చటా లేవేమో అనిపిస్తున్నది. వీటి యజమాని కలకత్తాలోని ఒక మార్వాడీ

కార్మికులందరూ రోజూ ఉదయం 7½ గంటలకు పనిలోకి రావాలి. తిరిగి విడిచిపెట్టే టప్పుడు యజమాను అనుమతిపై గేటుతీసి విడిచిపెడతారు. దినానికి కనీసం 10 గంటలు పని చేయాలి. వారానికి సెలవులుగాని, పండగ సెలవులుగాని అసలేలేవు

ఈ నెల 8 వ తేదీని ఆదివారం) ఆనాటి ఆనే వక్కడు సెలవు పెడితే పనిచేసిన 9 తేదీ సెలవు వ్రాశారు. రికార్డులో ఆదివారం సెలవు యున్నా కార్మికులు పనిచేయాల్సిందే అవసరం పడితే అర్ధరాత్రి మీద గూడా రావాలి కాని అదనపు జీతంగాని; మరునాడు విశ్రాంతిగాని అడుగరాదు.

కార్మికుల సర్వీసు రద్దుకొరకు ఒక కంపెనీ నుండి వేరొక కంపెనీ రికార్డులోకి సంవత్సరానికొకసారి కార్మికులను మార్చడం, తప్పుడుసాకులపై తొలగించడం తిరిగి తీసుకోవడం ఒక ఆనవాయితీ.

20-8-65 వ తేదీన చీపురుపల్లికి 18 మైళ్ళ దూరంలోవున్న విజయనగరంనుండి సామానులు కావాలని ఎం. కృష్ణరాజు అనే మెకానిక్‌ను పంపారు మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి సాయంత్రం 7 గంటలకు తిరిగి వస్తే 1 గంట ముందుగా రాలేదని పనినుండి తొలగించారు. యజమానులు కలకత్తాలో వుంటారు. సర్వాధికారిగా ప్రెసిడెంటు యీ అక్రమచర్యలకు బాధ్యుడు

వీటన్నిటిగూర్చి కార్మికులందరూ ఏకమై పోరాడాలని నిర్ణయించుకొని యీ నెల 24వ తేదీన యూనియను ఏర్పరచుకొన్నారు. పై అక్రమాలగూర్చి విచారణ జరపవలసిందిగా కోరుతూ రీజనల్ లేబర్ కమిషనరుకు, లేబరు ఇన్‌స్పెక్టరుకు (సెంట్రల్) స్థానిక పోలీసుశాఖకు తెలియపర్చుట జరిగింది. (వి.వి)

ఈడుపుగల్లు హరిజన విద్యార్థుల సమావేశం

విజయవాడ ఆగస్టు 31

కృష్ణాజిల్లా ఈడుపుగల్లు గ్రామ హరిజన విద్యార్థుల సమావేశం శ్రీ వి. యస్. మల్లేశ్వరరావు అధ్యక్షతన 29 వ తేదీన జరిగింది.

సమావేశానికి కృష్ణాజిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు, విద్యార్థి ఫెడరేషన్ ఆర్గనైజర్ శ్రీ శేఖర్ హాజరయ్యారు.

శ్రీ నాగేశ్వరరావు సమావేశాన్ని ప్రారంభిస్తూ నేడు సమాజంలో పేద ప్రజలకు న్యాయం జరగాలన్నప్పుడు ఐక్యతకుగల ప్రాధాన్యాన్ని వివరించారు.

తరువాత సమావేశం గత సంవత్సరం ఈడుపుగల్లు గ్రామ హరిజన విద్యార్థులు 300 స్కాలర్‌షిప్పులు దరఖాస్తులు ఇచ్చి ప్రభుత్వం 5 మాత్రమే యిచ్చినందుకు తన అసమ్మతిని తెలియజేసి, యీ సంవత్సరమైనా హరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు మంజూరుచేసి సకాలంలో అందేటట్లు చూడాలని తీర్మానించారు.

ఆజంజాహీ మిల్ వర్కర్సు యూనియన్‌కు కొత్త అధ్యక్షుని ఎన్నిక

వరంగల్, ఆగస్టు 31

ఆజంజాహీ మిల్‌వర్కర్స్ యూనియన్ అధ్యక్షుని ఎన్నికలలో శ్రీ కె. సుబ్బారావు కమ్యూనిస్టు గ్రూపు బలపరచిన వారు గెలిచారు.

శ్రీ కె. సుబ్బారావుకు వచ్చిన ఓట్లు 1093 శ్రీ బుచ్చారి నామోవరావుగారికి ఎన్నిక ఓట్లు 911 శ్రీ కె ఆర్ అచ్చయ్య (హింద్ మజ్దూర్ సభ) గారికి ఓట్లు 236 చెల్లనిపోయిన ఓట్లు 348

గన్నవరం సైకిల్ పందెం

గన్నవరం ఆగస్టు 31

ఆగస్టు 29న గన్నవరంలో జరిగిన పబ్లిక్ సైకిలు పోటీలలో గుడివాడ తాలూకా పెదపారుపూడికి చెందిన ఎల్. సాంబశివరావు 20 మైళ్ళు రేసు మొదటి వాడుగా గెలుపొందినారు.

ఈ పోటీలో పాల్గొన్న షేక్ దావూద్, [illegible] రామారావుగారు [illegible] తొక్కినారు వీరు తేడాతో సాంబశివరావు గెలుపొందాడు.

సభలు-సమావేశాలు

నల్గొండజిల్లా హుజూర్‌నగర్ తాలూకా ఆయుర్వేద వైద్యుల సభ సెప్టెంబరు 5 న హుజూర్‌నగరు జ్ఞాన నికేతన్ భవనంలో జరుగుతుంది.

విప్లవ పదజాలం మాటున పోటీ కమ్యూనిస్టుపార్టీ అనుసరించుతున్న పచ్చి అవకాశవాద రాజకీయాలు

చల్లపల్లి జమీందారు గ్రూపుతో చేతులు కలిపి భూస్వామ్య వ్యతిరేక ప్రజాతంత్ర ఉద్యమానికి కల్గిస్తున్న తీరని హాని

పోటీపార్టీ కరపత్రానికి దివితాలూకా కమ్యూనిస్టుసమితి సమాధానం

అవనిగడ్డ, సెప్టెంబరు 1

దివితాలూకాలో చల్లపల్లి జమీందారుతో పోటీకమ్యూనిస్టుపార్టీవారు చేతులు కలిపి తాలూకాలో మూడు దశాబ్దాలుగా జరుగుతున్న భూస్వామ్య వ్యతిరేక ప్రజాతంత్ర పోరాటానికి తీరని అపచారం చేస్తున్నారని తాలూకా కమ్యూనిస్టు సమితి జూలై 8 వ తేదీన విశాలాంధ్రలో ఒక ప్రకటన చేసింది. దానికి సమాధానంగా పోటీ కమ్యూనిస్టుపార్టీ జూలై 15 వ తేదీన ఒక కరపత్రం వేసింది. కాని తాలూకా కమ్యూనిస్టు సమితి లేవనెత్తిన రాజకీయాంశాలకు జవాబు యివ్వడానికి బదులు వ్యక్తిగత దూషణలకు, నిందలకు తయారైనారు.

పంచాయితీ సమితి వ్యవహారాల్లోను, అవనిగడ్డ భూమి తనఖా బ్యాంకు ఎన్నికలలోను, చెరకు రైతుల సమస్యలలోను, పార్టీ నిధుల వసూళ్ళ సందర్భంలోను జమీందారు గ్రూపునకు పోటీపార్టీ తీసుకున్న వైఖరి ఈ ప్రాంతంలో ప్రజా ఉద్యమ ప్రయోజనాలకు అనుగుణ్యంగా ఉందా? దశాబ్దాల తరబడి మనం నిర్మించిన జమీందారీ భూస్వామ్య వ్యతిరేక ప్రజాతంత్ర ఉద్యమానికి హాని కల్గించేదిగా ఉన్నదా? అని తాలూకా కమ్యూనిస్టు సమితివేసిన ప్రధాన ప్రశ్న. ఈ ప్రశ్నకు పోటీ కమ్యూనిస్టుపార్టీ సూటిగా సమాధానం యివ్వలేదు.

అసలు ఈనాడు తాలూకాలో ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా చల్లపల్లి జమీందారు గ్రూపుతోనున్న విషయం పోటీ కమ్యూనిస్టు పార్టీవారు అంగీకరించడంలేదు. అందువల్లనే జమీందారులో చేతులు కలుపుతున్నారన్న మా ప్రధాన ఆరోపణను వారు ఖండించలేక పోయారు.

పోటీపార్టీవారు తమ కరపత్రంలో తామే వ్రాసుకొన్నట్లుగా ప్రకటించిన "ఆరు అబద్ధాలకు" తాలూకా కమ్యూనిస్టు సమితి యిదిగో సమాధానాలు యిస్తోంది:

1. పోటీపార్టీ అభ్యర్థి శ్రీ పేట రామారావును పరిషత్ ఎన్నికలలో ఓడించేయటంద్వారా మోసం చేశామనే ఆరోపణ. ఆనాటి పరిషత్ ఎన్నికల వివరాలు తెలిసిన వారందరికీ ఇది అసత్యమని తెలుసు. జిల్లాపరిషత్‌ను హస్తగతం చేసుకుని, జిల్లా రాజకీయాలలో తన స్థానాన్ని రానున్న జనరల్ ఎన్నికలవ్యవస్థా బలపర్చుకోవాలని ఆనాడు జిల్లాలోని చల్లపల్లి, మాజీమంత్రి, ముస్తాఫా, మైలవరం జమీందార్లు ఒకవర్గంగా ఏర్పడ్డారు. కోఆప్షన్ స్థానాలకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలలోని అభ్యర్థులకు తాము ఓటు చేస్తామని, అందుకు ప్రతిగా పరిషత్ అధ్యక్ష స్థానానికి తమ అభ్యర్థికి ఓటు వేయవలసినదిగా పైన చెప్పిన జమీందారుల వర్గం ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు కబురు పెట్టింది. చల్లపల్లి జమీందారు వేలు కోల్పోయిన పదవులు తిరిగి సంపాదించుకొనుటకు అవకాశం యివ్వరాదనే వైఖరి తీసుకుని మేము వారి ప్రతిపాదనను నిరాకరించగా పోటీ పార్టీవారు మాత్రం జమీందారుల ప్రతిపాదనను అంగీకరించి వారి మద్దతుతో పరిషత్‌లో కోఆప్షన్ స్థానాలు సంపాదించుటకు ప్రయత్నించారు.

శ్రీ పేట రామారావుగారిని పరిషత్‌కు నిలబెట్టినప్పుడు పోటీ పార్టీవారు మాతో సంప్రదించలేదు. కనుక, వారిని మోసం చేయవలసిన సమస్యే ఉత్పన్నం కాదు. కాగా, ఆనాడు జమీందార్లతో కలసి పరిషత్‌లో పదవులు పంచుకోవాలనే పోటీ పార్టీవారి వైఖరిని మేము మ్యారంభించజాలేము. హర్షించజాలేము. మా అభ్యర్థిని ఓట్లు వేసి గెలిపించజాలమన్నారు. మారు అభ్యర్థులేరు. గెల్పించేసిన సమస్య ఉత్పన్నంకాదు. దీనినిబట్టి అబద్ధాల ప్రభావం ఎవరికి ఎలా వర్తిస్తుందో తెలుసుకోవచ్చు.

భూమి తనఖా బ్యాంకు ఎన్నికలు

2. లోగడ జరిగిన భూమి తనఖాబ్యాంకు ఎన్నికలలో జరిగినది. శ్రీ మండలి కృష్ణారావుగారు కలిసి ఒక వర్గంగా పోటీచేశారు. అప్పుడు కమ్యూనిస్టుపార్టీ, శ్రీ మండలి వెంకటస్వామితో కలిసి పోటీచేసి భూమి తనఖా బ్యాంకు జమీందారు స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నాన్ని ఓడించాం. కాని ఈ దఫా మండలి వెంకటకృష్ణారావు, జమీందారు వర్గానికి తల్లో కమ్యూనిస్టులకు భూమితనఖా బ్యాంకులో స్థానంలేకుండా చేయాలని ప్రయత్నించారు. మేము ఆనాడు, ఈనాడు కూడా భూమి తనఖా బ్యాంకులోగాని, ఏ యితర ప్రజాతంత్ర సంస్థలలోగాని జమీందారు ప్రాబల్యం జరగనీయకుండా చూడాలనే లక్ష్యంగా పెట్టుకొన్నాం. కాని పోటీపార్టీవారికి జమీందారు స్థానికసంస్థలలోగాని, కోఆపరేటివ్ సంస్థలలో గాని తన స్థానం బలపర్చుకోవడానికి అడ్డం తరంలేదు సరికదా, జమీందారుతోకలిసి వారు పంచుకొంటున్నారు. నర్సరింపజేయడానికి ప్రయత్నించేటే అవకాశం ఇవ్వలేదు. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను ఓడించారు.

3) లోకల్ బోర్డు అధ్యక్షుని ఎన్నికలలో మాతో చర్చలు జరిపినవారు తమను తామునే శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావును అభ్యర్థిగా నిలుపుటకు బలపర్చవలసినదిగా మా పార్టీని పోటీపార్టీవారు కోరారు. మేము జమీందారు అభ్యర్థిని ఓడించాలనే ఆలోచనతో పోటీపార్టీ అభ్యర్థిని బలపర్చాము. కాని గతంలో మాకు పనులుండవ లేదో ననే భయం వ్యాప్తంగా ఉన్న శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావు మాత్రం ఎన్నికల సమయానికి కొద్దికాలముందు జమీందారు గ్రూపు ముఖ్యులతో సంబంధాలు పెట్టుకొని లోపాయికారీ ఎన్నికలలో మద్దతు కొన్న విషయం అనాడు ఓటువేసిన నిమిత్తం అవనిగడ్డ సమితి పంచాయతీ అధ్యక్షుడికి తెలిసిన విషయమే. మేము పేరుపెట్టినా నిర్ణయించిన అభ్యర్థి శ్రీ శ్రీనివాసరావును మేము జమీందారీ వ్యతిరేక ప్రాతిపదికతో బలపర్చటానికి అంగీకరించాం, మేము

మాత్రం మొన్న పంచాయతీ సమితి ఉపాధ్యక్ష ఎన్నికలలో మా అభ్యర్థి శ్రీ దమ్ము కృష్ణారావుకు వ్యతిరేకంగా జమీందారు గ్రూపుతో లాలూచీపడి గెలిపించారు. జమీందారు అభ్యర్థి గెలుపును కోరుకున్నారు. జిల్లా లైబ్రరీ అథారిటీ ఎన్నికలలో మేము సమర్థించలేదనేదికూడా వాస్తవం కాదు. మీరు జమీందారీ వర్గంతో కలిసి జమీందారీ అభ్యర్థిని గెల్పించారు.

సూత్రబద్ధమైన కలయికకు ఎవరు వ్యతిరేకం?

4. అవనిగడ్డ సమితి ఉపాధ్యక్ష ఎన్నికల సందర్భంగా మేము పోటీ పార్టీ వారిమీద చేసిన ఆరోపణలకు తమ కరపత్రంలో సూటిగా జవాబు చెప్పలేక పోయారు. ఉపాధ్యక్ష అభ్యర్థిని గూర్చి సంప్రదించుకుందామని పోటీపార్టీ వారికి కబురుచేస్తే, మాతో సంప్రదింపులకు కూడా నిరాకరించి జమీందారువర్గం అంతకొ నిలబడటం యథార్థం కాదా? మీ కరపత్రంలో మొదటిసారి శ్రీ కృష్ణారావు వర్గంతో "సూత్రబద్ధమైన కలయిక"తో ఉపాధ్యక్ష పదవిని సంపాదించామని చెప్పుకొన్నారు. ఆ "సూత్రబద్ధమైన కలయిక"ను ఎవరు భగ్నం చేశారు? మా తొలి ప్రకటనలో సూచించినట్లుగా జమీందారు మొదటినుంచి పైనుంచి క్రిందివరకు మీ పార్టీలో జమీందారు ఎడ సౌమ్యమైన వైఖరి అవలంబించాలనే పూర్వం వల్లనే మీరు చెప్పుకొన్న సూత్రబద్ధమైన కలయికను భగ్నం చేసింది మీరే కదా! దీనికి మీరు "స్వతంత్రపాత్ర" అని నామకరణం చేయటం మీ అవకాశవాదాన్ని సమర్థించుకోవటానికి ఒక ముసుగు మాత్రమేనని చెప్పవలసి వుంటుంది. పాతసమయిలాఖాగా, మీ అభ్యర్థిని ఓడించడానికి మేము పాటుపడ్డామని చెప్పడం సత్యంమొదట కించపరుస్తూ గౌరవం లేకపోవడమే అవుతుంది.

5. డిటెన్యూల విడుదలకై తాలూకాలో మా పార్టీ కార్యకర్తలు, పత్రికా ప్రకటనలు, పటిష్టంగా ఆరోపణ చేసింది. విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం ప్రజాతంత్ర ఉద్యమాలకు దెబ్బ అనేదే మా వైఖరి. అవనిగడ్డ సమితిలోని మా పార్టీ మొదటిపూట ఆపమా దేశభద్రతా నిబంధనల కింద ప్రకటనలుకూడా సంతకాలు చేశారు. దేశభద్రతా నిబంధనలపట్ల మా వైఖరి కూడా స్పష్టమే. "మీ అభ్యర్థి శ్రీ మండవ వెంకటరత్నం మాతో అంగీకరించిన దానికి వ్యతిరేకమైనదేమంతో తీర్మానం ఎందుకు ప్రతిపాదించారు?" అని మా ప్రకటనలో మేము వేసిన ప్రశ్నకు మాత్రం మీ నుండి సమాధానం లేదు.

మీ కరపత్రంలో "ఎన్ని సమితుల డిటెన్యూల విడుదలకు తీర్మానాలు చేయలేదు" అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ సమితి తీర్మానించిందో కొంతెం చెప్పగలరా? ప్రజలు అంతలోతు తరచి చూడకుండా అని మీ అనుదలను మరిపెట్టడానికి ఒక ఎరుకు వేసినారని అనుకోవలసి వస్తున్నది.

జమీందారు గ్రూపునుండి చందాలు

6. చందాల మీద వసూలు చేసుకోవడం మా కర్తవ్యంకాదు లేదు. (ఇతర రాజకీయ పార్టీలవారు తాము ఏ వర్గ ప్రయోజనాల పాటు పడుతుంటో ఆ వర్గాలనుండి నిధులు వసూలు చేసుకుంటారు. తన కార్యక్రమాలను సాగిస్తుంటారు. ఇక్కడ ప్రశ్న, గత మూడు దశాబ్దాలనుండి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకుపోకుండా అడ్డుపడిన పోరాడిన కమ్యూనిస్టుల అభివృద్ధినిరోధకులనుంచి మీరు చందాలు ఎందుకు స్వీకరించారు? మేము మా కరపత్రంలో ఉదహరించిన గ్రామాలలోని జమీందారు గ్రూపువారు కమ్యూనిస్టు ఉద్యమాభివృద్ధికి, అయితే మీరు చెప్పుకొంటున్న ఉద్యమాన్ని ఆశ్చర్యంగొలిపే దిగువ

పెద్ద మొత్తాలు ఇవ్వాలని అనుకోవాలా? లేక గత మూడు దశాబ్దాలుగా కమ్యూనిస్టు ఉద్యమాన్ని దెబ్బతీయాలని వారు చేసిన ప్రయత్నం ఫలించకపోయినా, "స్వతంత్ర" రాజకీయాల పేరిట మీరు అనుసరిస్తున్న జమీందారీ రాజకీయాలవల్ల నెరవేరుతున్నదని నిరూపు ఇస్తున్నారా? మీరు ఈనాడు "అజ్ఞాత" వాసంలో వుండి కూడా వెళ్ళి చందాలు వసూలుచేసి కొన్న వస్తాలవద్ద మనం కలిసి ఉన్నప్పుడు ఎన్నడూ నిధులు అర్పించలేదని మాత్రం మీకు జ్ఞాపకం చేయదలచుకొన్నాం. ఇప్పుడు పార్టీ చీలినప్పుడు యీనాడు పోటీ పార్టీకి నాయకులుగా చలామణి అవుతున్నవారు గాని, ముఖ్యంగా శ్రీ సనకా బుచ్చికోటయ్య గారు చెప్పుకోదగ్గ మొత్తాలేమీ వసూలుగా చేసేవారు కారు. అదివారి పని గను చూపేవారుకారు. వివిధనిస్టులని వారివే పిలువబడుతున్నవారే పార్టీ నిధులు వసూలుచేస్తే. అవసరం వచ్చినప్పుడు వేల మొత్తాలు స్వంతంగాను, పాను భూపవద వసూలుచేస్తే శ్రీ సనకా బుచ్చికోటయ్యగారు మాత్రం దివిసీమ ఉద్యమానికి సన్నిడి తీసుకొని వెళ్ళేవారు. అలాగే 1955 ఎన్నికలకు షుమారు 60,000 రూపాయల అప్పుచేసి ఎన్నికల పోరాటం జోరాజోరీగా సాగించాం. శ్రీ సనకా బుచ్చికోటయ్యగారు బాధ్యత వహిస్తున్న దివిసీమ ప్రాంతం నుంచి యీ బుణభారాన్ని తీర్చడానికి ఒక్కపైసా వసూలుచేయలేదు సరికదా నొప్పు ప్రాంతంపై మేమే కాంటీ మన్నుంటు మీరే తీసుకోమన్నారు. నాలుగు సంవత్సరాల పాటు చందాలు వసూలుచేసి పార్టీ '55 ఎన్నికలలో చేసిన అప్పులు అంతమైనా వరకు ఈనాడు మా పార్టీలో ఉన్న ముఖ్యులే తీర్చారు.

మీరు నడిపిన విప్లవపోరాటాలు ఏమిటి?

1955 ఎన్నికల తర్వాత వచ్చిన 1957 పార్లమెంటు ఎన్నికలలోను, భూసంస్కరణలు, మహోద్యమ వ్రతం, చెరకు రైతుల సమస్య, లంకల పోరాటాలు అన్ని ముఖ్య కార్యక్రమాలలో యీనాడు తాలూకాలో పార్టీలో నాయకత్వ స్థానంలో ఉన్న ముఖ్యులందరూ ముందుపడిన ఉండి నాయకత్వం వహించారు. ఇక్కడ చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా భూముల కొరకు, కౌలుదార్ల హక్కుల కొరకు మేము అసంఖ్యాకంగా పోరాటాలు నడుపుతూ, నడుపుతూ ఉంటే, ఆర్థికంగాను, రాజకీయంగాను శక్తివంతమైన ప్రజా వ్యతిరేకి చల్లపల్లి జమీందారుతో మేము అన్నిరంగాలలో పోరాడుతుంటే, పోటీపార్టీ మహాశయులు నడిపిన విప్లవ పోరాటాలు, త్యాగాలు ఏమిటో చెబితే బాగుండేది.

దివిసీమలో ఉన్న ఒకేఒక ముఖ్యసమస్య లంక భూముల సమస్య. ఇప్పటి తాలూకా కమిటీ ఉన్నప్పుడు లంక సమస్యను తీసుకొని కేంద్రీకృతంగా పనిచేయవలసిందిగా దివిసీమ కార్యకర్తలకు సూచనలు యిస్తే, భూస్వాముల పరంగానున్న లంకల్ని పేదలచేత ఆక్రమింపజేసి పట్టాల కొరకు పోరాడ వలసినదిగా శ్రీ బుచ్చికోటయ్యగారికి ఎన్ని పర్యాయాలు చెప్పినా, ఆయన మాత్రం లంకల సమస్యను తీసుకొని కేంద్రీకరించి పనిచేయలేదు. అలాగే తాలూకాలో ఈనాడు పోటీపార్టీ నాయకులమని చెప్పుకొనేవారు ముఖ్యంగా శ్రీ బుచ్చికోటయ్య మేము లేకుండా నాయకత్వం వహించినదేదే, నిలబెట్టిన ఒక్క ప్రజా పోరాటమైనా చూపగలరా? అని కూడా ప్రశ్నిస్తున్నాం.

తాము త్యాగమూర్తులుగా పోటీ పార్టీవారు తమ కరపత్రంలో చిత్రించుకొన్నారు.

శ్రీ బుచ్చికోటయ్యగారి "త్యాగం"

1952 ఎన్నికలలో శ్రీ బుచ్చికోటయ్య ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండానే ఈనాడు మా పార్టీలోని నాయకులు యిచ్చిన విరాళంతోనే పార్లమెంటుకు ఎన్నికయ్యారు. తాము పార్లమెంటు సభ్యులుగా ఉన్న అయిదేళ్లలో మొత్తం అలవెన్సులు, జీతాలు ఎన్నివేలు పుచ్చుకొన్నారు? అందులో ఎంతశాతం పార్టీకి యిచ్చారో, లేక కనీసం తన అలవెన్సులనుండి ఒక్క కార్యకర్త పోషణకైనా బాధ్యత వహించారో లేదో సూటిగా చెప్పవలసినదిగా కోరుతున్నాం. పార్లమెంటు సభ్యుడు కాకముందు శ్రీ బుచ్చికోటయ్య ఆస్తి ఆనాడు ఎంత? ఈనాడు తనకు హైదరాబాదులో వున్న స్థలాలతో కూడా కలుపుకొని ఎంత ఆస్తి లభ్యమయి వున్నాదో, లేక వివారణకు విలువకాకట చెప్పమని కోరుతున్నాం. ఎమ్మెల్సీగా స్వంత వృత్తులు చేసుకొంటుంటే అదేదో మహాత్యాగమైనట్లు, తాము త్యాగమూర్తులని చెప్పుకోవటం, రాజకీయవాదన లేకపోవడం చేసే బూటాయింపు మాత్రమే మిగులుతాయిగాని రాజకీయాలు మాత్రం కావని పోటీపార్టీ మిత్రులు తెలుసుకోవడం మంచిది.

వందలు, వేలు, చివరకు లక్షలు రూపాయలు యీ తాలూకాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికై స్వంత ఆస్తులు తెగనమ్మి, త్యాగంచేసినవారు మా పార్టీలోనే వున్నారు. దానన్నాన్ని చెప్పుకోవలసిన అవసరం లేదు.

మా ప్రకటనలో లేవనెత్తిన రాజకీయ అంశానికి పోటీపార్టీ ప్రకటనలో సూటైన సమాధానం ఎక్కడా లేదు. ఈ తాలూకాలో ప్రజాతంత్ర ఉద్యమాభివృద్ధికి, కమ్యూనిస్టు, కార్మిక, కర్షక ఉద్యమాభివృద్ధికి గతమూడు దశాబ్దాలుగా ఏ శక్తులు అడ్డంగా నిలిచాయో ఆ శక్తులను గతంలోనూ, ఈనాడు ప్రజా నంగా ఎవరు శక్తివంతమైన నాయకులుగా వుంటున్నారు? ఎవరికి వ్యతిరేకంగా మన శక్తులను మోహరించడం ద్వారా కమ్యూనిస్టు ప్రజాతంత్ర ఉద్యమాభివృద్ధిని సాధించగలుగుతాం?

ఉద్యమ లక్ష్యం ఏమిటి?

మన ఉద్యమానికి అసలు లక్ష్యం ఉండాలా లేదా? వుంటే మన ఉద్యమానికి ప్రధాన లక్ష్యం ఎవరికి వ్యతిరేకంగా నిరంతరాయంగా పోరాడటంద్వారా సాధించగలం. అసలు లక్ష్యం లేకుండానే "స్వతంత్ర పాత్ర" పేరుతో అవహా తవహా, అట్లా ఇట్లా కూడా పోవుకలవటం మనతాలూకాలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల?" (సుమారు ఎనిమిదివేల ఎకరాలు గల తరతరాల తరబడి మన తాలూకాలో ఆర్థిక రాజకీయ పట్టుగలిగిన జమీందారు అనే కేంద్రీకృతశక్తి ఉన్నది.) అవకాశవాద రాజకీయాలకు దోహదం చేయదా? కాదా? కాంగ్రెసును వ్యతిరేకించడం పేరుతో జమీందారుతో కలిసి జమీందారు వర్గాన్ని బలపర్చడం ప్రజాతంత్ర కమ్యూనిస్టు ఉద్యమానికి ద్రోహం చేస్తుందా?

ప్రజాశత్రువు చల్లపల్లి జమీందారులాంటి వారు పుట్టుకస్తున్న కాంగ్రెసు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎదిరించి పోరాడాలనే కొందరి పోటీ పార్టీ మిత్రుల సదభిప్రాయమును అర్థం చేసుకుంటున్నాం, అట్టి వైఖరి హర్షిస్తున్నాం. కాని, అట్టి మిత్రుల సదభిప్రాయమును మాదృష్టికి తెస్తూ, చివరకు కాంగ్రెసు మంత్రివర్గంతో చల్లపల్లి జమీందారునే బలపర్చే దుస్థితికి దిగజారిన పోటీ పార్టీ నాయకత్వం దుష్పరిణామాలను గుర్తించి వ్యవహరించాలని హెచ్చరిస్తున్నాం.

తాలూకాలో అనేక సంవత్సరాలుగా పార్టీలో పనిచేసిన కార్యకర్తలు, పార్టీకి యిన్ని సంవత్సరాలుగా దన్నుగా నిలిచిన అశేష రైతు కూలీ ప్రజానీకము తాలూకాలో ప్రజాతంత్ర ఉద్యమాభివృద్ధిని కోరే యితర మిత్రులు ఈ దృష్ట్యానే మా ఉభయ పార్టీలమధ్య జరుగుతున్న ఈ వివాదాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

తొట్టంబేడు సమితి విత్తనాల కుంభకోణంపై అవినీతి నిరోధకశాఖ దర్యాప్తు

[illegible], ఆగస్టు 31

గతంలో చిత్తూరుజిల్లా తొట్టంబేడు పంచాయతీ సమితికి చెందిన 10 వేల రూపాయల విలువ చేసే విత్తనాల విషయంలో సమితి అధికారులకు వ్యతిరేకంగా అప్పటి సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. సి. గోపాల్ నాయుడు, గ్రామ సేవకుల సంఘం అధికారి శ్రీ నారాయణస్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ రామస్వామి గార్లు అప్పటి సమితి కార్యదర్శి జరిపిన పుండవన్ను ఆ తర్వాత సమితి కల్పకు దర్యాప్తుతో ఏలాగో ఆ మొత్తాన్ని పై మువ్వుల జరిపేసినట్లు అప్పట్లో అభియోగాలు తేలినవి. ఈ విషయమై ప్రభుత్వానికి సబ్ కలెక్టరు నివేదికను సమర్పించగా నివేదిక ననుసరించి కూడా ఏమీ చేయలేదు. ఇప్పుడిప్పుడు ఆ విషయం ఏం చేస్తున్నారని - అన్నట్లు మానవ్తో పై విషయమై కేసును విచారణ చేపట్టి ప్రత్యేక క్లైమ్ (అవినీతి నిరోధకశాఖ) వారు ఇప్పుడు విచారణ ఏప్పుడు గ్రామంలో దర్యాప్తు గాలించుటకు వచ్చినారు.

రాష్ట్రమంత్రి శ్రీ అన్నా బలరామిరెడ్డి గారి అనుయాయులకు చెందిన ఈ ప్రత్యేక క్లైమ్ దర్యాప్తు ఏ పరిణామం తీసుకుంటుందోనని తాలూకా ప్రజాస్వామ్య ప్రజలు ఎదురుచూస్తున్నారు. (వి. వి.)

ధర్మసాగరం ప్రాంతంలో అరాజకస్థితి :

పోలీసులు, కాంగ్రెస్ నామధారులైన గూండాలు కలిసి విచ్చలవిడి దాడులు

స్త్రీలపై అవమానపర్వం; కమ్యూనిస్టు కార్యకర్తలపై బూటుకాళ్లతో పోలీసు అధికారి హింసాకృత్యం

వరంగల్, ఆగస్టు 31

దౌష్ట్యాలకు పేరుమోసిన రావుల ముకుందరెడ్డి నాయకత్వాన పోలీసులూ, కాంగ్రెసు గూండాలు కలిసి సోమదేవరపల్లి, ధర్మసాగరం గ్రామాలపైన దాడులుచేసి కమ్యూనిస్టు కార్యకర్తలను ప్రజలను చిత్రహింసలకు గురిచేశారు. స్త్రీల నవమానించారు. ఇదిగాక వరంగల్‌లోని జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యాలయంపైనకూడా దాడి జరిపారు.

(సోమదేవరపల్లి సర్పంచ్‌పై జరిగిన దాడినిగురించి నిన్న సంగ్రహంగా వార్తను యిచ్చాము - సం॥)

ఈ దాడిని గురించి జిల్లా కమ్యూనిస్టు నాయకులు, కార్యదర్శులు శ్రీ ఎన్. మోహన రావుగారిలా ప్రకటిస్తున్నారు.

26-8-65 తేదీన సోమదేవరపల్లి పంచాయతీ సర్పంచ్ మంద నారాయణగారి మీదపై అక్రమంగా స్థానిక కాంగ్రెసు కార్యకర్త గడ్డ రామస్వామి నాయకత్వాన గూండాలు గుంపుగా చిల్లరలో దాడిచేసి హత్య చేయడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో శ్రీ నారాయణగారి ఇంట్లో అప్పుడే పోలీసులు ఉన్నా కారణంగా స్పృహతప్పి పడిపోయారు. ఇది హనుమకొండ పోలీసు స్టేషన్‌లో రుజువుగా వరంగల్ యం. జి. యం. హాస్పిటల్‌కు పోలీసు పంపించారు. కాని డాక్టర్లు హాస్పిటల్‌లో చేర్చుకోలేదు.

అదేరాత్రి రిజర్వుపోలీసులు సోమదేవర పల్లి గ్రామానికివెళ్ళి స్థానిక కాంగ్రెసు కార్యకర్తలద్వారా గ్రామంపై అర్ధరాత్రి దాడిచేసి ప్రజలపైకొరడ్యంగా స్త్రీలను బూతులుతిట్టుతు అందరు యిళ్ళలోనించి దొరికిన లంచాలు తీసుకొన్నారు. శ్రీ మంద నారాయణ తమ్ముని యిండి కాలం పట్టలొరటి యింటిని సోదా చేశారు, మరికొంత ఆమెర్, బూటుకాళ్ళతో కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన మంద లచ్చయ్య, మంద పెద నారాయణ, మంద హనుమంతు, కొండూరి వెంకటనర్సయ్య, కొండూరి మల్లయ్య మొదలైన వారిని తన్ని అవమానించి అరెస్టు చేశారు. మంద నారాయణగారి పాలేరు పూజారిగొండ వెంకటాయు యిని జీతం పుచ్చుకొని కొట్టారు. ఇటలో పోలీసు రాజ్యం సాగుతున్నది.

ధర్మసాగరం గ్రామంపైదాడి

దీనితో ఎట్టి సంబంధం లేని ధర్మసాగరం గ్రామంపై పెద్దమొత్తం 21-8-65 రేపి అర్ధరాత్రి రిజర్వు పోలీసు ద్వారా వరంగల్ తాలూకా సర్కిల్ నాయకత్వాన దాడి జరిగి కార్యకర్తల మరిచిపోతే మాదిరిగా స్త్రీలను అవమానపర్చి గోపాలరావునుంచి ఇక్కట్లో చిత్రహింసలకు గురిచేశారు. ఏలాంటి కారణం లేకపోయినా చిత్రహింసలకు గురిచేశారు. పార్టీ మద్దతుదారుని బూతులు తిడుతూ కమ్యూనిస్టు పార్టీని నాశనం చేయడానికి ఈరోజు అవకాశం దొరికిందని వాదిస్తూ పోలీసు రాజ్యం సాగించి కొందరిని అరెస్టుచేశారు.

ఈ దాడిలో పోలీసులతో స్థానిక కాంగ్రెసు గుండాలు కూడా, రావుల ముకుంద రెడ్డి నాయకత్వాన ప్రజలపై కలిసి దాడి చేయటం గమనార్హం.

ఈ గ్రామాలలో బలమైన కమ్యూనిస్టు పార్టీ పునాదులను స్థానిక పెత్తందార్లు ఎలాంటి కొపడేదనే అవకాశం లేకపోవడంవల్ల యీ పెత్తందార్లు కాంగ్రెసుపార్టీ మద్దతుతోపాటు పోలీసు అధికారుల సాయంతో యీ రాక్షస చర్యలకు దిగటం జరుగుతున్న విషయం.

ఈ దాడులు గ్రామాలపైనే కాకుండా 21-8-65 రాత్రి 8 గంటలకు వరంగల్‌లోని జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంపై కూడా దాడి చేశారంటే ప్రభుత్వం పోలీసు రాజ్యాన్ని సాగించ నిశ్చయించినదా? అలా అయితే బహిరంగంగా చెప్పాలి. మరిచి హైదరాబాదులో పార్టీ ఆఫీసులపై దాడి చేయడం అనేది ఆనాటి పైశాచిక ప్రభుత్వం యొక్క సహజ లక్షణం అయివుండేది. కాని ప్రజాస్వామ్యాన్ని నాలుకపై పాలన మీద నడిపిస్తున్నామనే కాంగ్రెసుపాలనలో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుపైన దాడిచేసిన అధికారులపై వెంటనే విచారణ జరిపించి తీవ్రమైన చర్యతీసుకోవాలి లేదా ప్రభుత్వం తన స్వరూపాన్ని బయటపెట్టుతున్నదని అనుకోవాల్సివుంటుంది.

ఈ లాంటి పోలీసు కిరాతకుల దౌర్జన్య చర్యలకు అమానుష ఆ గ్రామాల ప్రజలను రక్షించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిందిగా ప్రజాస్వామికవాదులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వెంటనే ప్రభుత్వం న్యాయవిచారణ జరిపి దాడిచేసిన వ్యక్తులపై మరియు పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

కరీంనగర్‌జిల్లా మెట్‌పల్లి తాలూకా వెల్లుల్ల గ్రామంలో ప్రజలు తీవ్రమైన ఎదుర్కొంటున్న రక్షిత మంచినీరు రు. 2500 ల విలువ గల నూతన పంచాయితీ ఆఫీసు భవనం అధ్యక్షుడు శ్రీ డి. హనుమంతరావుగారు ప్రారంభోత్సవం గావించారు.

* * *

ప్రముఖ యువకనాయకుడు, చిత్రకారుడు రచయిత, గుంటూరు జిల్లా కార్యకర్తల్లో ముఖ్యులు అయిన శ్రీ మునుకుంట్ల సత్యనారాయణ ఆగస్టు 28 న ఆసుపత్రిలో మరణించారు. వారు మరణించుటకు 16 రోజుల నుండి టైఫాయిడ్ జ్వరంతో బాధపడ్డారు.

వర్షాకాలంలో సైతం మంచినీటి ఎద్దడి

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పౌరసమితి సభ్యుని విమర్శ

విజయవాడ, ఆగస్టు 31

నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన మున్సిపల్ సమావేశంలో పౌరసమితి సభ్యులు శ్రీ ఎస్. ఆదినారాయణ మాట్లాడుతూ, వర్షాకాలంలో సైతం 15, 16 వార్డులలో నీటి ఎద్దడి వున్నదని, అక్కడి ప్రజలు నానా యిబ్బందులు పడుతున్నా పట్టించుకున్న నాథుడు లేడని విమర్శించారు.

శ్రీ నీరుకొండ అప్పారావు మాట్లాడుతూ, కలరా మొదలైన అంటు వ్యాధుల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు ఆరోగ్య సూత్రాలను బోధిస్తూ ప్రచారం సాగించాలని కోరారు.

శ్రీ పి. వి. రాఘవయ్య ప్రసంగిస్తూ డ్రైనేజీస్కీము అమలు పరచే సందర్భంగా రోడ్లన్నీ గోతులు త్రవ్వబడిన కారణంగా ప్రజలు రాకపోకలకు ఇబ్బందిగా వున్నదని, ఈ ఇబ్బందిని తొలగించేందుకు మున్సిపాలిటీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం తిరిగి ప్రారంభమై చాలకాలం దాటినప్పటికీ, ఇంతవరకు ఉపాధ్యాయుల నియామకం జరగలేదని కనుక త్వరలో మున్సిపాలిటీ పాఠశాలలో టీచర్ల నియామకాన్ని పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ చలసాని వెంకటరత్నం ప్రసంగిస్తూ విజయవాడ నగర పారిశుధ్యంపై చాలకాలంగా తీవ్ర విమర్శలు వస్తున్నప్పటికీ పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని అన్నారు. ఎప్పటికప్పుడు సిబ్బంది తక్కువని చెప్పుతున్నారేకాని 10 నెలలక్రితం 170 మందిని ఈ శాఖలో నియమించవలసిందిగా ప్రభుత్వం తెల్పినప్పటికీ ఇంతవరకు ఎట్టి చర్యలు తీసుకోలేదని అన్నారు.

రెవిన్యూ కాల్వగట్ల మీద స్థలాన్ని సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వయత్నం

రెవిన్యూ కాల్వగట్టుమీద స్థలాన్ని సంపన్నులకు కట్టబెట్టడానికి ప్రభుత్వం చేసిన యత్నం నేటి సమావేశంలో వెలుగులోకి వచ్చింది.

ఈ స్థలంలో వున్న పేదవారి నందరినీ గతంలో తొలగించడం జరిగింది. కాని గర్ల్స్ పాటి ప్యారేజి వారికి మాత్రం ప్రభుత్వం పోనీయకుండా, ఇప్పుడు వారికి ఆ స్థలాన్ని 10 సంవత్సరాలవరకు కౌలుకిచ్చింది.

ఈ చర్యను కౌన్సిల్‌లోని పౌరసమితి సభ్యులతోపాటు కాంగ్రెస్ సభ్యులుకూడా అన్యాయం అని చెప్పారు. ఈ స్థలాన్ని ప్రజా ప్రయోజనాలకోసం మున్సిపాలిటీ ఆధీనం చేయవలసిందిగా కోరుతూ మున్సిపాలిటీ తీర్మానించింది.

డిప్యూటీ సెక్రటరీ పోస్టుల రద్దుచేయ వలసిందిగా కౌన్సిల్ మరో తీర్మానాన్ని ఆమోదించింది.

కృష్ణలంకలో ఒక ఆస్పత్రిని ప్రారంభించటానికి అంగీకరిస్తూ కౌన్సిల్ ఒక తీర్మానం చేసింది.

శ్రీ ఎ. యస్. రామారావును మరో మూడు సంవత్సరాలపాటు మున్సిపాలిటీ లాయరుగా నియమిస్తూ కౌన్సిల్ మరో తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బి. యస్. రాజు అనుచరవర్గం వ్యతిరేకించనున్నట్లు మొదటిలో ధ్వనించారు, కాని ఈ తీర్మానాన్ని ఆమోదించే సందర్భంలో వారెవ్వరూ సభలో లేకుండా పోయారు.

సమావేశంలో కొందరుసభ్యులు కన్సల్టేంట్ అన్ని ఏమిటంటే సభ్యులు అడిగిన ప్రశ్నలకు తగిన సమాధానాన్ని అందజేసే సంబంధితులైన మున్సిపాలిటీ అధికారులు సమావేశంలో లేకుండా పోవడం.

ఒకటి రెండు సందర్భాల్లో ఛైర్మన్ అధికారులను తీవ్రంగా మందలించ వలసివచ్చింది.

మెదక్ మున్సిపల్ కౌన్సిల్‌లో కమ్యూనిస్టుపార్టీ ఆదర్శకృషి

త్వరలో రానున్న ఎన్నికలకు సన్నాహాలు

మెదక్, ఆగస్టు 31

మెదక్ పట్టణ కమ్యూనిస్టుసమితి సర్వసభ్య సమావేశం కేవల్ కిషన్ గృహంలో జరిగింది. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలోనూ, ఈ సర్వసభ్య సమావేశంలోనూ మున్సిపల్ ఎన్నికలను గురించి చర్చించారు. జిల్లా కమ్యూనిస్టుసమితి సభ్యుడు శ్రీ రామారావు దేశపాండ్యా, జహీరాబాద్ నుంచి శ్రీ సి. పిచ్చిరెడ్డి ఎం. ఎల్. ఏ. (నర్సాపూర్ కమిటీ సభ్యుడు) చర్చలలో పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల కార్యక్రమాన్ని నిర్ణయించే విషయమై సభ్యులతో ఒక ఎన్నికల కమిటీ ఏర్పాటుచేయబడింది. ఎన్నికల ఆఫీసు తెరువబడింది. ఈ ఆఫీసు కార్యదర్శిగా శ్రీ బి. చంద్రయ్య నియమించబడినారు. ఎన్నికల కమిటీ సమావేశకర్తగా శ్రీ జి. ఈశ్వరయ్య (మెదక్ మున్సిపల్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్) గారిని ఎన్నుకున్నారు.

పోటీ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుల ముందు పెట్టిన షరతులను ఈ సర్వసభ్య సమావేశం రద్దుచేసి, మొత్తం సీట్లకు పోటీ చేయడానికి నిర్ణయించారు. ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్న వారిలో ప్రజల ప్రయోజనాల కోసం పాటుబడే వారిని అవసరమైతే బలపరచడానికి నిర్ణయించారు.

పోటీచేసే వారికోసం, ఇండిపెండెంట్లకోసం సంప్రదించి అభ్యర్థుల నియామకాలపై తుది నిర్ణయం చేయాలని నిర్ణయించారు.

శ్రీ దస్తగిర్ వార్షిక రిపోర్టు యిచ్చారు. మున్సిపల్ పాలనను కమ్యూనిస్టు పార్టీ నడిపించిన ఈ నాలుగేండ్లలోను సాధించిన అభివృద్ధిని గురించి వివరించారు. విద్యుచ్ఛక్తి పాలు, దాయరపూర్, నర్సాపూర్‌రోడ్డు, నవాపేటరోడ్, పికెడిరోడ్, ముసికిరోడ్డు, ఫైర్‌స్టేషన్ భవనం మున్సిపల్ లేబరుకొరకు 17 క్వార్టర్లు ఎస్. జి. హెచ్. 12 క్వార్టర్లు ఇన్‌స్టాంట్ నిర్మాణం జరిగినది మొత్తం రోడ్లపైన మెటల్ వేయుటకు గంట్ నిర్మాణంవారికి పట్టణపని నిర్మాణంకొరకు వచ్చే సంవత్సరంలో రెండు లక్షల రూపాయలు వెచ్చించనున్నారు.

ఇండ్లులేనివారికి కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఒక వంద యిండ్లు నిర్మించడానికి, పట్టణంలో 20 మెర్క్యూరీ దీపాలు వేయడానికి నిర్ణయించారు.

నాలుగేళ్ళక్రితం ఇక్కడ ప్రజల ప్రియతమ నాయకుడైన కేవల్ కిషన్ అకస్మిక మృతితో ఆనాడు కమ్యూనిస్టుపార్టీ మెదక్ ప్రజలకు కేవల్ కిషన్ తల్లిని మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నుకొని ఆ అమరవీరుని పట్ల విశ్వాసాన్ని ప్రకటించవలసిందిగా విజ్ఞప్తి చేసింది. శ్రీ రావి నారాయణరెడ్డిగారు ఎన్నికల సభలో అదే విధంగా విజ్ఞప్తి చేశారు. కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి మేరకు ఆ ఎన్నికలలో కేవల్ కిషన్ మాతృదేవిని మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు.

ఈసారి కూడా కమ్యూనిస్టు పార్టీనే మున్సిపల్ కౌన్సిల్‌కు ఎన్నుకోవాలని ఈ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి చేసింది.

అన్ని వార్డులకు, అన్ని తరగతుల ప్రజలకు ప్రాతినిధ్యంవహించే విధంగా అభ్యర్థులను కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించనున్నది. అందుచే ప్రజలందరూ పార్టీ అభ్యర్థులనే గెల్పించాలని సమావేశంవారు విజ్ఞప్తిచేశారు. (వి. వి.)

విద్యార్థి బాధ్యతల సక్రమ నిర్వహణ

శ్రీ లక్ష్మీనర్సింహారెడ్డి ప్రసంగం

హుజూరునగర్, ఆగస్టు 31

"విద్యార్థులు తమ విద్యార్థి జీవితంలో తమపైగల బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే ఆ తర్వాతకూడా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించ గలుగుతారు. విద్యార్థి జీవితంలోనే వారు అన్నీ అలవాటులు చేసుకోవాలి. గతంలో విద్యార్థి నాయకులుగా వ్యవహరించిన వారనేకమంది ఆ తర్వాత ప్రజా నాయకులుగా రూపొందిన వారెందరో ఉన్నారు." అని ఈ నెల 24 వ తేదీన హుజూర్‌నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం చేస్తూ, నల్లగొండజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అనుముల లక్ష్మీనరసింహారెడ్డిగారు విద్యార్థుల నుద్దేశించారు.

ఆ రోజున పాఠశాల విద్యార్థులచే చక్కగా అలంకరించబడినది. జిల్లా పరిషత్ అధ్యక్షులు మొదటిసారిగా తమ పాఠశాలకు అరుదెంచుతున్న సందర్భంలో వారికి ఘనమైన స్వాగతం ఇవ్వాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు వారం రోజులుగా తీవ్రకృషిచేశారు.

వందలాది విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు స్కూలుఆవరణలో బారులు తీరి అత్యంత క్రమశిక్షణతో నిల్చొని ముఖ్య అతిథికి స్వాగతంచెప్పి బ్యాండువాయిద్యాలతో ప్రారంభోత్సవ ప్రదేశానికి తీసుకుపోయారు.

ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించవలసిన హుజూరునగర్ పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ ఎ. యస్. రెడ్డి, సమితిఉపాధ్యక్షులు శ్రీ పి. రామకోటేశ్వరరావు, విద్యార్థి పోషక సంఘ అధ్యక్షులు శ్రీ గాయం సీతారాంరెడ్డి, సర్పంచ్ కోస్తు అధ్యక్షులు శ్రీ ఆకునూరి వెంకటాలు గారు, అనేకమంది పంచాయతీ సమితి సభ్యులు, బోర్డు సభ్యులు, ఉద్యోగులు, గ్రామపెద్దలు పరిశుద్ధములు అనుసరించారు.

హైస్కూలులో విద్యార్థులచే చక్కగా అలంకరించబడిన సంఘ కార్యాలయమువద్ద శ్రీ లక్ష్మీనరసింహారెడ్డిగారు సంఘానికి ప్రారంభోత్సవంచేసి, స్కూలులో విద్యార్థులకు గల వసతిని గురించి తెలుసుకొంటూ అన్ని గదులూ తిరిగి పరిశీలించారు.

ఆ తర్వాత శ్రీ ఎ. యస్. రెడ్డిగారి అధ్యక్షతను హైస్కూలు ప్రారంభోత్సవ సభ ఆరంభమైంది. ముఖ్య అతిథి శ్రీ అనుముల లక్ష్మీనర్సింహారెడ్డి, శ్రీ పి. రామకోటేశ్వరరావు, శ్రీ గాయం సీతారాంరెడ్డి, డి. ఇ. ఓ. శ్రీ వరదరావు, ఇన్‌ఛార్జి హెడ్మాష్టరు శ్రీ రామయ్యగారు వేదికను అలంకరించారు.

విద్యార్థిసంఘ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం తర్వాత హెడ్మాష్టరు శ్రీ రామయ్యగారు ప్రస్తుత స్కూలు పరిస్థితి గురించి జిల్లా పరిషత్తువారు వెంటనే చేయవలసిన సహాయం గురించి ఒక నివేదిక సమర్పించారు. తర్వాత విద్యార్థులు తమ సంఘం ద్వారా చక్కని క్రమశిక్షణ అలవాటు చేసికోవాలని, విద్యార్థుల్లో సాంఘిక సేవాభావం పెంపొందాలని చక్కని దానిగురించి శ్రీయుతులు సీతారాంరెడ్డి, పి. రామకోటేశ్వరరావు, వరదరావుగారలు తమ ఉపన్యాసాలద్వారా కోరారు.

శ్రీ ఎ. ఎస్. రెడ్డిగారు హుజూరునగరులోని విద్యాసంస్థల పరిస్థితిని గురించి వివిధ విషయాలను వివరించారు.

తర్వాత ఉన్నత పాఠశాల పక్షాన శ్రీ లక్ష్మీ నరసింహారెడ్డిగారికి సమర్పించబడిన సన్మాన పత్రాన్ని తెలుగుపండితులు శ్రీ వీరభద్రరావు గారు చదివారు.

తర్వాత శ్రీ లక్ష్మీనర్సింహారెడ్డిగారు మాట్లాడుతూ, జిల్లాలో విద్యా ప్రణాళికను గురించి వివరించి, వివిధ పరిశోధనలకు ఈ సంస్థ తోడ్పడగలదని చెప్పారు. మూడవ ఫారంలో ఉత్తీర్ణులైనా ఈ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకుగాను విద్యాసహాయనిధి ఏర్పాటు చేయగలరని చెప్పారు. స్కూలు అవసరాలను తీర్చుటలో జిల్లా పరిషత్ తప్పకుండా సహాయం చేస్తుందని, కాంపౌండుగోడ నిమిత్తం రు. 6000 లు వసతులకు నిమిత్తం రు. 3000 లు.

(మిగతా 4 వ పేజీలో)

జనగామ తాలూకా కమ్యూనిస్టుపార్టీపై దుష్ప్రచారం

జనగామ, ఆగస్టు 31

వరంగల్‌జిల్లా జనగామ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. మోహనరెడ్డి గారిలా ప్రకటిస్తున్నారు.

"17-8-65 వ తేదీ 'ఆంధ్రభూమి' దినపత్రిక 'జనవాణి శీర్షిక'లో "కమ్యూనిస్టుల రహస్య సన్నాహాలు" అనే శీర్షిక క్రింద ఎస్. మహేష్ గారు ఒక ప్రకటన చేశారు. ఈ ప్రకటనను 21-8-65 న జనగామలో జరిగిన తాలూకాకమ్యూనిస్టు సమితి సమావేశం తీవ్రముగా ఖండించింది. అట్లాగే ఈ మహాశయునికి పార్టీ పూర్వాపరాలు అంతగా తెలియవని భావించాల్సివుంది.

కశ్మేంగ్రామంలో మాణిక్యం ఇంట్లో దొంగతనం జరిగితే దానిని పురస్కరించుకొని బ్రహ్మయ్యను, మరో అతనిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన ఒక దినాన్నకు మరికొన్ని వస్తువులు దొరికినట్టు వార్తవచ్చినది. ఆ విషయంలో పోలీసులు విచారించుచున్నారు.

కశ్మేం గ్రామం పార్టీకి బలమైన కేంద్రం అనుటలో సందేహంలేదు. ఆ బ్రహ్మయ్యకు పార్టీతో ఎలాంటి సంబంధాలు లేవు. కాని ప్రజా వ్యతిరేకమైన గాదె నారాయణ (మాజీ సర్పంచ్) ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకొని పార్టీ బాధ్యులు ప్రేరేపించుటచే దొంగలారి వచ్చారు. ఈ నారాయణ వర్గంలో విషయంలో బయటకు ఎరగని వారులేరు.

వాస్తవం ఈవిధంగా యుండి దానికి భిన్నంగా మహేష్ మహాశయుడు, అవకాశం వంతా ప్రజలను ఇష్టమునా తాలూకా కమ్యూనిస్టు కమిటీని నిర్వీర్యం గావించుచున్నది"

టెలిఫోన్ బిల్లుల చెల్లింపు

విజయవాడ, ఆగస్టు 31

1965 సెప్టెంబరు నుంచి ఉండిన నెలాఖరుల వరకు టెలిఫోన్ బిల్లు చెల్లించు గడువు రెండువారాలని, ప్రాతమూలకమైన హెచ్చరికలని చేయుటకు బిల్లు వచ్చిన 15 రోజులలోగా చెల్లించవలెనని, అటులచేయని పక్షంలో టెలిఫోన్ కనెక్షన్ తొలగించవలసివస్తుందని టెలిఫోన్ల జిల్లా మేనేజరు తెలియజేస్తున్నారు.

అమలాపురం సమితి పంచాయతీ రాజ్ ఉద్యోగుల కార్యవర్గం

అంబాజీపేట, ఆగస్టు 30

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం సమితిలో పని చేసే పంచాయతీ రాజ్ ఉద్యోగులు ఈ నెల 24 న అమలాపురంలో శ్రీ డి. కామేశ్వరరావు అధ్యక్షతన సమావేశమయారు. జిల్లా సంఘానికి అనుబంధంగా సమితి స్థాయిలో సంఘాన్ని స్థాపించుకొనుటకు తీర్మానిస్తూ శ్రీయుతులు వై. లక్ష్మయ్య (అధ్యక్షుడు), ఎ. వి. కోటేశ్వరరావు (ఉపాధ్యక్షుడు), కె. కామేశ్వరరావు (కార్యదర్శి), ఎస్. రామచంద్రరావు (కోశాధికారి) లతో కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు.

అనంతపురం జిల్లాలో యువజనోద్యమ పునర్నిర్మాణం

అనంతపురం, ఆగస్టు 31

ఆగస్టు 27 వ తేదీన జిల్లాలో యువజనోద్యమ పునర్నిర్మాణానికి యిక్కడి యువకుల సమావేశం ఒకటి జరిగింది. శ్రీ ఆళ్వార్ నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

గతంలో యువజనోద్యమ అనుభవాల గురించి శ్రీ వి. కె. వెంకటరామిరెడ్డి వివరించారు. "తెలంగాణ, ఏపీల వాయుయంత్రాలలో, ప్రస్తుతం రెండు యువజన సంఘాలు పని చేస్తున్నాయి. యువజనోద్యమాన్ని పునరుద్ధరించే అవసరం ఉంది." అని ఆయన అన్నారు.

చిత్తూరు జిల్లా యువజన సంఘ అధ్యక్షులు శ్రీ కె. ఆంజనేయులు మాట్లాడుతూ తమ సంఘ కార్యక్రమాలను తెలిపారు. శ్రీ వి. కె. వెంకటరామిరెడ్డి కార్యదర్శిగా ఒక జిల్లా యువజన పునర్నిర్మాణానికి కమిటీని ఎన్నుకొన్నారు. సభ్యులను కోఆప్ట్ చేసుకోగల అధికారం యిచ్చారు.

ఆగస్టు 29 వ తేదీన అనంతపురం జిల్లా స్వతంత్ర సంఘ సమ్మేళన కార్యాలయమునందు అనంతపురం జిల్లా స్వతంత్ర సంఘం అధ్యక్షులు శ్రీ కె. సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతన అనంతపురం జిల్లా తాలూకా సంఘాల కార్యవర్గ సమావేశము జరిగింది. అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యంగారు రాబోయే జిల్లా మహాసభ ఎన్నికల గురించి, జిల్లా సంఘము గురించి మాట్లాడారు. జిల్లాలో వున్న స్వాతంత్ర్యయోధులు అందరు కలిసి ఒక మహాసభను నిర్వహించవలెను. సమావేశ సభ్యులు ప్రభుత్వమువల్ల సాధించవలసిన కోర్కెలు కోరారు.

రేడియో

శుక్రవారం, సెప్టెంబరు 3
శక 1887 ★ భాద్రపద 12

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం 6-30 శుభోదయం - ప్రసార విశేషాలు; 6-40 ఆం. వా; 6-45 భక్తిరంజని. హై. రిలే; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా; 7-15 విరామసంగీతం; 7-20 గాంధీ మార్గము; 7-45 రేవతీ రత్నస్వామి; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 హై. వలె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 11-45 మా॥ పాఠశాలలకు; 12-05 రాష్ట్రగానం; 12-15 వార్తలు - వ్యాఖ్యలు; 12-30 కార్మికులకు; 1-00 స్త్రీల కార్యక్రమం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 హై. రిలే. 6-00 హై. రిలే; 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 గ్రామీణ రేడియో గోష్ఠి; 7-00 తె. వా; 7-15 కె పెన్ రావుతో పరిచయం; 7-30 జయభేరి - రూపకము; 7-45 చిత్రతరంగిణి; 8-00 సాహిత్య నందిని; 8-15 రేవతీ రత్నస్వామి; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 సంగీత కచ్చేరి; 10-30 ఆం. వా; 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జన గణ మన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం 6-30 సుప్రభాతం - కార్యక్రమ వివరణ; 6-40 ఆం. వా; 6-45 భక్తిరంజని; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 లలితసంగీతం; 7-20 వి. రిలే; 7-45 ఖయాల్; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 వయొలిన్; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 వి. రిలే; 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికులకు; 1-00 వి. రిలే; 1-40 చిత్రపద్ సే; 1-50 తె. వా. 2-00 చిత్రసీమ; 2-10 ఉ. వా; 2-20 నిస్సార్ అహ్మద్ ఖాన్. ఆర్. ఎమ్. మిత్రా; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 6-00 పద్యపఠనము; 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-40 వి. రిలే; 7-00 తె. వా; 7-15 విశేషాలు - ధరలు - వాతావరణం; 7-30 హై. వి. వలె; 8-50 ఈ రోజు పార్లమెంట్; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 సాహిత్య నందిని; 9-45 ఖయాల్; 10-30 ఆం. వా; 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)
సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం 6-30 హై. ఎ. వలె; 7-45 సమాప్తి
60.12 మీ (4990 కిలోసై.
8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.
420.2 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11-45 హై. ఎ. వలె; 12-05 ప్రసార సమాప్తి.

12-30 హై. ఎ. వలె; 2-10 గానసుధ; 2-30 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోసై)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె. వా; 7-15 హై. ఎ. వలె; 7-30 వి. రిలే; 7-45 ప్రకటింపబడును; 8-00 హై. ఎ. వలె; 9-15 వీణపై దీక్షితర్ కీర్తనలు - విజయ విద్వాంసుడు; 9-30 హై. ఎ. వలె; 9-45 వయొలిన్; 10-30 హై. ఎ. వలె; 10-35 వాతావరణసూచన, సమాప్తి. జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)

ఉదయం: 6-30 మంగళ గానం; 6-40 ఆం. వా; 7-00 తె. వా; 7-15 సంగీతమంజరి. 7-30 నాదస్వరం; 8-00 ఆం. వా; 8-15 ప్రసార సమాప్తి.

(211.3 మీ 1420 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 పాఠశాలలకు - (త): 1-00 హిందూస్థానీ సంగీతం; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 మధుర గీతం; 2-10 బృందగానం - జానపదాలు; 2-40 విరామ సంగీతం; 2-45 పాఠశాలలకు - తెలుగు; 3-05 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
5-30నుండి 6-35వరకు 60.98 మీ. పై గూడా.)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆం. వా; 6-05 మ. ఎ. వలె; 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు: కార్యక్రమ వివరణ; 6-35 ఆర్. [illegible]; 7-00 తె. వా; 7-15 గీతమాలిక, 7-30 జయభేరి - రూపకం - తెలుగు; 7-45 మెల్లిసై; 8-00 ఆంగ్లప్రసంగం; 8-10 విరామ సంగీతం; 8-15 మధురగీతం; 8-30 మెల్లిసై; 8-45 విరామ సంగీతం; 8-50 ఈ రోజు పార్లమెంటు; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లం; 9-30 పాశ్చాత్య సంగీతం; 10-30 ఆం. వా; 10-35 వాతావరణ సూచన, సమాప్తి. జన గణ మన.

రైతులపై సర్‌ఛార్జి బదులు మద్యనిషేధం రద్దుచేసి, వడ్డీ వ్యాపారులపైపన్ను విధించాలి

తూర్పుగోదావరిజిల్లా గన్నవరం సమితి సమావేశంలో సభ్యుల సూచన

అంబాజీపేట, ఆగస్టు 30

"సమితి ఆర్థిక వనరులను పెంచేటందుకు సెస్సులపై సర్‌ఛార్జి విధించి రైతులపై అదనపు భారాన్ని మోపడం సరికాదు. అంతకన్నా మద్యనిషేధాన్ని రద్దుచేయడం, వడ్డీవ్యాపారుల పైనకూడా పన్ను వెయ్యడం చేస్తే బాగుంటుంది" అని తూర్పు గోదావరి జిల్లా గన్నవరం సమితి సమావేశంలో కొందరుసభ్యులు సూచించారు. సమితి ఆర్థిక వనరులను పెంచే సందర్భంగా సెస్సులపై 25% సర్‌ఛార్జి విధించుటకు ప్రభుత్వానుమతిని అర్థిస్తూ చేయబడిన తీర్మానం సందర్భంలో పైవిధంగా ప్రత్యామ్నాయ సూచన వచ్చింది.

తూర్పుగోదావరిజిలా పి. గన్నవరం సమితి సమావేశం ఈ నెల 28 న సమితి అధ్యక్షులైన శ్రీ వి. వి. సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగింది. సమావేశ ప్రారంభంలో ఎజెండా అంశాల చదువ నక్కర లేదని, ముఖ్యమైన వివరాలు ఇస్తే చాలని అధ్యక్షుడు సూచించగా ఒక సభ్యుడు అందుకు వ్యతిరేకిస్తూ ఎజెండా మొత్తం చదవ వలసిందేనని పట్టుబట్టారు.

సమావేశంలో 65-66 సంవత్సరంలోనివిధ శీర్షికలక్రింద సాధింపవలసిన లక్ష్యములను నిర్ణయిస్తూ తీర్మానాలు చేయబడ్డాయి. సమితి ప్రాంతంలో ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టాన్ని అమలు పరచాలని ఒక తీర్మానం, ప్రస్తుతం నగరం గ్రామంలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని గ్రామాలకు అందుబాటులో లేనందున ఇంకొక కేంద్రాన్ని కూడా ప్రారంభించాలని ఒకొక తీర్మానం చేశారు. సమితిలోని ప్రతి పంచాయతి రు. 3 లు పికెట్ పన్నుగా వసూలు చేయాలని నిర్ణయించారు. నెహ్రూ స్మారక నిధి వసూలు చేసేటందుకు సమితి అధ్యక్షుడు బి. డి. వో. మున్నగు 15 మందితో ఒక కమిటీని వేశారు. రైతులకు సొసైటీల ద్వారా ఎరువు లందడంలో జాప్యం జరుగుతూంది. సొసైటీలో డబ్బు నిలవలు లేవనే కారణాన ఎరువులను తేవడం, వాటిని త్వరితగతిని రైతులకు అందించడం చేయలేక పోతున్నాయి. ఈ పరిస్థితిని సభ్యులు విమర్శించారు.

పోతే నెహ్రూ స్మారకనిధి వసూలుకు కమిటీనివేసే సందర్భంగా సమితి సభ్యులలో పెక్కుమంది కమిటీలో తాము ఉండేది లేదని ఒక్కొక్కరే బైటకు జారుకున్నారు. కమిటీ నియామక తతంగం పూర్తయిన తర్వాతనే వారందరూ మళ్ళీ సమావేశానికి వచ్చారు. ప్రభుత్వ దానాలపట్ల అసంతృప్తిని కల్గివున్నా, బాహాటంగా వాటిని ఎదిరించలేని పరిస్థితి కొందరు సభ్యులలో ద్యోతకమైంది. (వి.ఎ.)

నర్సీపట్నం డివిజన్ ఆహార కమిటీ

ప్రతిపక్షానికి ప్రాతినిధ్యం శూన్యం

నర్సీపట్నం, ఆగస్టు 31

నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ ఆహార కమిటీలో ఈ డివిజన్‌లోని ఎమ్. ఎల్. ఎలు, సివిల్‌సప్లయిల డిప్యూటీతహశీల్‌దార్లు వీరుగాక ప్రజా ప్రతినిధులుగా యిద్దరు టోకు వర్తకులను, యిద్దరు చిల్లర వర్తకులను తీసుకున్నారు. ఏజన్సీ ప్రాంతానికి చెందిన చింతపల్లి తాలూకా అధికార, అనధికార ప్రతినిధులకు ఇందులో తావులేక పోయింది. ఈ ప్రాంతములో ఆహార సమస్య గురించి ఎంతో మెలకువ వహిస్తున్న రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన కమ్యూనిస్టుపార్టీకి కూడా ఈ ఆహార కమిటీలో ఏమీ ప్రాతినిధ్యం యివ్వలేదు.

ఉస్మానియా ఆస్పత్రి ముందు నిరాహారదీక్ష

ఆస్పత్రి పనివారలసంఘ కార్యదర్శిని ఉద్యోగం నుండి తొలగించినందుకు

హైదరాబాద్, ఆగస్టు 31

ఉస్మానియా జనరల్ ఆస్పత్రి పనివారి యూనియన్ కార్యదర్శిని ఉద్యోగం నుండి తొలగించినందుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ జి. రామచందర్ నేటి ఉదయం ఉస్మానియా ఆస్పత్రి ముందు నిరాహార దీక్ష ప్రారంభించారు.

ఈ విషయమై మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, మెడికల్ సర్వీసెస్ డైరెక్టరుతో చేసిన మధ్యవర్తి సంప్రదింపులన్నీ విఫలమైన అనంతరం మార్గాంతరంలేక ఈ నిరాహార దీక్ష ప్రారంభించబడింది.

ఉస్మానియాఆస్పత్రి పనివారలసంఘ కార్యదర్శిగా శ్రీ డి. ప్రాంక్ పనిచేయడం ప్రారంభించిన నాటినుండి హాస్పిటల్ అధికారులు అతనను అనేకవిధాల బాధించటం మొదలు పెట్టారు. ప్రస్తుతం ఆయన పనిచేస్తున్న ఫొటోగ్రాఫిక్ సెక్షన్ నైతం రేపు 31 నుండి మూసివేయడానికి అధికారులు తలపెట్టారు.

ప్రతి ఆస్పత్రిలోనూ ఈలాంటి ఫొటోగ్రాఫిక్ సెక్షన్ ఉండవలసిన అవకాశం ఎంతగానో వున్నప్పటికీ కేవలం ప్రాంక్‌ను ఉద్యోగంనుండి తొలగించాలనే తలంపుతోనే ఈ పనికి పూనుకొన్నారు.

అధికార్లు ఈ ప్రయత్నాలను విరమించుకొని శ్రీ ప్రాంక్‌ను ఉద్యోగంలో కొనసాగనివ్వాలనీ, ఆయనకురావలసిన ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలని కోరుతూ ఈ నిరాహార దీక్ష ప్రారంభించబడింది.

ఈ నిరాహారదీక్షను బలపరుస్తూ శ్రీ ప్రాంక్‌ను ఉద్యోగంలో కొనసాగించాలని డిమాండుచేస్తూ నేడు నగరంలోని ఆస్పత్రులన్నింటిలో నిరసన సభలు, ప్రదర్శనలు జరిగాయి.

ధరల పెరుగుదల పట్ల తీవ్ర ఆందోళన

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో

న్యూఢిల్లీ, ఆగస్టు 30

ధరలు అంతులేకుండా పెరుగుతున్న తీవ్ర పరిస్థితిపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సభ్యులు నేడిక్కడ తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తూ, పరిస్థితిని అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని అభ్యర్థించారు.

నేడిక్కడ జరిగిన రెండు గంటల కార్యవర్గ సమావేశంలో పలువురు సభ్యులు పరిపాలనా యంత్రాంగంలోని అధిక వ్యయాన్ని తగ్గించివేయవలసిందిగా ప్రధాని శాస్త్రి, ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కోరారు.

ప్రస్తుత ధరలసూచిక కనీసం 40 పాయింట్ల వరకైనా తగ్గించాలని శ్రీ హెచ్. సి. మాథుర్ సూచించారు.

పరిపాలనా యంత్రాంగంలో 5 శాతం మాత్రమే ప్రతి సంవత్సరం వ్యయం పెరుగుతుందని ప్రణాళికాశాఖ అంచనావేయగా, ఈ వ్యయం ప్రతి ఏటా 12 శాతం పెరుగుతున్నదని శ్రీ యస్. యస్. మిశ్రా చెప్పారు. ఈ వ్యయం తగ్గింపుకు తగు సిఫార్సులు చేసేందుకై ఒక కమిషన్‌ను నియమించాలని ఆయన చెప్పారు.

పెట్టుబడి మార్కెట్ పెంపుదలకు చర్యలు గైకొనవలసిందిగా కొందరు సభ్యులు సమావేశంలో కోరారు.

కార్యవర్గ చర్చలను గురించి పత్రికా విలేకరులకు తెలుపుతూ పార్టీ ప్రతినిధి [illegible] పెట్టుబడి మార్కెట్‌కు సంబంధించిన అంశాలనేకాక, నాల్గవ ప్రణాళిక పెట్టుబడి, వ్యవహారం, నీటిపారుదల మొదలైన అంశాలను కూడా చర్చించామని తెల్పారు.

ప్రణాళికలో సమాజాభివృద్ధికి, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించిన మొత్తాలను రద్దు చేయాలని డా. సి. డి. పాండే సూచించారు.

మంచినీటి సరఫరా, గృహ, వైద్య సదుపాయాల విషయాలలో నిర్దిష్ట పథకాలను శ్రీ పి. కర్మార్కర్ సూచించారు.

ప్రభుత్వ ఆహారధాన్య వ్యాపారాన్ని గురించి ప్రభుత్వం పదే పదే చెప్పుతున్నప్పటికీ, రేషనింగ్ అమలుపరచుటకు వీలుగా ప్రైవేటు రంగంలో టోకు వ్యాపారాన్ని తొలగించలేకపోతుందని శ్రీ యస్. యస్. దేశ్‌ముఖ్ విమర్శించారు.

ధరలను అదుపులో పెట్టడంలో ప్రభుత్వం విఫలమైనదని శ్రీ భగవత్‌ఝా ఆజాద్ విమర్శించారు. భూములపై శిస్తును పెంచాలని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడుచేసిన ప్రకటనను ఆయన విమర్శించారు.

పరిపాలనా యంత్రాంగాన్ని పునర్‌వ్యవస్థీకరించవలసిన ఆవశ్యకతను శ్రీ కె. డి. మాలవీయ వివరించారు. వ్యాపార వ్యవహారాలు ప్రస్తుతం ప్రభుత్వ అధీనంలోలేవని ఈ పరిస్థితులలో దేశ ఆర్థికవిధానం ప్రభుత్వ ఆధీనంలో ఎలావుంటుందని ఆయనసూటిగా ప్రశ్నించారు.

వ్యవసాయ నిపుణుల్ని తీసుకరావటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని శ్రీ రఘునాథ్‌సింగ్ విమర్శించారు.

ఆహార ధాన్యాలు, తదితర జీవితావసర ధరలను వెంటనే తగ్గించేందుకు చర్యలు గైకొనాలని ఆయన డిమాండ్ చేశారు.

అధిక ధరల వ్యతిరేక ఉద్యమంవంటి ఉద్యమాలను కాంగ్రెస్ సంస్థ నడపాలని శ్రీ హెచ్. సి. హెడా సూచించారు.

కిరసనాయిలుమీద సుంకాన్ని తగ్గించాలని శ్రీ విభూతి మిశ్రా కోరారు.

బంజరు భూములకు నీటి సరఫరాగావించి, ఉత్పత్తిని పెంచాలని శ్రీ ఎ. పి. శర్మ చెప్పారు.

పాక్‌ను బలపర్చుతున్న అగ్రరాజ్యాల బాధ్యత

శ్రీ కృష్ణమీనన్ వివరణ

అల్హాబాద్, ఆగస్టు 30

పాకిస్థాన్‌ను బలపర్చుతున్న అగ్రరాజ్యాలు కాశ్మీరులో పాక్ దురాక్రమణను అరికట్టడం ముఖ్యం. భారత - పాక్ దేశాల మధ్య యుద్ధం రాకుండా నివారించడానికి మార్గమదే అని మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ ప్రకటించారు.

కాశ్మీర్‌లో ఆక్రమణ ప్రవేశదారులను పూర్తిగా తుడిచిపెట్టివేయాలని ఆయన వక్కాణించారు. ఐరాస పరిశీలక బృందం అధిపతి జనరల్ నిమ్మో నివేదికను వెంటనే ప్రచురించాలని ఆయన డిమాండ్ చేశారు.

శ్రీ మీనన్ పాట్నా వెళుతూ, ఇక్కడి విమానాశ్రయంలో కాసేపు విలేకరులతో ముచ్చటించారు.

అణ్వస్త్ర వ్యాప్తికి పశ్చిమదేశాల పన్నాగం

నిరాయుధీకరణ మహాసభలో సోవియట్ ప్రతినిధి విమర్శ

జెనీవా, ఆగస్టు 31

పశ్చిమ జర్మనీకి అణ్వాయుధాలను కట్టబెట్టేవిధంగా ఒప్పందం చేసుకొనడంద్వారా అణ్వస్త్ర వ్యాప్తికి పశ్చిమదేశాలు సాగిస్తున్న కుట్రలను నేడిక్కడనిరాయుధీకరణమహాసభలో సోవియట్‌ను తీవ్రంగా విమర్శించింది.

17 రాజ్యాల నిరాయుధీకరణ మహాసభలో సోవియట్ ప్రతినిధి జరాప్కిన్ ప్రసంగిస్తూ పై విధంగా విమర్శించారు.

ఈ మహాసభలో ప్రవేశపెట్టబడిన అణ్వస్త్ర వ్యాప్తి నిరోధంపై అమెరికా ముసాయిదా తీర్మానంపై సోవియట్ ప్రతినిధి నేడు ప్రథమ పర్యాయం అధికార ప్రకటన చేశారు.

అణ్వస్త్ర వ్యాప్తినిరోధానికి పాక్ పశ్చిమ దేశాల మధ్య ఒప్పందానికి సాధారణ ప్రాతిపదికేదీ ఇంతవరకూ గోచరించలేదని జరాప్కిన్ విమర్శించారు.

ద. వియత్నాంకు మరో అమెరికా నిపుణుని దిగుమతి

సైగాన్, ఆగస్టు 30

వియత్నాం రంగానికి నిన్న మేజర్ జనరల్ ఎడ్వర్డ్ లాన్స్‌డేల్ అనే మరో అమెరికా యుద్ధతంత్ర నిపుణుడు దిగుమతి చేయబడ్డాడు.

తిరుగుబాటును అణచడంలో నైతిక చర్యలతోపాటు వారిని భయభ్రాంతుల్ని చేయడంకూడా అవసరమని సిద్ధాంతీకరించిన ప్రముఖుడీయన.

ఈయన సైగాన్‌లోని అమెరికా రాయబారి కాబట్ లాడ్జికి ప్రత్యేక సహాయకుడుగా వుంటాడట.

యూథాంట్ కృషిపట్ల అమెరికా ఆసక్తి

వాషింగ్టన్, ఆగస్టు 30

వియత్నాం సమస్యపై శాంతి సమాలోచనలకు తాము సర్వదా సిద్ధంగానే వున్నామని అమెరికా ప్రభుత్వ వర్గాలు చెప్పుకుంటున్నాయి.

జెనీవా సభలో పాల్గొన్న వివిధ దేశాలతో ఐరాస ప్రధానకార్యదర్శి జరుపుతున్నసంప్రదింపులను మా ప్రభుత్వం ఎంతో ఆసక్తితో గమనిస్తూవుంది, అని వారు అంటున్నారు.

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు జరుపుతున్న మాస్కో యాత్ర విషయంలో కూడా అమెరికా ప్రభుత్వం చాలా ఆసక్తి చూపుతూవుందట.

కృష్ణాజిల్లా పెదవోగిరాలలో పశుగణాభివృద్ధి ఉపకేంద్రమును, డాక్టరు శ్రీ మహమ్మద్ మూసా (ప్రాంతీయ పశుశాఖాభివృద్ధి కేంద్రాధికారి)గారిచే ఆగస్టు 28 న ప్రారంభింపబడింది.

బొంబాయిలో టాక్సీల అదృశ్యం

బొంబాయి, ఆగస్టు 31

నేటి ఉదయం బొంబాయి పట్టణంలో రోడ్ల నుండి టాక్సీలన్నీ క్రమేణా అదృశ్యమయ్యాయి. రెండు రోజుల తర్వాత ఆఫీసులు తిరిగి తెరువబడిన నేడు సరిగ్గా రద్దీ సమయంలో టాక్సీ ఒకటి కూడా దొరక్కుండా పోయింది.

టాక్సీలు సమ్మెచేయడంలేదనీ, స్థానిక ట్రాన్స్‌పోర్టుఆఫీసు ఎదుట బొంబాయి మునిసిపల్ కార్పొరేషను ఆఫీసు ఎదుట, సచివాలయంముందు తమ కోర్కెలను తెలియపరచుకొనుటకు, ఛార్జీలను పెంచాలని కోరడానికి ప్రదర్శనలో పాల్గొనుటకువెళ్లామని టాక్సీమెన్ యూనియన్ ప్రతినిధి తెలియజేశారు.

సుచేతా మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన

లక్నో, ఆగస్టు 31

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రతిపక్ష నాయకుడు మాధవప్రసాద్ త్రిపాఠీ సుచేతకృపలానీమంత్రివర్గంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం చర్చకు ఆమోదించబడింది. 112 మంది ప్రతిపక్ష సభ్యులీ తీర్మానాన్ని బలపరచారు. ఇది సెప్టెంబర్ 7వ తేదీన చర్చింపబడుతుంది.

దేశం సంక్షోభంలో మునిగియున్నకాలంలో పాలకపక్ష పార్టీ ముఠా కొట్లాటల్లో సతమతమౌతున్నదని శ్రీ త్రిపాఠీ ఈ తీర్మానాన్ని చర్చకు ఆమోదించాలని కోరుతూ మంత్రివర్గాన్ని విమర్శించారు. ప్రభుత్వం ఆహార సమస్యను చక్కబెట్టి ధరలను అరికట్టలేక పోయిందని రాష్ట్రంలో శాంతిని నెలకొల్పలేక పోయిందని విమర్శించారు.

ఢిల్లీ ఆంధ్రసంఘ భవనానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్థలదానం

న్యూఢిల్లీ ఆగస్టు 30

ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గెస్ట్‌హౌస్‌లో 2500 చదరపు గజాలను ఆంధ్రా అసోసియేషన్ కోసం మంజూరు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది.

ఈ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ డి యస్. రాజు, వినాయకచవితి రోజున ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ భవనంలో ఆడిటోరియంకూడా వుంటుంది.

తిరుపతి యాత్రికులకు హెచ్చరిక

చిత్తూరు, ఆగస్టు 31

తిరుపతిలో సెప్టెంబరు 26 నుండి అక్టోబరు 5వ తేదీవరకు జరిగే ఉత్సవాలకు వచ్చే యాత్రికులు కలరా ఇంజక్షనులను తమ ప్రాంతాలలోనే తీసుకొని బయలుదేరాలని చిత్తూరుజిల్లా ఆరోగ్యశాఖాధికారి తెలియజేస్తున్నారు.

ఆహార పంపకంలో జరిగే లోపాలు

కలెక్టర్ వద్దకు గుత్తి ప్రజల రాయబారం

గుత్తి ఆగస్టు 31

అనంతపురం జిల్లా కలెక్టర్ ఆగస్టు 24, 25 తేదీల్లో గుత్తిలో క్యాంపుచేసినసందర్భముగా తాలూకాకమ్యూనిస్టు సమితిసభ్యులు శ్రీ వై. వెంకటప్ప, శ్రీ వి. యస్. పాండురంగస్వామి శ్రీ బి. మహమ్మద్ శ్రీ ఇబ్రహీముగార్ల నాయకత్వాన గుత్తిప్రజలతో ఒక రాయబారం వెళ్ళింది.

పట్టణములో ఆహార ధాన్యాల పంపిణీలో జరుగుచున్న లోపాలను గురించి, బియ్యము గోదుములకోటా సక్రమముగా ప్రజలకు అందడంలేదనీ, ఈ విషయములో తాలూకా అధికారులకు ఎన్నిసార్లు తెలిపినా తగుచర్య తీసుకోవడములేదనీ వారు తెలియజేశారు.

ప్రభుత్వము పంపిణీ చేసిన బియ్యము, గోధుములు బ్లాకుమార్కెట్టులో కిలో బియ్యం రూపాయి 20 పైసలు, కిలో గోధుములు ఒక రూపాయికి అమ్ముచున్నారనీ, ఈ తాలూకాలో ముఖ్యముగా పండే జొన్నలు, కొర్రలు బొత్తిగా మార్కెట్టులో దొరకడములేదనీ కిరసనాయిల్ సూనెసీసా యాభై పైసలకు అమ్ముచున్నారనీ తగు చర్య తీసుకొని వీటి పంపిణీ క్రమముగా జరుగులాగున చూడాలని వారు కోరారు.

గుత్తిలో సుమారు వెయ్యిబస్తాల బియ్యపు నూక వ్యాపారులవద్ద ఉన్నది. ఆ నూకలు విడుదలచేయమని కలెక్టర్‌గూడా చెప్పినారు.

ఆగస్టు 26న శ్రీ వై. వెంకటప్ప, శ్రీ బి. మహమ్మద్ ఇబ్రహీంగార్లు గుత్తి తహశీల్దారును చూచి ఈ నూకను విడుదల చేయమని కోరారు. (వి. ఎ.

పాక్ - అమెరికా సంబంధాలలో విషమఘట్టం

'న్యూయార్క్ టైమ్స్' కథనం

న్యూఢిల్లీ, ఆగస్టు 30

పాకిస్థాన్, అమెరికా దేశాల మధ్య సంబంధాలు విషమ ఘట్టంలో పడినట్లు 'న్యూయార్క్‌టైమ్స్' వాషింగ్టన్ విలేకరి తెలుపుతున్నారు.

పాకిస్థాన్‌లోకి 400 కోట్ల డాలర్ల సైనిక ఆర్థిక సహాయాన్ని అమెరికా కుమ్మరించిన అనంతరం, పాకిస్థాన్ త్వరత్వరగా పశ్చిమ రాజ్యాలకు దూరంకావడానికి ప్రయత్నిస్తున్నట్లు అమెరికా అధికారులు గమనిస్తున్నారు.

అయూబ్‌ఖాన్, జాన్సన్‌లమధ్య ముఖాముఖీ, నిర్మొహమాటంగా చర్చలు సాగితే తప్ప, ఈ రెండు దేశాలమధ్య సంబంధాలు బాగుపడే అవకాశంలేదని ఆ విలేకరి వివరిస్తున్నాడు.

బోనకల్లు స్టేషను మాస్టరు శ్రీ జి. శేషగిరి రావుగారు రిటైరు అవుచున్న సందర్భమును పురస్కరించుకొని మిత్రమండలి వారు శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు అధ్యక్షతను సన్మానసభ జరిపారు.

ఆకాశవాణిలో చర్చిల్ ప్రశంసపట్ల భూపేష్ నిరసన

న్యూఢిల్లీ ఆగస్టు 31

శ్రీ॥ శే॥ విన్‌స్టన్ చర్చిల్‌కు శ్రద్ధాంజలి సమర్పిస్తూఆయనపై ఆకాశవాణి ప్రసారం చేసిన తీరుకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్ గుప్త నేడు రాజ్యసభలో నిరసన తెలిపారు.

విన్‌స్టన్ చర్చిల్ భారతీయ వ్యతిరేకన్న విషయం సర్వవిదితం. అలాంటప్పుడు ఆయన ప్రపంచాన్ని విముక్తిచేసినటు భారతదేశానికి సహాయపడినటు ప్రశంసించవలసిన అవసరమేమి వచ్చిందో" అని ఆయన ప్రశ్నించారు.

దానికి సమాచార శాఖా మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ సమాధాన మిస్తూ, ప్రసారం చేసిన రాత ప్రతిని తాను చూశానని ఈ వ్యాసం ప్రచారం చేయడం 'మన నిష్పక్షపాత వైఖరిని' తెలుపుతుందని అన్నారు.

చర్చిల్ స్మృతి ప్రపంచ వ్యాపితంగా ఆసక్తి కలిగించిన మహత్తర విషయం ఆయన ఖననానికి భారతీయ ప్రతినిధితోసహా అన్ని ప్రధాన దేశాల ప్రతినిధులు హాజరు కావడమే నిదర్శనమని అన్నారు.

శ్రీ ఎ. పి. జైన్: మాస్కో రేడియోతో సహా అన్ని రేడియో కేంద్రాలు చర్చిల్‌కు శ్రద్ధాంజలి సమర్పించలేదా? ఈ సందర్భంలో భారత ఆకాశవాణి చూపించిన నిష్పక్షపాత వైఖరివల్ల మన ఆకాశవాణి ప్రతిష్ఠ పెరిగిందా?

శ్రీమతి గాంధీ: అవును.

శ్రీ భూపేష్ గుప్త: ఇది ఏకపాత్రం విషయ పాత్రానికి సంబంధించిన సమస్యకాదు వానికి సంబంధించింది. భారతదేశం ఎడ్ల చర్చిల్ అనుసరించిన ప్రత్యేక వైఖరిని వలస దేశాల ప్రజానీకంపట్ల అనుసరించిన [illegible] దీనిలో ఎందుకు ప్రస్తావించలేదు. బ్రిటిష్ రాజరిక పోరాటంలో ఈ ప్రచారం వాస్తవంగా అతిశయోక్తులతో కూడుకున్నది గాను వుండవలసి ఎందుకు వచ్చింది.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు:

రేడియో ఆర్టిస్టులకు ప్రావిడెంట్ ఫండ్ పథకం

న్యూఢిల్లీ ఆగస్టు 30

1964 అక్టోబరు 1 కి పూర్వం పనికి ఆలిండియా రేడియో ఆర్టిస్టులకు గ్రాట్యుటీని ఇవ్వడంచేత ఆ నాటినుండి మాత్రం ప్రావిడెంటుఫండుపథకాన్ని అమలు జరపాలని ఆదేశిస్తూ వార్తా సమాచారశాఖ ఆదేశాలను ఇచ్చింది.

శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ, హేమ్ బారువాల ప్రశ్నలకు సమాధానంగా నేడు లోక్‌సభలో సమాచార మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఈ సమాధానాన్ని వ్రాతమూలకంగా తెలిపారు.

దివాకర్ కమిటీ

చిన్న వార్తాపత్రికలమీద ఒక నివేదిక నివ్వవలసిందిగా గత అక్టోబరులో కేంద్ర ప్రభుత్వంచేత నియమించబడిన దివాకర్ కమిటీ తమ గడువును పొడిగించవలసిందిగా కోరినట్లు నేడు లోక్ సభలో సమాచార మంత్రి శ్రీమతి గాంధీ చెప్పారు.

కొన్ని వార్తాపత్రికలు బ్లాక్ మార్కెట్టులో న్యూస్‌ప్రింట్ కొంటున్నట్లు చెపుతూ శ్రీమతి తారకేశ్వరి సిన్హా, భాగవత్‌ఝా ఆజాద్‌గార్లు ఆ పత్రికలపై ప్రభుత్వం ఏ చర్య తీసుకొనబోతున్నదని అడిగారు. శ్రీమతి గాంధీ: రుజువు దొరికితే చర్యలు తీసుకోగలమని జవాబిచ్చారు.

సరిహద్దులలో చైనా ప్రచారం

మనవద్ద శక్తివంతములయిన రేడియో ట్రాన్స్‌మిటర్లు లేకపోయినా వున్నవానితోనే సరిహద్దులలో చైనా ప్రచారాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ హేమ బారువా ప్రశ్నకు సమాధానం చెప్పారు.

సరిహద్దులలో కొత్త ప్రచార కేంద్రాలను ఆరంభించి, ట్రాన్స్‌మిటర్లను నెలకొల్పినట్లు తెలిపారు.

జలంధర్‌లోని రేడియో స్టేషన్‌ను పంజాబీ స్టేషనుగా మార్చేటందుకు ఆలోచన జరుగుతున్నదన్నారు.

ధాన్యం లెవీ

అధిక ధరల ఆశతో పంటను పెద్దరైతులు దిగబడి వుంచకుండా ఎకరాలవారీగా ధాన్యం లెవీ విధించడానికై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ డి ఆర్. చావన్ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

పంటలకాలం దాటిక కొన్ని ధాన్యాలమీద ప్రభుత్వం గరిష్ఠ ధరలను నిర్ణయించి, హెచ్చుధరల ఆశతో నిలవచేసే ఆశను విఘ్నపరచవలసిందని ఆయన అన్నారు. నిలవలు చేయకుండా ఇంచుమించు అన్ని రాష్ట్రాలూ ఆహార ధాన్యాలు ఎవరివద్ద ఎంతెంత వున్నదీ ప్రకటించాలని ఆదేశించినటు ఆయన అన్నారు. కంట్రోలు ధరలకు నిలవలను స్వాధీన పరచుకొనేటందుకు ప్రభుత్వానికి [illegible] సాధికారాలున్నాయన్నారు.

నాజర్ ప్రభుత్వంపై కుట్ర అణచివేత

ముస్లింబ్రదర్ హుడ్ సంస్థ సభ్యుల అరెస్టు

కైరో, ఆగస్టు 30

ప్రభుత్వాన్ని కూలదోసేటందుకు జరిపిన ఒక కుట్ర బైటపడటంతో ఐక్య అరబ్ రిపబ్లిక్ అధికారులు ముస్లిం బ్రదర్ హుడ్ అనే ఒక ముస్లిం మతసంస్థ సభ్యులు చాలామందిని అరెస్టు చేశారు.

రాజధానికి పదిమైళ్ళ దూరంలో శనివారం నాడు సాయుధ పోలీసులకూ, సంస్థ సభ్యులకూ ఒక సంఘటన జరిగింది. నిషేధించబడిన బ్రదర్ హుడ్ సంస్థ సభ్యులొకరిని అరెస్టు చేసేటందుకు పోలీసులు వెళ్ళగా యీ ఘర్షణ జరిగింది. గ్రామంలో కర్ఫ్యూ విధించారు.

కలకత్తాలో ఆదివారం షాపుల మూసివేత

కలకత్తా, ఆగస్టు 30

1965 సెప్టెంబరు 1 నుండి కలకత్తా పట్టణంలోని అన్నిషాపులు ప్రతి ఆదివారం మూసివేయబడతాయని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడొక ప్రకటనలో తెలియజేసింది.

ఆహారధాన్యాల షాపులతో సహా ఏడు రకాల అత్యవసర సరుకులు అమ్మేషాపులు మినహా, అన్నిషాపులపై ప్రకటనక్రిందికి వస్తాయి. మినహాయించబడిన షాపులకు వారంలో ఏదో ఒక రోజున సెలవు ప్రకటిస్తారు.

పాక్ అధీన రేడియో కేంద్రం తరలింపు

జమ్మూ ఆగస్టు 30

భారత్‌పై దుష్ప్రచారం సాగించేందుకు పాక్ దురాక్రమణదారులు, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో నెలకొల్పిన 'కాశ్మీర్ వాణి' అనే రేడియో స్థావరాన్ని భద్రతకోసం పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోపలిప్రాంతంలోనికి తరలించినటు తెలుస్తూంది.

నిన్న వార్తా ప్రసారం జరుగుతున్న సమయంలో కాల్పులధ్వనులు కూడా వినపడినటు ఆ వార్తలను విన్న కొందరు అంటున్నారు.

కొత్తరెండు రూపాయల నోట్లు

బొంబాయి ఆగస్టు 30

కొత్త రెండురూపాయల నోట్లను చలామణిలో పెడుతున్నటు రిజర్వుబ్యాంకు నేడొక ప్రకటనలో తెలియజేసింది.

పొన్నూరులో శ్రీ నార్ల సన్మానం ఏర్పాట్లు

పొన్నూరు, ఆగస్టు 31

రాజ్యసభ సభ్యులు "ఆంధ్ర జ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతను సెప్టెంబరు 20 తేదీన ఇక్కడ జరుగనున్న సన్మానం సందర్భంలో శ్రీ నార్ల అభినందన సంపుటిని ప్రచురించవలెనని ఆహ్వాన సంఘ సభ్యుల సమావేశంలో నిర్ణయించారు. ఇందుకు ఒక ఉపసంఘాన్ని నియమించారు.

సమావేశానికి ఆహ్వాన సంఘ అధ్యక్షులు జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఈ సన్మానంలో తగురీతిన సత్కరించడానికి, కృష్ణాజిల్లా స్థాయిలో ఒక 'పర్స్'ను బహూకరించడానికి కూడ తీర్మానించారు.

అభినందన సంపుటంలో ప్రచురణార్థం రచయితలు తమ రచనలను "అడుసుమిల్లి పూర్ణచంద్రరావు ఎడిటర్, నార్ల సన్మాన సంపుటి, మొగల్‌రాజపురం, విజయవాడ-2" చిరునామాకు వారంరోజులలోగా పంపవచ్చు.

అండమాన్‌ల రక్షణ

అండమాన్, నికోబార్ దీవుల రక్షణలను దృఢతరం చేటందుకు చర్యలు తీసుకొన్నామని రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్ సభలో చెప్పారు.

ఆ దీవులను త్వరితంగా అభివృద్ధి చేసేటందుకు కూడా ప్రయత్నాలు త్వరితంగా జరుగుతున్నాయని శ్రీ చావన్ అన్నారు.

కోఆపరేటివ్ సొసైటీల అప్పులు

సహకార సొసైటీలు గతంలో ఇచ్చిన అప్పులుతీర్చని రైతులకుసొసైటీలు పంటలపై అప్పులు యివ్వరాదన్న ప్రభుత్వ నిర్ణయానికి నేడు రాజ్యసభలో పెక్కుమంది సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

4వ ప్రణాళికలో 3 వేలకోట్ల అదనపు పన్నులు

న్యూఢిల్లీ, ఆగస్టు 31

నాల్గవ ప్రణాళిక వనరుల సేకరణ నిమిత్తం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా మరో రు 3 వేల కోట్ల మేరకు పన్నులు వేయనున్నట్లు భావించబడుతున్నది.

నాల్గవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి వ్యయం రు 2 500 కోట్లు వుంటుందని జాతీయాభివృద్ధి మండలి ధృవీకరించగలదని భావించబడుచున్నది.

జాతీయాభివృద్ధి మండలి సమావేశం సెప్టెంబర్ 5, 6 తేదీలలో ఢిల్లీలో జరుగుతుంది.

ప్రధానంగా అదనపు వనరుల సమీకరణ గురించి ఈ సమావేశంలోచర్చజరుగుతుంది.

నాల్గవ ప్రణాళిక పరిమాణం విషయంలో వనరుల సేకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పన్నుల రూపంలో రు 3 వేల కోట్లు ఇతర పద్ధతుల్లో రు 650 కోట్లు సేకరిస్తాయి.

జాతీయాభివృద్ధి మండలి చర్చ ప్రారంభం కాకముందు రాష్ట్రాలముఖ్యమంత్రులుఆదివారంనాడు ప్రధాన మంత్రితో ఇష్టాగోష్ఠి సమావేశం జరుపుతారు. వివిధ రంగాలలో కేటాయింపులు, వాటి అభివృద్ధిని గురించి ప్రణాళికాసంఘం ఈ సమావేశంలో వివరమైన నివేదిక ప్రవేశ పెడుతుంది.

ఈ ప్రతిపాదనలను జాతీయాభివృద్ధి మండలి ఆమోదించిన అనంతరం నాల్గవ ప్రణాళికా ముసాయిదా కార్యక్రమాన్ని చేపడతారు.

వి. డి. సావర్కార్ అస్వస్థత

బొంబాయి, ఆగస్టు 31

గత పదిహేను రోజులుగా అస్వస్థులుగావున్న శ్రీ వి. డి. సావర్కార్ పరిస్థితిలో ఎలాంటి మార్పులేదు.

ఆయన రోజుకు రెండు మూడుసార్లు టీ మాత్రమే తీసుకుంటున్నారు.

శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి

(3 వ పేజీ తరువాయి)

ఇప్పటికే మంజూరు చేశామని. ఈ సంవత్సరం స్కూల్సు మేంటెనెన్సు పద్దుక్రింద రు. 75,000 కేటాయించామనీ అవసరమయితే ఇంకా కేటాయించగలమనీ వీటిని ఉపయోగించుకోవటం మీ కర్తవ్యమన్నారు. గతంలో జిల్లా పరిషత్తు మంజూరుచేసిన రూముల నిర్మాణం ఇంతవరకూ జరగనందుకు ఎత్తిచూపారు. హైస్కూలు హెడ్మాస్టరు తదితరులు స్కూలు అభివృద్ధికి చేసిన సూచనలను నోట్చేసుకొని వాటిని పూర్తిచేయుటకు చేయగలిగినంతా వెంటనే చేయుటకు కృషి చేస్తామన్నారు.

తదనంతరం తేనేటి విందుతో ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది.

రాత్రికి బహుమానాల ప్రదానంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడ జరిగినవి.

సభలు - సమావేశాలు

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సర్వసభ్య సమావేశము 5-9-65 ఉదయం 9 గంటలకు హనుమంతరాయ గ్రంథాలయంలో జరుగుతుంది. ప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై జాతీయసమితి నిర్ణయాలను వివరించుతారు.

వ్యవసాయవస్తు ధరలు

విజయవాడ, సెప్టెంబరు 1

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 31-8-65 నాడు అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు కేజ 220½ పౌనులు)

ధాన్యం

		75 కి	100 కి
సంబిష్టు	విజయవాడ రు.	34 50	46 00
"	కాకినాడ	34 50	46 00
"	చిత్తూరు	—	—
అక్కుళ్లు:	విజయవాడ	29 25	39 00
"	తాడేపల్లిగూడెం	—	—
"	కాకినాడ	29 25	39 00
"	ఆముదాలవలస	29 25	39 00
సన్నకృష్ణకాటుకలు			
	తాడేపల్లిగూడెం	—	—
సన్నాలు:	ఆముదాలవలస	31 50	42 00
మొలకొలుకులు:	నెల్లూరు	34 50	46 00

మిల్లు బియ్యం - 100 కి

సంబిష్టు:	విజయవాడ	రు. 74 08
"	కాకినాడ	74 08
అక్కుళ్లు:	విజయవాడ	63 00
"	తాడేపల్లిగూడెం	—
"	కాకినాడ	63 00
"	ఆముదాలవలస	63 00
సన్నకృష్ణ కాటుకలు		
"	తాడేపల్లిగూడెం	—
సంబిష్టు:	చిత్తూరు	—
సన్నాలు:	ఆముదాలవలస	67 76
మొలకొలుకులు:	నెల్లూరు	74 08

వేరుశనగ

కాయలు	విజయవాడ	100 00
"	నంద్యాల	112 50
"	ఆదోని	115 00
"	విజయనగరం	100 00
పప్పు	విజయవాడ	143 75
"	నంద్యాల	147 92
"	ఆదోని	150 00
"	విజయనగరం	80 66
నూనె	విజయవాడ	311 30
"	నంద్యాల	295 00
"	ఆదోని	312 00
"	విజయనగరం	297 77

అపరాలు

కందులు	విజయవాడ	రు. 79 00
"	గుంటూరు	—
"	ఆముదాలవలస	—
మినుములు	విజయవాడ	64 00
	గుంటూరు	—
	ఆముదాలవలస	70 00
	" కొత్తవి	75 00
పెసలు	విజయవాడ	79 18
"	గుంటూరు	—
"	ఆముదాలవలస	91 18
శనగలు	విజయవాడ	141 20

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	—
నంద్యాల	పచ్చవి	65 00

బెల్లం

హిందూపురం	మొదటిరకం	—
"	మూడవరకం	—
చిత్తూరు	మొదటిరకం	—
"	మూడవరకం	39 50

జీడిపప్పు

వేటపాలెం	అమెరికన్‌రకం	681 81
"	దేశవాళీ	633 34
"	బద్దలు	563 64
"	ముక్కలు	409 00

మిర్చి

జి. 2. ఒకటవ రకం గుంటూరు	—
జి. రెండు 2వ రకం "	—
జి. 2. దర్జి రకం	—

నెయ్యి

	పల్నాడు	దేశవాళీ
గుంటూరులో	—	—

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ.	345 00	375 00
రాజమండ్రి	250 00	350 00
పాలకొల్లు:	240 00	340 00

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	రు. —
"	కాన్పూరు	—
"	దుంపలు	—
కడపలో	కొమ్ములు	—
"	దుంపలు	—

మిగులు రాష్ట్రమైన మణిపూర్‌లో ఆహారం కొరత దేనికి?

జవాబు చెప్పలేని ఆహారమంత్రి

అవాకులు చవాకులు

న్యూఢిల్లీ, ఆగస్టు 31

"ఆహార సమస్యను రాజకీయ సమస్యగా మార్చడం ఈ రోజుల్లో ఒక ఫ్యాషనయి పోయింది" అంటూ ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోక్ సభలో అన్నపుడు ప్రతిపక్ష సభ్యులు తీవ్ర అసమ్మతిని తెలియజేశారు.

మంత్రి ఇలాంటి ఆరోపణలను పదేపదే చేస్తున్నప్పుడల్లా సభ్యులతో ఘర్షణపడుతూ వచ్చారు. "దేశం రెండురకాల వారినుండి రక్షింపబడాలి. ఆహారం కొరతగా ఉన్నపుడు దానినుండి లాభం పొందే సమాజ వ్యతిరేక శక్తులొకరు. ఆహార సమస్యను రాజకీయ సమస్యగా మార్చేవారు మరికొందరు. ఈ రెండురకాల ప్రజలనుండి దేశాన్ని కాపాడాలి" అని సుబ్రహ్మణ్యం అన్నారు.

ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. యన్. ద్వివేదీ, మంత్రికి "మతి తప్పింది" అన్నారు. శ్రీమతి రేణూ చక్రవర్తి (కమ్యూనిస్టు) "అలాంటి రెచ్చగొట్టే భాషను మంత్రి ఉపయోగించరాదు" అని అన్నారు.

మణిపూర్‌లో ఆహారకొరత, ఇటీవల అక్కడి కాల్పులపై తెచ్చిన అభిశంసన తీర్మానంపై వారు మాట్లాడుతున్నారు. కాని ఈ అభిశంసనతీర్మానాన్ని స్పీకర్ అనుమతించలేదు.

పోలీసు కాల్పుల గురించి, అందుకు సంబంధించిన వార్తల గురించి న్యాయవిచారణ జరపాలనే డిమాండ్‌ను హోంమంత్రి నందా తిరస్కరించారు. ఉన్నతాధికారి విచారణ మాత్రం జరుగుతుందని శ్రీ నందా అన్నారు.

"మణిపూర్‌లోని ప్రజలు ఆహారసమస్యను రాజకీయ సమస్య చేశారనీ, మణిపూర్ ప్రజలు ఇతరులలా యాత్రలు మొదలైనవి జరపడం ద్వారా ఆహార సమస్య పరిష్కరింపబడదని గ్రహించాలి' అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

మంత్రి అలా రెచ్చగొట్టే భాషను ఉపయోగించకుండా మాదాలని స్పీకర్‌ను శ్రీమతి రేణూచక్రవర్తి (కమ్యూనిస్టు) కోరింది. ఇది వరకే చాలా రెచ్చగొట్టారని ఆమె కోపంతో అన్నది. 'మణిపూర్‌లో బియ్యం దొరకడం లేదు. అదే రెచ్చగొట్టబడటానికి కావలసినంత ఆస్కారం. మంత్రి ఆ విధంగా మాటాడవలసిందికాదు." అని రేణూచక్రవర్తి అన్నారు.

మణిపూర్‌లో యాత్రలు జరిపింది రాజకీయ వేత్తలుకాదని అన్నారుగాని ప్రజలని ప్రతిపక్ష సభ్యులన్నారు. చీఫ్ కమిషనర్ ఇంటికి యాత్రకు బయలుదేరిన వారిపై పోలీసులు కాల్చారని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

దీనికి ఆహారమంత్రి బాధ్యుడు కాదని అన్నారు. ప్రభుత్వం తమ బాధ్యతలను పూర్తిగా గుర్తెరిగి వున్నదనీ వాటిని నెరవేర్చుతామని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. మణిపూర్ లాంటి సరిహద్దు రాష్ట్రంలో ఆహార సమస్యను రాజకీయ అవకాశంగా ఉపయోగించరాదని అన్నారు. మణిపూర్ అదనపు ఆహార ధాన్యాలుగల రాష్ట్రం కొబట్టి మామూలుగా దానికి కేంద్రం సప్లయిచేసే సమస్య లేదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

మేలో చీఫ్ కమిషనర్ 4,500 టన్నుల ఆహారం సప్లయికావాలని కోరారనీ, ఆగస్టు నాటికి కేంద్రం 1720 టన్నులు పంపిందనీ, మరో 1700 టన్నులు కేటాయించబడినవనీ అన్నారు. అందుచే కేంద్రం విఫలమైనదనడం సత్యంకాదని అన్నారు. మిగులు రాష్ట్రమైనా కూడా మణిపూర్‌కు సప్లయిచేశామని అన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీసభ్యుడు శ్రీ హేమబారువా మాటాడుతూ మణిపూర్ ప్రజా కన్వెన్షన్ నుండి తనకొక టెలిగ్రాం వచ్చిందనిచెప్పారు. అందులో "కరువు పరిస్థితులున్నాయి. బియ్యం సప్లయి నిలిపివేశారు. విమానాలద్వారా బియ్యం పంపండి" అని వుంది. మణిపూర్ మిగులు రాష్ట్రం అని అంగీకరించినా ఆ రాష్ట్రానికి బియ్యం సప్లయి చేయుటంలో కేంద్రం విఫలమైందని శ్రీ బారువా అన్నారు

శ్రీమతి రేణూ చక్రవర్తి ఇలా అన్నారు: మణిపూర్ కేంద్ర పాలిత ప్రదేశం. అందుచే కేంద్రానికి ప్రత్యేక బాధ్యత ఉంది. మణిపూర్‌లో కరువు పరిస్థితులు లేకుండా ఉండేందుకు ఏమి చర్యలు ప్రభుత్వం తీసుకొన్నదో తెలియ చేయాలి. బియ్యం పంపడంలో ఎందుకు ఆలస్యమైంది?" అని ఆమె ప్రశ్నించింది.

చీఫ్ కమిషనర్ భవనానికి యాత్ర జరిగి. పోలీసులు కాల్పులు జరిపినపుడు మణిపూర్‌లో బియ్యం పరిస్థితి ఎలా ఉంది అని హోమీమోదీ, మరికొందరు ప్రతిపక్ష సభ్యులూ అడిగారు.

కాని మంత్రి నిరుత్తరులయ్యారు. అలాంటి ప్రశ్నకు సమాధానమివ్వలేని మంత్రి ఇతరులను నిందించడం పనికిరాదని సభ్యులన్నారు. "మంత్రిని స్పీకర్ రక్షిస్తున్నారు" అని యస్. యం. బెనర్జీ (స్వతంత్రుడు)అన్నపుడు స్పీకర్ అభ్యంతరం తెలియచేశారు.

ఇలాంటి తీవ్ర పరిస్థితులలో ఇదేదో రాజకీయ సమస్యలాగా మంత్రి సమాధాన మిస్తున్నందుకు తాను చింతిస్తున్నానని శ్రీ ద్వివేదీ అన్నారు. ఈ చర్చలో ఆహారమంత్రి వైఫల్యం బయట పడింది అన్నారు. మిగులు రాష్ట్రమైన మణిపూర్ అలాంటి సహాయం కావాలని ఎందుకు కోరిందో మంత్రి వివరించలేదని శ్రీ ద్వివేదీ అన్నారు.

తర్వాత మంత్రి ప్రతిపక్షం వారిపైన, ఆహార సమస్యను రాజకీయంగా ఉపయోగించుకొంటున్నారనే ఆరోపణ చేయడం, దానికి తీవ్ర అసమ్మతిని ప్రతిపక్షాలు తెల్పడం జరిగింది.

మణిపూర్‌లో కాల్పులను ఆత్మరక్షణ కోసం చేసుకొన్నామని శ్రీ నందా అంతకు ముందు చెప్పారు.

కొందరు స్థానిక నాయకులు ఆందోళనా కారులు మణిపూర్ ప్రజలను రెచ్చగొట్టారన్నారు. కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి. శాసన సభ్యులను డిస్మిస్ చేశామని నందా అన్నారు. వాయిదా తీర్మానానికి అనుమతి ఇవ్వబడ లేదు

మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో హర్తాళ్, ప్రదర్శనలు

ఇంఫాల్, ఆగస్టు 30

గత శుక్రవారం ఇంఫాల్ పట్టణంలో ఆహార ప్రదర్శనలు జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని, ప్రదర్శకుల విజ్ఞప్తిపై పట్టణంలోని యావత్తు షాపులు, మార్కెట్లు సినిమా థియేటర్లు హర్తాళ్ జరిపాయి

విద్యార్థి నాయకులను విడుదల చెయ్యాలనీ, గత శుక్రవారం జరిగిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలనీ. రేషను కార్డులను బట్టి బియ్యం సప్లయి చేయాలనీ నినాదాలు యిస్తూ ఉదయం సుమారు 1000 మంది విద్యార్థులు ఊరేగింపు జరిపారు

రాజస్థాన్‌లో అన్నార్తుల ఆందోళన

పోలీసుల లాఠీచార్జి

ధోల్‌పూర్ ఆగస్టు 30

రాజస్థాన్‌లోని ధోల్‌పూర్‌లో బహిరంగ సభలపైన, ప్రదర్శనలపైన ప్రభుత్వం విధించిన నిషేధాజ్ఞలను ధిక్కరిస్తూ. ఆహార ధాన్యాల కరువును, అధికధరలను నిరసన తెలియజేస్తూ గత సాయంత్రం ప్రదర్శనలు చేసినందుకు, వారిని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు. ఫలితంగా సుమారు 40 మందికి గాయాలు తగిలాయి.

స్థానిక సబ్ డివిజనల్ ఆఫీసరు యింటి ఎదుట ఆ ప్రదర్శనలు జరిగాయి.

ఈ సందర్భంగా రాజస్థాన్ శాసనసభ సభ్యుడు శ్రీ హరిశంకర్ హుద్యాలాతో సహా ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు.

గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రిలో చేర్చారు.

స్థానిక ప్రజలకు ఆహారధాన్యాలను చౌక ధరలకు సప్లయి చేయవలెనని డిగా కోరుతూ గత ఆరు రోజులనుండి రాజకీయ బాధితుడు డా॥ జె. వల్లభదాస్ నిరశన వ్రతంచేస్తున్నారు.

ఆందోళనపట్ల సానుభూతి తెలియజేస్తూ గత రెండు రోజులుగా స్థానికమార్కెట్టుమూసి వేయబడింది

కోలారు గనికార్మికులకు సానుభూతిగా హర్తాళ్

రాబర్ట్‌సన్ పేట, ఆగస్టు 31

తమవేతనాలను, అలవెన్సులను పెంచాలని కోరుతూ ఈ నెల 19 వ తేదీ నుండి కోలారు బంగారు గనుల కార్మికులు సాగిస్తున్న సమ్మెకు సానుభూతిగా, కార్మికుల సంఘం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని స్థానిక షాపులు, హోటళ్ళు, తదితర ప్రైవేట్ వ్యాపారసంస్థలు నిన్నహర్తాళ్ చేశాయి.

ఆంధ్ర మద్రాసుల మధ్య బస్సు రవాణా వివాదం పరిష్కారం

మద్రాసు ఆగస్టు 30

బస్సు రవాణా విషయంలో ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలమధ్య సంవత్సర క్రితం ఏర్పడిన వివాదం ఉభయ ప్రభుత్వాల ముఖ్య మంత్రులు, రవాణా మంత్రుల సమావేశం ఫలితంగా నేడు పరిష్కారం అయింది. మోటారు వాహనాలపై చెల్లించవలసిన లేవీ, పన్నులు, ప్రయాణీకుల. సామానులపటు క్రింద చెల్లించవలసిన పన్నుల విషయంలో ఒప్పందం కుదిరింది.

ఒడంబడిక అక్టోబరు 1 నుండి అమలులోకి వస్తుంది.

ఒడంబడిక ప్రకారం ఉభయ ప్రభుత్వాలు 2000 లారీల వరకు పర్మిట్లు చేయవచ్చు. ఆ లారీలు తమ ప్రభుత్వాలు నిర్ణయించిన మేరకు లెవీ చెల్లించవలసి వుంటుంది. బస్సుల సంబంధించినంతవరకు ప్రస్తుతం అమలులో వున్న మైలేజి పద్ధతి అమలు జరుగుతుంది. లారీల సంఖ్య రెండువేలకు మించినట్లయితే తిరిగి ఒడంబడిక చేసుకుంటారు.

కేరళ, హైదరాబాద్‌లకు కృష్ణాజిల్లా నుండి బియ్యం సరఫరా

మచిలీపట్టణం, ఆగస్టు 31

3765 టన్నుల ఉప్పుడు బియ్యం కేరళకూ 870 టన్నుల బియ్యం హైదరాబాదుకూ, 25 టన్నుల బియ్యం మైసూరుకు ఈనెల మొదటి పక్షంలో కృష్ణాజిల్లా నుండి సప్లయి చేయబడినవని జిల్లా సప్లయి ఆఫీసర్ తెలియచేస్తున్నారు. 80 వాగన్ల బియ్యం కేరళ, మైసూరు అనంతపూర్‌లకు పంపడానికి సిద్ధంగా ఉన్నాయని కూడా ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘము మెదక్ సమితిశాఖకు శ్రీ ఎ. నాగిరెడ్డి అధ్యక్షులుగా కార్యవర్గం ఎన్నికయింది.

తాడేపల్లిగూడెంలో బియ్యంమిల్లుస్థాపనకు కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 30

ప్రభుత్వం స్థాపింప తలపెట్టిన ఆరు బియ్యం మిల్లులకు స్థల నిర్ణయం జరిగిందనీ. అవి ప్రభుత్వ సహకార రంగాలలో నెలకొల్పబడతాయని కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో తెలియచేశారు.

మద్రాసు రాష్ట్రంలో తిరువారూరువద్ద, ఆంధ్రప్రదేశ్‌లో తాడేపల్లిగూడెం వద్ద, మైసూరు రాష్ట్రంలో మాండ్యవద్ద, మధ్య ప్రదేశ్‌లో రాయపూర్‌లోను, పశ్చిమ బెంగాల్లో మెమారీవద్ద, బీహారులో బిక్రంగంజ్ వద్ద బియ్యం మిల్లులు నెలకొల్పబడతాయని ఆయన తెలియ చేశారు.

వీటిలో మొదటి 5 మిల్లులు సహకార రంగంలోనూ, 6 వ మిల్లు ప్రభుత్వరంగం లోను నెలకొల్పబడతాయని చెప్పారు.

భారత దేశంలో బియ్యం మరపట్టే పరిశ్రమలను వివరంగా పరిశీలించిన మీదట. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిన మీదట ఫోర్డు ఫౌండేషన్ సిఫారసుల ఆధారంగా స్థల నిర్ణయం జరిగిందని శ్రీ బి. యన్. భారవా ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

హాస్పేటలో 144 వ సెక్షన్ జారీ

హాస్పేట, ఆగస్టు 31

జూలై 7 నుండి స్థానిక పంచదార ఫ్యాక్టరీ కార్మికులు సమ్మె చేస్తున్న సందర్భంగా హాస్పేట పట్టణంలో 144 వ సెక్షన్ జారీ చేయబడింది. మీటింగులు, ఊరేగింపులు, 5 గురి కంటె ఎక్కువ గుమిగూడరాదనే ఈ నిషేధాజ్ఞ ఒక వారం రోజుల వరకు అమలులో వుంటుంది.

ఐరాస సభ్యత్వానికి మాల్దీవుల దరఖాస్తు

కొలంబో, ఆగస్టు 30

జూలై 26 న స్వతంత్రం పొందిన హిందూ మహాసముద్రంలోని దీవులు మాల్దీవులు ఐరాసలో సభ్యత్వానికి దరఖాస్తు పెట్టుకున్నాయి.

కలకత్తా జూట్ వ్యాపారి ఇల్లుసోదా

బంగారం, హుండీలు. కరెన్సీ లభ్యం

కలకత్తా, ఆగస్టు 31

కస్టమ్స్ అధికారులు ఈ రోజు మధ్య కలకత్తాలో ఒక పెద్ద జూట్ పరిశ్రమదారు నివాసభవనాన్ని సోదా చేశారు.

65 వేల రూపాయల కిమ్మత్తు చేసే కరిగించిన బంగారం రు. 5 లక్షల 75 వేల దొంగ హుండీలు వారికి చిక్కాయి.

సోదా జరుగుతుండగా హుండీలతో పారిపోతున్న ఒక వ్యక్తిని అధికారులు పట్టివేశారు.

ఈ ఆస్తి అంతా అక్రమంగా దేశంలోకి చేరవేయబడినదే అయి వుంటుందని భావిస్తున్నారు.

ఈ సోదాలో 90 వేల కరెన్సీ కూడా దొరికింది. అయితే ఇది గుప్తధనం అవునోకాదో తేల్చేటందుకు యిన్‌కంటాక్స్ అధికారులు ఖాతా పుస్తకాలను తనిఖీ చేస్తున్నారు.

దర్యాప్తు సందర్భంగా ఒక వ్యక్తిని మాత్రం పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.

రాష్ట్ర హోం మంత్రికి స్వల్పమైన కారు ప్రమాదం

హైదరాబాద్, ఆగస్టు 31

రాష్ట్ర హోం మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ నిన్న కొద్దిపాటి కారు ప్రమాదానికి గురైనారు.

ఆయన వెంట అదే కారులోవున్న మాజీ శాసన సభ్యులు శ్రీ షుకూర్ బేగ్, మంత్రిగారిపర్సనల్ అసిస్టెంటు శ్రీ ఖాజామొయినుద్దీన్ గారికి కూడా కొద్దిగా దెబ్బలు తగిలాయి

కర్నూల్ వెళ్ళి హైదరాబాద్ తిరిగి వస్తుండగా యీ ప్రమాదం జరిగింది. రోడ్డు చివరిగా వుండి కారు దారితప్పి ఒక చెట్టుకు ఢీ కొన్నది.

అయినా పెద్ద నష్టమేమీ జరగలేదు. వారు ముగ్గురూ అదేకారులో హైదరాబాద్ వచ్చి ఉస్మానియా ఆసుపత్రిలో చేరారు.

కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు లోకల్ లైబ్రరీ అథారిటీ గాంధీ గ్రంథాలయ వార్షికోత్సవము ఆగస్టు 26 న జరిగింది. ఆ సందర్భంగా ఆ రాత్రి జరిగిన బహిరంగ సభకు కృష్ణాజిల్లా లోకల్‌లైబ్రరీ అథారిటీ చెర్మన్ శ్రీ కలపాల సూర్యప్రకాశరావుగారు అధ్యక్షతవహించారు కార్యదర్శి శ్రీ వి. చంద్రశేఖరరావుగారుసభను ప్రారంభించారు.

ప్రజలకు లాభం చేకూర్చని ప్రణాళికలు

ముఖ్యమంత్రి ఒప్పుకోలు

తిరుపతి, ఆగస్టు 31

ప్రణాళికలు ప్రారంభించిన 15సంవత్సరాల అనంతరం కూడా వీటినుండి దేశంలోని లక్షలాది ప్రజానీకానికి లాభం చేకూరలేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు.

"ప్రణాళికల విజయానికి ప్రభుత్వం యావత్తు ప్రజానీకాన్ని సమీకరించలేకపోయింది. మనం మూడు పంచవర్ష ప్రణాళికలను అమలు జరిపాము. వేలాది కోట్ల రూపాయలు వెచ్చించాం. అయితే అవి ప్రజానీకానికి లాభంకూర్చలేదు. ప్రజా ప్రణాళికలు కాలేదు' అని ఆయన అన్నారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికా - అంతర్రాష్ట్రీయ సహకారం అన్న అంశంపై శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయాల, అంతర్జాతీయాభివృద్ధి సంస్థ తిరుపతి కేంద్రంవారు సంయుక్తంగా నిర్వహించిన గోష్ఠిని గత ఆదివారంనాడు ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు.

"పథకాల కేటాయింపులో ప్రాంతీయ అసమానతలు కల్పించబడితే ఈ ప్రణాళికలు జాతీయ ప్రణాళికలు కాజాలవు. ఆంధ్ర ప్రదేశ్‌కు న్యాయం జరగలేదు మూడు పంచవర్ష ప్రణాళికలలోను మన రాష్ట్రానికి రావలసిన న్యాయమైన వాటా రాలేదు కేంద్ర ప్రభుత్వమూ, ప్రణాళికా సంఘమూ మన కోర్కెలను ఆమోదించవలెను."

పలుచోట్ల. ఇతర కారణాల ప్రాతిపదికపై పరిశ్రమల కేటాయింపు జరుగుతున్నది. వీటి విషయంలో అన్యాయాన్ని మనం విన్నవించిన కేటాయింపులు జరుగుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు కోరుకున్నవాటినల్లా పొందుతున్నాయి, కొన్ని రాష్ట్రాలకు అవసరమైనవి కూడా నిరాకరించబడుతున్నాయి

ఎరువుల కేంద్రాల నిర్మాణానికి ఆంధ్ర ప్రదేశ్‌లో సీసా, రాగి పుష్కలంగా లభిస్తున్నా. కానీ వ్యవసాయానికి లేదా పరిశ్రమకు లహ మనం ఉత్పత్తిని కల్పించలేకపోతున్నాం.

నాగార్జున సాగర్‌ను చేపట్టడానికి కేంద్రం నిరాకరణ

నాగార్జున సాగర్ ప్రాజెక్టును చేపట్టడానికి కేంద్రం నిరాకరించింది.

ఇది మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పెద్ద బరువు. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడానికి మనకు 15 ఏండ్లు పట్టవచ్చు. కానీ కేంద్రం రెండు సంవత్సరాలలోనే పూర్తి చేయగలదు" అని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌పై కొండజాతుల తిరుగుబాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 31

పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగాని పాకిస్తాన్‌లోని కొండజాతి ప్రజల పోరాటం పరాకాష్ఠకు చేరింది

పాకిస్తాన్‌లో వజీరిస్తాన్‌లోని గుర్కీన్ ప్రాంతాల పఠానులు పాక్ భారీసాయుధసైనిక బలగాలతో తీవ్రంగా పోరాటం సల్పుతున్నారు. వీరు వరాని ప్రాంతంలోని తంతి సమాచార మార్గాలను ధ్వంసంచేశారని, వరానిలో టెలిఫోన్ కేంద్రాన్ని ధ్వంసం చేశారని కాబూల్ రేడియో నేడిక్కడ ప్రచారం చేసింది.

బెలూచిస్తాన్‌లో పఠాను పాక్ సైనిక పటాలాన్ని చుట్టుముట్టి అనేక సైనిక శకటాలను ధ్వంసంచేశారు. భారీఎత్తున సైనిక సరఫరాలను, ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

ఈ తిరుగుబాటు కొండజాతి ప్రాంతాలన్నింటా విస్తరిస్తున్నది. ఈ ప్రాంతంలో ప్రత్యేకించి వజీరిస్తాన్‌లోని కాహిరాహూ ప్రాంతంలో పాకిస్తాన్ భారీ ఎత్తున సైన్యాన్ని కేంద్రీకరిస్తున్నది, ఈ ప్రాంతంలో పెద్దఎత్తున కొండజాతులపై తిరిగి సైనికచర్య జరపడానికి పాక్ బలగాలు కేంద్రీకరిస్తున్నాయని కాబూల్ రేడియో తెలిపింది.

ఇది ఇలా వుండగా, వజీరిస్తాన్ కొండజాతుల నాయకుడు అల్‌మురాహిమ్‌ఖాన్ అలీఖాన్ ఇలా ప్రకటించారు:

"పాక్ దురాక్రమణ దారుల వ్యతిరేకంగా మా పోరాటం పరాకాష్ఠకు చేరింది. ఈ ప్రాంతాలలోని ప్రజానీకం శత్రువు కంటికి నిద్ర పోవడానికి నిత్యం అవకాశం ఇవ్వడం లేదు" అని ప్రకటించారు.

సింగపూర్ గుర్తింపుకు ఈజిప్టు నిర్ణయం

కైరో, ఆగస్టు 31

సింగపూర్‌ని స్వతంత్ర ప్రభుత్వంగా గుర్తించుటకు ఈజిప్టు నిర్ణయించుకుందని మధ్యప్రాచ్య వార్తాసంస్థ తెలియజేసింది.

మలేషియా ఫెడరేషన్ నుంచి సింగపూర్ ఇటీవల విడిపోయిన విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

కొత్త పన్నులు ప్రజలపై పడవట

సప్లిమెంటరీ బడ్జెట్‌పై చర్చ ముగిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి వాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 31

సప్లిమెంటరీ బడ్జెట్‌లో తాను ప్రతిపాదించిన పన్నులు సామాన్యుడిని ముట్టబోవని ఆర్థిక మంత్రి టి. టి. కె నేడు లోక్‌సభలో సమర్థించుకో బూనుకున్నారు.

ప్రస్తుత ప్రత్యక్ష పన్నుల రేటు ఇదే విధంగా వుండగలవనీ, బహుశా తగ్గగలవనీ కూడా తాను ఆశిస్తున్నట్లు ఆర్థిక మంత్రి టి. టి. కె. నేడు లోక్‌సభకూ చెప్పారు.

ఆర్థిక బిల్లుపై చర్చను ముగిస్తూ కేంద్రానికి రావలసిన బకాయిలన్నింటినీ అది పొందగలదని ఆయన అన్నారు

ఆర్థిక బిలులో మరోరెండు క్లాజులను దిగుమతుల టారిఫ్‌లో వివిధ మార్పులకు సంబంధించిన షెడ్యూలును లోక్‌సభ ఆమోదించవలసి వున్నది.

ఈ సప్లిమెంటరీబడ్జెట్ సాధారణ ప్రజలను ముట్టబోదన్న ఆర్థికమంత్రి వాదనతో నేడు చర్చలో పాల్గొన్న అనేకమంది సభ్యులు ఏకీభవించలేదు.

శ్రీ టి. టి. కె. తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, పక్షమంతాని ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ నైతం ధరాద్యవర్గాలను తగ్గించడానికి. పేద ప్రజల ఆర్థికాభివృద్ధి పెంపుదలను గణనీయమైన మార్పును తోస్పడగల దన్నారు.

సోషలిజం నిర్మాణానికి దీర్ఘ కాలం పడుతుందని నేటితరం వాస్తవమైన సోషలిజాన్ని చూడకపోవచ్చునని, వచ్చేతరం చూడవచ్చుననీ అన్నారు.

దేశంలో వ్యయంపన్నుగురించి తీవ్రంగా పట్టించుకొనకుండా పెడుతున్న, ఇతర పెండులకు ప్రజానీకం అన్యాయంగా భయ్య పెడుతున్నందుకు ఆయన తన విచారం వ్యక్తం చేశారు.

వ్యయం పన్నును సక్రమంగా అమలు జరిపే నిమిత్తం ఈ సంవత్సరం గడిచిపోకముందే ఒక సక్రమమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.

ఏనాటికీ బ్యాంకుల జాతీయకరణ జరగదని తాను చెప్పలేనన్నారు. అయితే ప్రస్తుతం బ్యాంకుల జాతీయకరణ మంచిదా అన్న విషయంలో తనకు అనుమానం వున్నదన్నారు. ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఎక్కువగా బ్యాంకింగ్ పరిశ్రమలు ఉండటం. స్టేట్ బ్యాంక్ కార్యకలాపాలను విస్తృతం చేయటం మంచిదని తాను భావిస్తున్నానన్నారు.

ప్రపంచ బ్యాంకునుండి వచ్చిన ఆదేశాలను పురస్కరించుకొనే ఈ సప్లిమెంటరీ బడ్జెటును ప్రవేశ పెట్టారన్న వాదనలను ఆయన ఖండించారు.

"ఈ దేశం ఆత్మగౌరవం నాకూ, నా పార్టీ సభ్యులకూ, ప్రభుత్వానికీ, దేశంలోని ప్రతి ఒక్కరికీగానే అత్యంత ప్రియమైనది. ఒకరి ఆదేశాలను స్వీకరించేకంటే ఈ దేశం ఇలానే పేదదిగా అభివృద్ధి కాకుండా వుండడమే నేను కోరుకొంటాను." అని అన్నారు. అయితే ఇతరుల ఇచ్చే సహాయం మన దేశ పరిస్థితులకు సరిపోతే అట్టి సహాయాన్ని తీసుకొనడంలో భారతదేశం నిరాకరించదని కూడ అన్నారు.

యంత్ర సామగ్రిపై దిగుమతి సుంకాలు హెచ్చింపును గురించి ప్రస్తావించి చాలా దూరం ఆలోచించిన మీదటనే తాను ఈసుంకాలను హెచ్చించానన్నారు. దేశంలో యంత్ర నిర్మాణ ఉత్పత్తి. సమర్థత చాలా హెచ్చుగా వున్నదనీ. వీటిని ఉపయోగించుకోవాలనీ, ప్రోత్సహించాలనీ అన్నారు.

రాగి ఉత్పత్తులను తయారుచేసే పరిశ్రమలకు కొంత సహాయం కల్పించాలన్నది తన అభిమతమని ఈ విషయం పరిశీలనలో వున్నదనీ చెప్పారు.

సప్లిమెంటరీబడ్జెట్‌లో పన్నుల ప్రతిపాదనలను రూపొందించే విషయంలో వీటినుండి సామాన్య ప్రజానీకానికి ఏలాంటి దెబ్బ తగలకుండా తాను రూపొందించానన్నారు.

పెట్రోలునుండివచ్చే ఆదాయం పోయినా సరే, పెట్రోలుపై ఎక్సైజుసుంకం పెంచడం మూలంగా దాని వినియోగం కొంత తగ్గడాన్ని తాను వాంఛిస్తానన్నారు.

తనమీద కొన్ని 'ఆరోపణలు' చేస్తూ లోక్‌సభ వెలుపల పంచిపెడుతున్న సర్క్యులర్లను గురించి ప్రస్తావించి ఆర్థికమంత్రి యొక్క. కాంగ్రెసుపార్టీయొక్క ఉన్నత సంప్రదాయాలను అగౌరవపరిచే యే ఒక్కపనీ తాను చేయజాలనన్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానంపై వస్తున్న విమర్శలను ప్రస్తావించి ఈ విధానం అడకతెరలో పడిందన్నారు. సంపద కేంద్రీకరణచాలా హెచ్చుగావున్నదని దేశంలోని కొందరువాదిస్తూవుండగా మరి తను సంపద సృష్టం మున్ముందు విషయంలో ప్రభుత్వం అనవసరజోక్యం కల్పించుకొంటున్నదని కొందరు భావిస్తున్నారని అన్నారు.

మానవ ప్రకృతిలో ఉన్న ద్రవ్యం ఏనాడూ వున్నదేనన్నారు. మొత్తం ప్రభుత్వం యాజమాన్యంలో వుండే వ్యవస్థ ఏర్పడవచ్చును దేశ ఆర్థిక వ్యవస్థను పనికిరాకుండా ఉపయోగపడని వ్యక్తుల చేతిలోని సంపదను కత్తిరించాలన్నారు. ఇందుకు గాను ప్రభుత్వం ఎస్టేట్ సుంకం. బహుమతుల పన్ను, వ్యయం పన్ను విధించిందన్నారు. మనం సక్రమంగా అమలు జరపగలిగితే వ్యయంపన్ను చాలా మంచిదని ఇది అమలు జరపవలసిన ఏకైక సుంకమనీ అన్నారు.

ప్రయివేటు వాణిజ్యం పెంపొందడానికి వీలుకలిగించే కొన్ని పరిస్థితులలో మరు పని చేసేటప్పుడువంటి పారిశ్రామికంగా సేవ సంస్థాగత వ్యత్యాసాన్ని నిరోధించేందుకు తీవ్రమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఇంకా ఎంతగానో చేయవలసి వున్నదన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో స్టేట్ బ్యాంకులు, దాని శాఖలు ప్రారంభించ నెలకొల్పితే అవి వనరులను సేకరించగల వన్నారు.

సోషలిజానికి భిన్నభాష్యాలు.

సోషలిజానికి విభిన్న వ్యాఖ్యానాలు వున్నాయని టి. టి. కె. అన్నారు. ప్రతిఒక్కరూ తాను భాగస్వామి అని భావించేది ప్రతిభను ప్రోత్సహించేది. అవకాశాలు అందుబాటులో వుండే, ప్రతి ఒక్కరికీ పని దొరికేది సోషలిస్టు వ్యవస్థ అని తాను భావిస్తున్నానన్నారు.

ఇలాంటి వ్యవస్థ ఏదో ఒక్కరోజులో నిర్మించబడదనీ, దీనికి గట్టికృషి అవసరమనీ, ఇది ఎంతోకాలం పడుతుందనీ అన్నారు.

ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో రెండు పద్ధతులు వున్నాయనీ. "నియంతృత్వ" యాజమాన్యాన్ని వహించే ఆర్థిక వ్యవస్థను అనుసరిస్తున్న కొన్ని తూర్పు యూరప్, ఆసియా రాజ్యాల ఆర్థిక వ్యవస్థను అనుసరించడం ఒక మార్గమనీ. సహకార ఆర్థిక వ్యవస్థను అనుసరించడం మరొక మార్గమని అన్నారు.

చిన్న మొత్తాల పొదుపు సర్టిఫికెట్లకుసంబంధించిన కొత్త పథకం బలవంతాన రుద్దబడినదన్నసభ్యుల విమర్శను ప్రస్తావించి ఈ సర్టిఫికెట్లపై పన్ను లేమీ విధించబోవడం లేదన్నారు.

ఇది ప్రజలను మోసగించడం గానీ, లేదా గతంలో ఇచ్చిన హామీలను ఉల్లంఘించడం గానీ కాదన్నారు.

ఆర్థికబిల్లు ప్రథమ పఠనం

లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ ఆగస్టు 31

ఆర్థిక బిల్లు ప్రథమ పఠనాన్ని లోక్‌సభ నేడు ఆమోదించింది.

ఈనెల 19 వ తేదీన హఠాత్తుగా లోక్‌సభలో ప్రవేశ పెట్టిన సప్లిమెంటరీ బడ్జెట్‌లోని పన్నుల ప్రతిపాదనల ఆమోదానికి ఈ బిలు ఉద్దేశించబడింది.

దీనికి ముందు ఈబిల్లును ప్రజాభిప్రాయం తెలుసుకొనేందుకు అక్టోబరు 15 వ తేదీనాటికి వాయిదా వేయాలని కోరుతూ ప్రతిపక్షసభ్యులు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సభ త్రోసిపుచ్చింది

రత్నగిరివద్ద

గుర్తుతెలియని విమానం

ఎక్కడిదో తేలనేలేదు

న్యూఢిల్లీ ఆగస్టు 31

ఈ నెల 17 వ తేదీన మనదేశం పశ్చిమ తీరంలో రత్నగిరివద్ద గుర్తు తెలియని విమానం యేదో ఎగిరినట్లు అందిన సమాచారంపై కేంద్ర గూఢచారిశాఖ, పౌర విమాన యాన శాఖ ద్వారా జరిపించిన దర్యాప్తులో ఆమాకీ యేమీ దొరకలేదని శ్రీ నందా యీ రోజు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ హేంబారువా, మరికొందరు సభ్యులు ప్రతిపాదించిన ఒక సావధాన్యతకి తెచ్చే తీర్మానం మీద మంత్రి యీ ప్రకటన చేశారు.

మూర్నామ్ అనేచోట ఒక విమానం ఒక పోలీసు కానిస్టేబులుకు కన్పించింది. అయితే అక్కడ టెలిగ్రామ్, టెలిఫోన్ సౌకర్యాలేమీ లేవు. అందుకని ఆ వార్త ఆరోజు రాత్రికిగాని బొంబాయికి అందలేదు. అని హోంమంత్రి చెప్పారు.

పశ్చిమ కోస్తాలో రాడార్ స్థావరాలున్నవి. అవి విమాన దాడుల ప్రమాదం గురించి మాత్రమే భారతవైమానిక బలగాలను హెచ్చరికలు చేయగలవు. ఆకాశంలో క్రిందుగా ఎగిరే చిన్నవిమానాల రాకపోకల విషయంలో అవి అంత ప్రయోజనకరం కావు అని రక్షణ మంత్రి మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

కేంద్ర గూఢచారిశాఖ ద్వారా కరాచీ, లాహోర్, ముల్తాన్, కొలంబోలలోనూ, మన దేశంలోని మరికొన్ని విమానాశ్రయాల్లో కూడా యీ విషయం దర్యాప్తు జరిపించామని హోంమంత్రి చెప్పారు.

విమానాలద్వారా అక్రమ రవాణానూ మన రక్షణ సన్నద్ధతగురించి సమాచారం సేకరించేటందుకు శత్రువులు జరిపే చర్యలనూ అరికట్టేందుకు తీసుకున్న చర్యలను హోంమంత్రి వివరించారు.

వాల్కాట్ పలాయనోదంతం దరిమిలా యీ చర్యలు చాలా కట్టుదిట్టంగా చేయబడినవని కూడా ఆయన చెప్పారు

వాల్కాట్ పలాయనానికి కారణభూతులైన వారిపై క్రమశిక్షణచర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

అమెరికా సూచనకు కాంబోడియా తిరస్కృతి

ఐ. రా. స పరిశీలకుల గురించి

ఐ. రా. స ఆగస్టు 31

కాంబోడియా విషయం పరిశీలనకు ఐ. రా. స పరిశీలకులను పంపాలంటూ అమెరికా చేసిన ఒక సూచనను కాంబోడియా నేడు తిరస్కరించింది.

కాంబోడియా మంత్రివర్గ అధ్యక్షుడు నరోదమ్ కాంటోల్ తమ ప్రభుత్వ వైఖరి స్పష్టంచేస్తూ భద్రతా సంఘానికి లేఖ రాశారు.

దక్షిణ వియత్నాం సైనికులు తమ దేశానికి చెందిన ఒక గ్రామం మీద 25 వ తేదీన దాడి చేశారనీ, అందుకు సైగాన్ ప్రభుత్వం నుండి పరిహారం యిప్పించవలసిందిగా ఆయనసూలేఖలో భద్రతాసంఘాన్ని కోరారు.

జమ్మూవద్ద ఇద్దరు పాక్ దాడిదార్లవధ

న్యూఢిల్లీ, ఆగస్టు 31

జమ్మూకు నైరుతిగా 15 మైళ్ళ దూరంలో ఖానాక్ సమీపంలో జరిగిన ఒక సంఘర్షణలో భారత రక్షణ బలగాలు ఇద్దరు పాక్ దుండగులను వధించాయి.

అంతర్జాతీయ సరిహద్దులో గస్తీ తిరుగుతున్న మన రక్షణ బలగాలు సరిహద్దును ఆవలివైపు దుండగుల కదలికలను పసిగట్టాయి. గస్తీదళ కమాండరు ఈ దుండగులను సవాల్ చేయడంతోనే వారు మోహరించి కాల్పులకు పూనుకొన్నారు. భారత రక్షణ బలగాలు ఎదురుకాల్పులు సాగించాయి.

తదనంతరం ఈ ప్రాంతాన్ని తనిఖీచేయగా పాక్ దుండగుల శవాలు రెండు దొరికాయి. అంతేగాక పాక్ ఆయుధ కర్మాగారంలో ఉత్పత్తి చేయబడిన రెండు గ్రేనేడులు, భారతీయ మారకం 47 రూపాయల రొక్కం మూడుజతల దుస్తులూ దొరికాయి.

ఎరువుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధ్యం కావట

శ్రీ సుబ్రహ్మణ్యం

న్యూఢిల్లీ ఆగస్టు 31

ఎరువుల ఉత్పత్తిలో అమెరికా కంపెనీ బెక్టెల్ కార్పొరేషన్ భారతదేశంతో సహకరించడానికి సరియైన ప్రతిపాదనలను సమర్పించినట్లయితే, ప్రభుత్వం వాటిని ఆలోచిస్తుందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో చెప్పారు.

బెక్టెల్‌కంపెనీ ప్రతిపాదనలు ఏమయ్యాయనీ, ఇతర దేశాలేవైనా అట్టి ప్రతిపాదనలు చేశాయా అనీ శ్రీ హోమీమోదీ అడిగిన ప్రశ్నకు మంత్రి పై సమాధానం యిచ్చారు.

ఎరువుల సప్లయి తగినంతగా లేదనీ, పూర్తిసప్లయికోసం చర్యలు తీసుకుంటున్నామనీ సభ్యుడు సప్పుల ప్రశ్నకు సమాధానంగా ఆహారమంత్రి చెప్పారు.

ఎరువుల సప్లయిలో ఎంతలోటు వుందనీ, స్వయంపోషకత్వం ఎప్పటికి సాధ్యమౌతుందనీ శ్రీ ఎస్. ఎల్. ద్వివేదీ ప్రశ్నించారు.

విదేశీమారకం చాలినంతగా కేటాయించకపోవడానికి ఎవరు బాధ్యులని శ్రీ మణిరాం బాగ్రీ ప్రశ్నించారు.

దేశంలో జరుగుతున్న ఉత్పత్తి, విదేశాల నుంచి చేసుకుంటున్న దిగుమతులూ దేశంలో పెరుగుతున్న ఎరువుల వాడకంతోటి సమతూకంలో లేవని ఆహార మంత్రి చెప్పారు. ప్రస్తుత మార్కెట్టులోనే ఎరువుల కొరత ఏర్పడిన దృష్ట్యా వర్తమాన సంవత్సరంలో ఎరువుల దిగుమతులను హెచ్చు చేయడానికి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని చెప్పారు.

అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న మీదట, నాల్గవ ప్రణాళికా కాలంలో 20 లక్షల టన్నుల నత్రజని ఎరువులు తయారుచేయడానికి లక్ష్యం నిర్దేశించబడిందనిచెప్పారు. దేశంలో ఉత్పత్తి దిగుమతుల మొదటి నాల్గవ ప్రణాళికా సంవత్సరం 66.67 లోనే దేశావసరాలను పూర్తిగా తీర్చడానికి వీలుగా నిర్ణయించబడిందని కూడా ఆయన చెప్పారు.

ఏ కాలంలోనూ ఎరువుల ఉత్పత్తి స్వయం పోషకంగా వుంటుందని తాను భావించడం లేదని, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పెరిగేకొద్దీ ఎరువుల వాడకం కూడా పెరుగుతూనే వుంటుందని సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఎరువుల దిగుమతికి విదేశీ మారకం కేటాయింపు తక్కువ జరిగిందనే విషయాన్ని ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ ఖండించారు. వర్తమాన సంవత్సరానికి రు. 46 కోట్ల విదేశీ మారకంకేటాయించబడిందని ఆయనచెప్పారు.

యూథాంట్ కొత్త ప్రయత్నాలు

ఐరాస (న్యూయార్కు). ఆగస్టు 31

కాశ్మీరు సమస్యపై భారత పాకిస్తాన్ దేశాలమధ్య సంక్షోభాన్ని తగ్గించేందుకు ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్ కొత్త ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ప్రతినిధి నేడిక్కడ చెప్పారు.

ఈ ప్రయత్నాలకు సంబంధించిన వివరాలను వెల్లడించడం సహాయకారిగా వుండదని ఆయన అన్నారు.

ఏజెంట్లు కావలెను

మా యొక్క 1966 కాలెండర్లకు మరియు 3 రీలకు ఉచిత ఏజెన్సీ షరతులకు వ్రాయుడి.
Imperial Calendar Co. P. Ltd.
Sovabazar St. Calcutta.5.

ACCOUNT TEST

For Executive Officers; Subordinate officers Parts : I. II, P. W. D., Deputy Inspectors & Headmasters tests Zilla Parishad Employees Account test Postal Tuitio offered. Prospectus free. Apply Acconnt test Institute, Madras-8"

కనిపించుటలేదు

మా తండ్రి పాంద్రాకుల కొండయ్య ది. 26 6.65 న భీమవరం మా చెల్లెలు గారి ఇంటినుండి బయలుదేరి యింతవరకు యింటికి రాలేదు. వయస్సు 61, పొడవు 5½, ఛాయ ఎరుపురంగు. వన్నెగించినవారికి ఖర్చులతో తగు బహుమతి యివ్వబడును.

పాంద్రాకుల నాగరాజు.
కాతేరు. రాజమండ్రి తాలూకా.

టెండరు నోటీసు

భీమవరం మున్సిపాలిటీ

సుమారు రు. 12,000/-లు విలువ కలిగి నటువంటి కుర్చీలు, టేబిల్లు, బెంచీలు, డ్రాయరు మొదలైన కర్రసామానులు. యినుప బీరువాలు. యినుప కుర్చీలు, ప్రేము కుర్చీలు సప్లయిచేయుటకుగాను ది 13-9-65 వ తేదీ సాయంకాలము గం. 4-0 ల వరకు సెక్రటరీగారిచే సీలువేసిన టెండర్లు తీసికొనబడి. అదే రోజున గం. 4-30 లకు ఆ సమయమున హాజరైన కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు ముందుగా ఈ మున్సిపల్ ట్రెజరీలో రు. 500/-లు కర్రసామాన్లకును.

రు 100/-లు యినుప బీరువాలవగైరాలకు ధరావతుసొమ్ముగా చెల్లించి. పదరు సొమ్ము యొక్క రసీదును జతపరచి, టెండరులు విడిగా దాఖలు చేయవలెయును. నిర్ణీత టెండరు ఫారములు. 2/-లు ఫీజుకట్టి ఆఫీసునుండి పొందవచ్చును. యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో వచ్చి తెలిసికొనవచ్చును.

భీమవరం, 27-8-65 } (సం.) ఎస్. జె. సుందరరావు
సెక్రటరీ.

చిక్ టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు, ఆంధ్రప్రదేశ్ పోర్టు ఆఫీసరు కాకినాడగారిచే 25-9-1965 తేదీ సాయంకాలము 3 గం॥ వరకు "కాకినాడ రేవులో వార్ఫుహూసెర్ వై జరు క్వార్టర్సుకట్టుట" అను పని నిమిత్తము తీసుకొనబడును. టెండరు డాక్యుమెంటు దరఖాస్తు పైన రు. 11.22 (పదకొండు రూపాయల ఇరువది రెండు పైసలు) చెల్లించి 1-9-65 నుండి 24-9-65 తేదీవరకు ఆఫీసు పనిచేయు కాలములో స్టేటు పోర్టు ఆఫీసునుండి పొందవచ్చును.

కాంట్రాక్టు వ్యవధిము-పీసువద్ద కె-2.
ఎర్నెస్టుమనీ డిపాజిట్టు రూ. 735/-

Capt. యం. సత్యానందం.
స్టేటుపోర్టు ఆఫీసరు.
స్టేటుపోర్టు ఆఫీసు, ఆంధ్రప్రదేశ్,
కాకినాడ. తేదీ 23.8.65.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం - పి డబ్ల్యు డి.

టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు రిజిష్టరు ఎలిక్ట్రికల్ కంట్రాక్టర్ల నుండి. లేదా ప్రసిద్ధిచెందిన సంస్థలనుండి ఈదిగువ సంతకందారునిచే వారి ఆఫీసులో 28-9-65 సాయంత్రం గం. 3-30 వరకు తీసుకోబడి, అదేరోజు సాయంత్రం గం. 4-30 లకు తెరువబడును.

పని పేరు	ఎర్నెస్టు మని డిపాజిట్ మొత్తం	టెండరు ఫారముల ఖరీదు	కంట్రాక్టు స్వభావం	పని పూర్తి చేయవలసిన కాలము
హైదరాబాద్‌లోని బేగంపేటలో సుమారుగాం క్వార్టర్లకు 108 ఎలక్ట్రికల్ ఇనస్టలేషన్సు ఏర్పాటు చేయుట	రూ. 1,000-00	రూ. 5-10	[illegible]	3 నెలలు

1. రేట్ల షెడ్యూలు, మరియు స్పెసిఫికేషన్లు మొదలగునవి వున్న టెండరు ఫారములు. టెండరు డాక్యుమెంట్లను ఖరీదు (తిరిగి ఇవ్వబడనిది) ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) హైదరాబాద్ వారి పేర పంపుతూ పంపి, 20-9-65 తేదీ నుండి 25-9-65 వరకు పొందవచ్చును.

2. టెండరు ఫారములకు దరఖాస్తులు తీసుకొనుటకు తుదిగడువు 19-9-65. 19-9-65 తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు.

సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. అండ్ బి..
హెడ్ క్వార్టర్సు సర్కిల్, హైదరాబాద్ (ఖైరతాబాద్).

కొత్త సోవియట్ పుస్తకాలు

1. వలస విధానం - కారల్ మార్క్సు వ్యాసావళి ఫెడరిక్ ఏంగిల్సు 2-00
బ్రిటన్ మొదలైన సామ్రాజ్యవాదదేశాల వలస దోపిడీని, దాన్ని ప్రతిఘటిస్తూ వలసదేశాల ప్రజలు సాగించిన స్వాతంత్ర్య పోరాటాలను వివరించే గ్రంథం.

2. శాంతియుత సహజీవనం వి. ఐ. లెనిన్ 0-75
ప్రపంచంలో మొట్టమొదట అవతరించిన సోషలిస్టుదేశంయొక్క అధినేత శాంతియుత సహజీవనం ఎందుకవసరమో, దాని ప్రాధాన్యత ఏమిటో తెలియచేస్తూ వ్రాసిన కొన్ని వ్యాసాల సంకలనం.

3. సోషలిస్టు భావశాస్త్రము - సంస్కృతి వి. ఐ. లెనిన్ 0-20
విద్య, విజ్ఞానం, సామాజిక దృక్పథం, మతం మొదలైన విషయాలపై సోషలిస్టు దృక్పథమేమిటో తెలియచేసే పుస్తకం.

4. ఇరవయ్యవ శతాబ్దపు పెట్టుబడిదారీ విధానం ఇ. వార్గా 3-00
20 వ శతాబ్దంలో పెట్టుబడిదారీ విధానపు ఆర్థిక నియమాలు అమలు జరిగే తీరును బట్టి ఆ విధానానికి కాలదోషం పట్టించిన్న మార్క్సు ప్రవచనం ఎంత వాస్తవికమైనదో యీ గ్రంథం నిరూపిస్తుంది.

5. ప్రజావాసులలో పార్టీ సంబంధం లెనిన్ అవలోకన యస్. యెర్మోలోవిచ్ 0-20
చరిత్రను నిర్మించేది ప్రజలు. అట్టి ప్రజలతో పార్టీ నిత్యసంబంధంగా వుండదగిన నాయకత్వం వహించడ మెలాగో తెలియజేసే గ్రంథం.

6. వి.ఐ. లెనిన్ సంక్షిప్త జీవితము లెనిన్ 0-65
అక్టోబరు విప్లవానికి ముందూ, విప్లవ కాలంలోనూ, విప్లవం తర్వాతా కమ్యూనిస్టుపార్టీ ని, ప్రజలను సవ్యపథంలో అఖండప్రజ్ఞనవహించిన మహనీయుని జీవిత గాథ.

7. అయిలీత అలెక్సెయ్ టోల్‌స్టాయ్ 1-45
అంగారక గ్రహానికెళ్ళి వచ్చిన ఇద్దరు సోవియట్ మానవులు పొందిన విస్మయదాయకమైన అనుభవాలు, విచిత్రమైన అనుభూతులు, అద్భుత రీతిలో కల్పనచేసిన అపూర్వ నవలారచన.

8. కానుక వి. సుతేయేవ్ 0-35
పిల్లలకు మంచి కానుక. ముచ్చటైన బొమ్మలు. కత్తిరించి కత్తిరించి. ఎన్నెన్నో గమ్మత్తులు చేయవచ్చు. 'సినిమాలు' చూపొచ్చు. అంత మంచి పుస్తకం ఇది.

9. మిత్రుని హృదయం ఇ. కజకేవిచ్ 1-50
ప్రేమకు భద్రతకు మధ్య యుద్ధం. రెండవ ప్రపంచ యుద్ధంలో స్వయంగా పాల్గొన్న ఈ రచయిత మహత్తరమైన ప్రేమను కవితా, కథగా మార్చి, మనోహరమైన నవలగా రూపొందించారు.

10. చుక్ గెక్ అన్నదమ్ములు ఆర్కాడిగైదార్ 1-25
చిన్నపిల్లల నవల. ఇద్దరు అన్నదమ్ములు తమ తండ్రి పనిచేస్తున్న పర్వత శ్రేణి అడవి ప్రాంతానికి సెలవులలో వెళ్ళి అక్కడ పొందిన విచిత్ర అనుభవాలు తెలిపే నవల ఇది.

11. బొమ్మల కథలు యస్. రాద్లోవ్ 0-75
జానపద కథలను రంగు రంగు చిత్రాల సహాయంతో పిల్లలకు మనోహరం చేసే పుస్తకం.

12. బ్రెస్టు దుర్గవీరులు సర్గేయ్ స్మిర్‌నోవ్ 0-80
నాజీ జర్మనీ దురాక్రమణ ఎదురొడ్డటంలో సోవియట్‌లోని 'బ్రెస్టు' దుర్గవీరులు ప్రదర్శించిన అపూర్వ వీరోచిత కృత్యాలను కళ్ళకు కట్టినట్టు చిత్రిస్తున్న నవల.

పోస్టేజి అదనం

ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

ADMARK

ఉపాధ్యాయుల దినము

సెప్టెంబరు 5, 1965

మీ ఉపాధ్యాయులకు మీరు
ఎంతగా ఋణపడి వున్నారో
గుర్తుంచుకోండి

ఉపాధ్యాయుల
జాతీయ సంక్షేమ నిధికి
ఉదారముగా విరాళాలివ్వండి

వియత్నాంలో అమెరికా దురాక్రమణకు స్వస్తి చెప్పాలి

శాంతి కాముక దేశాలకు మికోయాన్ విజ్ఞప్తి

మాస్కో, ఆగస్టు 31

వియత్నాం సంక్షోభ పరిష్కారానికి, దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన, ఉత్తర వియత్నాంలు చేసిన ప్రతిపాదనలను, సోవియట్ యూనియన్ బలపరుస్తున్నదని రష్యా అధ్యక్షులు అనస్తాస్ మికోయాన్ అన్నారు.

వియత్నాంలో అమెరికా దురాక్రమణకు స్వస్తి చెప్పడం శాంతికాముక దేశాల కర్తవ్యమని అన్నారు.

"క్రెమ్లిన్‌లో జరిగిన "సోవియట్-ఈజిప్టు మైత్రి సభలో మికోయాన్ ప్రసంగిస్తూ రష్యా, ఈజిప్టు దేశాల మధ్యగల సత్సంబంధాల పట్ల తన సంతృప్తిని వెల్లడించారు.

పరస్పర విశ్వాసం, ఉభయత్రా ప్రయోజనం- అనే సూత్రాల ఆధారంగా ఈ సంబంధాలున్నాయని, తమ జాతీయ స్వాతంత్ర్యంకోసం అరబ్ ప్రజలు సాగించేపోరాటానికి సోవియట్ యూనియన్ అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని మికోయాన్ హామీ యిచ్చారు.

నవంబరు నెలలో అల్జీర్స్‌లో జరగనున్న ఆసియా-ఆఫ్రికా శిఖరాగ్ర మహాసభ జయప్రదం కావడానికి రష్యా తన శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తుందని మికోయాన్ చెప్పారు.

ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకొనడానికి, ఆయా దేశాల విదేశాంగ విధానాలను మార్చడానికి, ఆర్థిక వత్తిడి తెచ్చే విధానాన్ని ఆయన నిశితంగా విమర్శించారు.

విదేశీ భూభాగాలు తమవి అని పశ్చిమ జర్మనీ సైనికవాదులు చేస్తున్న ప్రకటనలు శాంతి కాముకు లందరికీ ఆశ్చర్యం కలిగిస్తున్నాయని, పశ్చిమ జర్మనీలో పెరుగుతున్న సైనిక తత్వం, జాత్యహంకారం, పగ సాధింపు విధానం - యూరప్ రాజకీయ పరిస్థితిని మరింత కలుషితం చేస్తున్నదని, అభివృద్ధి అవుతున్న బడుగుదేశాల కీ ధోరణి ప్రమాదకరంగా తయారయ్యిందని అన్నారు.

రెండు వేల మంది హాజరయిన ఈ సభకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధమ కార్యదర్శి బ్రెజ్నేవ్, ప్రధాని కొసిగిన్ తదితర ముఖ్యులందరూ హాజరయ్యారు.

వియత్నాంలో అమెరికా చర్యల ధోరణి, అమెరికా సామ్రాజ్యవాద బలహీనతకు తార్కాణమని మికోయాన్ చెప్పారు. అవాంతరంగావున్న రాజకీయ, ఆర్థిక మార్గాలలో తన రాజకీయ లక్ష్యాలను నెరవేర్చుకోవటంలో విఫలం అయిన, అమెరికా ఈ స్థితికి దిగజారిందన్నారు.

అమెరికా దురాక్రమణకు స్వస్తి చెప్పటం శాంతికాముక దేశాలన్నింటి పవిత్ర కర్తవ్యమని పేర్కొన్నారు.

సామ్రాజ్యవాదం, వలసవిధానం, జాతీయ దురహంకార విధానాలను ప్రతిఘటించడంలో అమెరికా ఇతర దేశాలలో మరింత ఎక్కువగా సాయుధ జోక్యానికి ఒడిగడుతున్న దన్నారు.

వియత్నాం సమస్యా పరిష్కారానికి 1954 జెనీవా ఒప్పందాలను ఖచ్చితంగా పాటించటమే మార్గమని, ఉత్తర వియత్నాంపై అమెరికాదాడుల్ని ఆపటం, దక్షిణ వియత్నాంనుండి విదేశ సైన్యాలను ఉపసంహరించటం, వియత్నాం ప్రజలు తమ భవిష్యత్తును తాము నిర్ణయించుకోవడానికి అవకాశం యివ్వటం జరగాలని పునరుద్ఘాటించారు.

మలేషియానుండి సింగపూర్ విడిపోవటం, వలసవాదుల విధాన విచ్ఛిత్తి ప్రతిబింబమని పేర్కొన్నారు.

నాజర్ ప్రసంగం

వియత్నాంలో దురాక్రమణను అరికట్టడానికి మిగతావారితో కలిసి ఈజిప్టు ఇతోధికంగా కృషిచేస్తుందని, నాజర్ తన ప్రసంగంలో అన్నారు.

ఉత్తర వియత్నాంపై దాడుల్ని మేము ఖండించటంవల్ల వాషింగ్టన్‌లోని కొందరికి అసంతృప్తి కల్గవచ్చు. అయినా మా ప్రజలు మరింత గట్టిగా తమ నిరసనను వ్యక్తం చేశారు, అంతేగాదు మిగతా శాంతి కాముక ప్రపంచంతో కలిసి దురాక్రమణను అరికట్టడానికి తీవ్ర చర్యలకు సిద్ధమవుతారు" అని చెప్పారు.

తీవ్ర చర్యలకు సిద్ధమవుతారనటంలో నాజర్ ఉద్దేశ్యమేమిటో ఇంత వరకు ఎవరూ వ్యాఖ్యానించలేదు. బహుశా ఈ విషయమై ఉభయ దేశాల నాయకుల సంయుక్త ప్రకటనలో వివరణ లభించవచ్చునని అనుకుంటున్నారు. సంయుక్త ప్రకటన రేపు రావచ్చునని అనుకుంటున్నారు.

సోవియట్ నాయకుల కైరో పర్యటన

వచ్చే సంవత్సరం ప్రారంభంలో సోవియట్ నాయకులు కైరో సందర్శిస్తారని నాజర్ నేటి ప్రసంగంలో తెలిపారు.

బ్రెజ్నెవ్, కొసిగిన్, మికోయాన్‌లలో ఎవరెవరు యీనాడు కైరో సందర్శించవచ్చునని పరిశీలకులంటున్నారు.

నాజర్ చర్చలు

అంతకు ముందు బ్రెజ్నెవ్, కొసిగిన్, మికోయాన్‌లతో నాజర్ యిదివరకే అధికార సంప్రదింపులు జరిపారు.

రేపు నాజర్ యుగోస్లేవియా పర్యటనకు బయలుదేరుతారు.

బ్రిటిష్ శాంతి సాధనసంఘం అధ్యక్షుని ప్రకటన

లండన్, సెప్టెంబరు 1

ఉత్తర వియత్నాం ప్రభుత్వం ప్రతిపాదించిన [illegible] ప్రధాన సూత్రాలను అమెరికా ఆమోదించితే, వియత్నాం విషయమై శాంతి సంభాషణలు ప్రారంభం కావటానికి అవకాశంవున్నదని బ్రిటిష్ పార్లమెంటు సభ్యులు, (బ్రిటిష్) వియత్నాం శాంతి సాధక సంఘం అధ్యక్షులు అయిన లార్డ్ బ్రాక్‌వే నిన్న అన్నారు.

మాస్కోనుండి తిరిగివచ్చిన అనంతరం ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ జెనీవా ఒప్పందాలకు ఈ నాల్గు సూత్రాలు అనుగుణంగా వున్నవని చెప్పారు.

తాను మాస్కోలో వుండగా ఉత్తర వియత్నాం రాయబారిని, దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన ప్రతినిధుల్ని కలుసుకున్నానని చెప్పారు.

పశ్చిమ యూరప్ వ్యవహారాలను చూసే సోవియట్ డిప్యూటీ ప్రధాని [illegible]ను కలుసుకొని రహస్య సంభాషణలు జరిపాననీ తన పర్యటన అనధికార పర్యటన అయినా, ఈ పర్యటనకు సంబంధించిన వివరమైన నివేదికను ప్రధాని విల్సన్‌కు అందజేస్తానని అన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులకు రెండవ దఫా తాత్కాలిక సాయం

కేంద్ర ప్రభుత్వం పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 31

వర్కింగ్ జర్నలిస్టులకు రెండవసారి తాత్కాలిక సహాయాన్ని మంజూరుచేసే విషయం ప్రస్తుతం కేంద్రప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు తెలుస్తున్నది.

వర్కింగ్ జర్నలిస్టుల చట్టం సెక్షన్ 13 (ఎ) ప్రకారం యిందుకేమైనా ప్రతిబంధకాలున్నవేమో పరిశీలించి సలహా యివ్వవలసిందిగా కార్మికమంత్రిత్వశాఖ న్యాయశాఖ వారిని అడిగింది.

దరిసి గ్రామంలో హైవేస్ శాఖ వారి గోతులవల్ల ముప్పు

జిల్లా కలెక్టరుకు గ్రామీణుల అర్జీ

దరిసి, ఆగస్టు 31

నెల్లూరు జిల్లా దరిశి గ్రామంలో హైవేస్ శాఖవారు రోడ్డు ప్రక్కన గోతులు తీయడంమూలంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ గోతుల నుండి నీరుపొంగి పల్లంలోవున్న గ్రామంలోకి ప్రవహించి అనేక యిండ్ల గోడలు కూలిపోయినవి.

హైవేస్‌శాఖవారు దర్శి నుండి పొదిలివెళ్ళే రోడ్డు ప్రక్కకాలువలలోని మట్టితీసి రోడ్డు ప్రక్కగా పోశారు. కాని [illegible] రోడ్డుప్రక్క గోతులను అలానే పూడ్చకుండా రోడ్డుప్రక్క కట్ట పోయనందున ఈ ప్రమాదం సంభవించింది.

ఇటీవల కురిసిన భారీవర్షాలకు ఈగోతులు నిండిపోయి క్రిందికి ప్రవహించాయి. [illegible] వేసినకట్ట రోడ్డునెత్తం కొట్టుకుపోయి ప్రక్కనవున్న ఇండ్లలోకి ప్రవహించి ఇండ్లగోడలను దెబ్బతీసింది. ఆప్రాంతంలోని ప్రజలు వర్షం కురుస్తున్నదంటే ఈ ప్రవాహం వల్ల ఇండ్లు కూలిపోతాయేమోనని హడలి పోతున్నారు.

ఈ విషయమై జిల్లా కలెక్టరుకు తెలుపుకుంటూ సదరు రోడ్డు ప్రక్కన హైవేస్ శాఖవారిచే మట్టి పోయించే ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ గ్రామస్థులు జిల్లా కలెక్టరుకు అర్జీ పెట్టుకున్నారు.

పంజాబ్ ప్రాంతీయ పథకం

సంత్ ఫతేసింగ్‌కు శ్రీ రామ్‌కిషన్ సూచన

జలంధర్, ఆగస్టు 31

ప్రాంతీయ కౌన్సిల్ పథకం గురించి తమ అభిప్రాయాలను ప్రధానికి, రాష్ట్రపతికి వివరించేందుకుగాను తమ ప్రతినిధిని పంపవలసిందిగా తాను సంత్ ఫతేసింగును కోరానని పంజాబ్ ముఖ్యమంత్రి రామ్‌కిషన్ నేడిక్కడ ఒక సభలో చెప్పారు.

ప్రాంతీయ పథకాన్ని తమ ప్రభుత్వం ఆమోదించిందనీ, దానిని అమలు జరపడానికి సిద్ధంగా వున్నామనీ ఆయన చెప్పారు.

దెబ్బతిన్న రెండు, నిరాహార ప్రకటనలు, అందుకు ప్రతివర్యలూ ఏ సమస్యనూ పరిష్కరించ లేవు.

హింసవల్ల, సిక్కుల సామరస్యంతో పరిష్కరించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవటం ఒక్కటే సరైన పద్ధతి అని ఆయన హితవు చెప్పారు.

పత్రికల వారు వృథా వివాదాలు మాని రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి.ఆర్. భగత్ [illegible] కె. యం. [illegible], మహారాష్ట్ర ఆర్థికమంత్రి సాదోబా పాటిల్ పరామర్శించారు.

వీర వియత్నాం

(2వ పేజీ తరువాయి)

తమను సమర్థిస్తున్న గోడిన్‌డియంను నియంతగా ప్రతిష్ఠించారు.

డియమ్ అధికారంలోకి వచ్చీరాగానే దక్షిణ వియత్నాంలో గతంలో ఫ్రెంచివారితో పోరాడిన దేశభక్తులను వేటాడ్డం ప్రారంభించారు. జెనీవా ఒప్పందం పూర్తి లేకపోయింది. దక్షిణ వియత్నాంలో అమెరికా తిష్టవేసింది.

అమెరికా దీనికంతా తన సాధన సంపత్తిని ధారాళంగా దిగుమతిచేసింది. దక్షిణ వియత్నాంలో దేశభక్తుల "వేటా"తో బాటు ఉత్తర వియత్నాంపై ప్రచ్ఛన్న యుద్ధం ఉధృతంగావించబడింది.

వియత్నాం ఏకీకరణ కోసం ఎన్నికల సమస్యే లేకుండా పోయింది.

1955 జులై 21 న ఉత్తర వియత్నాంలో జెనీవా ఒప్పందం ప్రథమ వార్షికోత్సవం జరుగుతున్నరోజునే సైగాన్‌లో ఆ ఒప్పందం ఫలితంగా పనిచేస్తున్న అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ ఆఫీసు మీద దుండగులు దాడిచేశారు. డియం ప్రభుత్వం ప్రోత్సాహంతోనే యీ దురాగతం జరిగింది. డియం "సహాయం కోసం విజ్ఞప్తి" అంటూ దక్షిణ వియత్నాంను పూర్తిగా అమెరికన్లకు కట్టబెట్టాడు.

దక్షిణవియత్నాం ప్రజలు డియంను ప్రతిఘటించ నారంభించారు. జెనీవా ఒప్పందం అమలు జరగాలనీ, వియత్నాం ఏకీకరణ జరగాలనీ వారు డిమాండుచేయ నారంభించారు.

1963 లో డియంకు ఉద్వాసన జరిగింది. ఈ దరిమిలా అమెరికా పాలకులు ఎన్నో తలలు మార్చారు, అయినావారు వియత్నాం ప్రజలను లొంగదీయ లేకపోయారు. ఈనాడు దక్షిణ వియత్నాంలో ఐదింట నాల్గువంతుల భూభాగం విముక్తి సంఘటన వశమైంది. దక్షిణ వియత్నాం దేశభక్తియుత శక్తులన్నింటి ఐక్యవేదికగా 1960 డిసెంబర్ 20 న ఈ విముక్తి సంఘటన ఏర్పడింది. అమెరికన్లు, వారి భృత్యుల ప్రభుత్వం క్రింద మిగిలిన ప్రదేశం బహుకొద్ది. సైగాన్ ప్రభుత్వానికి, వారి సంరక్షకులకు దక్షిణ వియత్నాంలో దెబ్బమీద దెబ్బ తగులుతూవుంది. అమెరికన్లు తమ ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రత్యక్ష యుద్ధంగా మార్చి ఉత్తర వియత్నాం కు విస్తరిస్తూ వుంది. వియత్నాం ప్రజల జాతీయ విముక్తి ఉద్యమం రెండో దశలో పడకొంపో ఏదు ప్రారంభించింది.

అప్రతిహత పురోగమనం

వియత్నాం ప్రజా స్వామికరిపబ్లిక్ ప్రజలు అప్రతిహతంగా ముందుకు సాగుతూనే వున్నారు. వీర వియత్నాం ప్రజ గతంలో ఫ్రెంచివారినీ త్రిప్పికొట్టినట్లే యీనాడు అమెరికన్ దురాక్రమణదారులనూ ఎదుర్కొంటున్నారు.

జెనీవా ఒప్పందం జరిగిన దరిమిలా ఉత్తర వియత్నాం సోషలిస్టు పథాన ముందుకుసాగింది. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యా వైజ్ఞానిక రంగాల్లోనూ ప్రజల జీవనప్రమాణం అభివృద్ధి విషయంలోనూ చాలా పురోగమించింది.

1955 సెప్టెంబరులో ఐక్యసంఘటన ఆమోదించిన దేశ అభ్యుదయ ప్రణాళిక పూర్తి చేయబడింది.

అమెరికన్ దురాక్రమణదారులు వియత్నాం ప్రజలూ శ్రమ ఫలితాలన్నింటినీ బుగ్గిపాలు చేయ జూస్తున్నారు. దక్షిణ వియత్నాంపై తమ పెత్తనాన్ని శాశ్వతం చేసుకొనే దుష్ట లక్ష్యం సాధించేకోసం వారు యీ దురాగతానికి పాల్పడుతున్నారు. ఉత్తర వియత్నాం వీర ప్రజలు తమ మాతృదేశ రక్షణకూ, తమ సోషలిస్టు విజయాల రక్షణకూ కృతనిశ్చయంతో వున్నారు. యావత్తు ప్రపంచ శాంతి కాముక మానవాళి వారికి అండగానిలిచివుంది.

'దేశం అవిభాజ్యం'

"వియత్నాం అవిభాజ్యం. వారు (మా జనాలు) జెనీవా ఒప్పందాన్ని గౌరవించాలి. దక్షిణ వియత్నాంనుంచి వైదొలగాలి. ఉత్తర వియత్నాంపై తమ కిరాతక దాడులను కట్టిపెట్టాలి." అని వియత్నాం ప్రజా తంత్ర రిపబ్లిక్ అధ్యక్షుడు, వియత్నాం జాతి పిత డాక్టర్ హోచిమిన్ యిటీవలనే హెచ్చరించారు.

వియత్నాం ప్రజలు నిస్పృహ చెందరు లేరు. వారు అజేయులు. దురాక్రమణదారుల ఓటమి ఖాయం.

ఆర్ట్ సిల్కు నూలు వాయిదా వ్యాపారం

బొంబాయిలో పోలీసుల పట్టివేత

బొంబాయి, ఆగస్టు 31

కొన్ని రకాల ఆర్టుసిల్కునూలు వాయిదా వ్యాపారం చేస్తున్నట్లు అనుమానం తగిలిన కొన్ని బొంబాయి కంపెనీలలో పోలీసులు యీ రోజు దాడులుచేసి సోదా జరిపారు.

ముఖ్యంగా బొంబాయిలోని తాంబా కాంటా వీధిలో ఈ దాడులు జరిపారు. దేవి యీ దాడులు జరుపుతున్నట్లు అనుమానించి ఒక ఉద్యోగిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరిశీలన కొరకు కొన్ని అనేక పత్రాలూ పోలీసులు దిగ్బంధం చేశారు.

ఆర్టుసిల్కు అన్ని రకాల వాయిదా వ్యాపారం ప్రస్తుతం నిషిద్ధం.

భారత్‌పై అణ్వాయుధ దాడి ప్రమాదంలేదు

లోక్‌సభలో స్వరణ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 30

అణువ్యాప్త పథకానికి వ్యతిరేకంగా భారతదేశం యింతవరకూ పుంటూవచ్చిందనీ, ఇకముందు కూడా ఆ పథకానికి వ్యతిరేకంగానే వుంటుందనీ నేడు లోక్‌సభలో ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి పునరుద్ఘాటించారు.

భారతదేశ విధానం గురించి బ్రిటిష్ ప్రభుత్వానికి సుస్పష్టంగా తెలియ జేశామనీ, మన భావాలు, విధానాలు బ్రిటిషు ప్రభుత్వానికి పూర్తిగా తెలుసుననీ శ్రీ భగత్ ఝా ఆజాద్, తదితరుల ప్రశ్నలకు సమాధానంగా శాస్త్రి చెప్పారు.

బ్రిటిష్ ప్రభుత్వ అణువ్యాప్త పథకాన్ని మొగ్గలోనే త్రుంచివేయాలని, అందుకు భారత ప్రభుత్వం తన వ్యతిరేకతను తెలియ జరచాలనీ శ్రీ భగత్ ఝా ఆజాద్ ప్రధాని ప్రధాని స్పష్టమైన హామీ యివ్వాలని కోరారు.

చైనా అణుబాంబులను ఉత్పత్తిచేస్తోందనీ, ఇండొనేషియా, పాకిస్థాన్‌లు అణుబాంబులను ఉత్పత్తి చేయడానికి ఉత్సహిస్తున్నాయనీ, ఈ సందర్భంగా భారత దేశం అణుబాంబును ఉత్పత్తి చేయరాదనే తన నిర్ణయాన్ని పునః పరిశీలన చేసుకుంటుందా అని శ్రీ హేమబారువా, తదితర సభ్యులు అడిగిన ప్రశ్నలకు ప్రారంభంలో శాస్త్రి సమాధానం చెప్పారు.

మన నిర్ణయాన్ని పునరాలోచించడానికి, మన విధానాన్ని మార్చుకోడానికి యిది తరుణం కాదని శాస్త్రి సమాధానం చెప్పారు.

అనేక కారణాలవల్ల ప్రభుత్వం అణుబాంబులు తయారుచేయరాదనే నిర్ణయాన్ని చేసిందనీ, ఈ విషయంలో అంతర్జాతీయ సమస్యలు కూడా యిమిడి వున్నాయనీ, ఐరాస నిరాయుధీకరణ సంఘంలో భారతదేశం ఒక ప్రత్యేక విధానాన్ని అనుసరిస్తూందనీ, ఆ సంఘం యీ విషయాన్ని ఆలోచిస్తూనే వున్నదనీ, అత్యంత ఉన్నత స్థాయిలో ఐరాసలో యీ విషయం ఆలోచించబడాలని భారతదేశం భావిస్తూందని శ్రీ శాస్త్రి చెప్పారు.

ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశం తన విధానాన్ని అనుసరిస్తూనే వుంటుందనీ, పరిస్థితుల్లో ఏదైనా మార్పు సంభవించినట్లయితే మాత్రం భారతదేశం తన విధానాన్ని పునరాలోచించు కోవలసి వస్తుందనీ ఆయన చెప్పారు.

అణుబాంబు ఉత్పత్తి చేయడానికిగాని, ఏదైనా అణ్వాయుధ సంధిలో చేరడానికిగాని భారత ప్రభుత్వ విధానం వ్యతిరేకంగా వున్నట్లు కనబడుతోందనీ, మనమీద అణుబాంబులతో యుద్ధం జరిగితే మనం ఎట్లా రక్షించుకోవలసి యుంటుందని శ్రీ పి. ఆర్. పటేల్ ప్రశ్నించారు.

విధమైన అణ్వాయుధదాడి జరుగుతుందని భారత ప్రభుత్వం అనుకోవటంలేదని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానం చెప్పారు.

యు. పి. కాంగ్రెస్ వ్యవహారాలపై నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 31

శాసనసభా సభ్యత్వాలకు రాజీనామా యివ్వటానికి అంగీకరించవలసిందిగా యు. పి. కాంగ్రెసులోని త్రిపాఠీ వర్గం సభ్యులు అందచేసిన మెమొరాండంపై కాంగ్రెసు అధిష్ఠానవర్గం రెండోరోజు కూడా నిర్ణయం తీసుకోలేదు.

తన అనుచరులు చేసిన ఫిర్యాదులపై విచారణ జరపవలసిందిగా త్రిపాఠీ తనను కోరారని కామరాజ్ ఈరోజు పత్రికల వారితో అన్నారు.

"అయితే ఎటువంటి విచారణ జరపాలో నే నింకా ఒక నిర్ణయానికి రాలేదు" అని కామరాజ్ చెప్పారు.

యు. పి. కాంగ్రెసులోని ఇరువర్గాలమధ్య రాజీ చేయడానికి జరిపిన ప్రయత్నాలు విఫలమయినట్లు కామరాజ్ అన్నారు.

సి. బి. గుప్తా గాని, ఆయన అనుచరులు గాని ఇంతవరకు కామరాజ్‌ను కలుసుకోలేదు.

అమెరికాకు మికోయాన్ అభినందన

జెమినీ విజయ యాత్రకై

మాస్కో, ఆగస్టు 31

జెమినీ-5 విజయయాత్రను అభినందిస్తూ సోవియట్ యూనియన్ అధ్యక్షులు అనస్తాస్ మికోయాన్, అమెరికా అధ్యక్షునికి యీ రోజు ఒక సందేశం పంపారు.

జి. పార్థసారథి గౌరవార్థం విందు

పాక్ ప్రతినిధి గైరుహాజరు

[illegible], ఆగస్టు 3

నేడు భారతదేశ నూతన గృహాలంకృత [illegible] లో భారతదేశ నూతన రాయబారి శ్రీ జి. పార్థసారథిని కలుసుకోడానికిగాను [illegible] అన్నిదేశాల ప్రతినిధులు హాజరు అయ్యారు.

[illegible] సోవియట్ రాయబారి [illegible] అమెరికారాయబారి ఆర్థర్ జె గోల్డ్‌బర్గ్ [illegible] రాయబారి [illegible] ప్రస్తుతం ఆర్థిక జరిగిన ఉత్సవానికి హాజరయ్యారు.

'సరిహద్దులో చైనా చొరబాట్లు లేవు'

న్యూఢిల్లీ, ఆగస్టు 31

ఈ సంవత్సరం మే 14 దరిమిలా చైనా సైనికులు మన భూభాగంలో ఎక్కడా సరిహద్దు దాటి చొరబడలేదని రక్షణమంత్రి శ్రీ చవాన్ ఈరోజు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

పశ్చిమ బెంగాల్ - పాక్ సరిహద్దులలో వాణిజ్యంపై ఆంక్షలు

కలకత్తా, ఆగస్టు 31

పశ్చిమ బెంగాల్ తూర్పు పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాలలో జరిగే వ్యాపార సరుకుల రవాణాపై నిషేధాజ్ఞలను మూడు జిల్లా మెజిస్ట్రేటులు జారీ చేశారు. ఈ నిషేధాజ్ఞలు సెప్టెంబరు 1వ తేదీనుండి అమలులోకి వస్తాయి.

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు:
70/80, మహాత్మా గాంధీ రోడ్, బొంబాయి-1

మా
విశాఖపట్టణం బ్రాంచి
(తాంపన్ వీధి లోనిది)
ఈ రోజే
2-9-1965
సేఫ్ డిపాజిట్ వాల్ట్ అమర్చబడిన
విశాలమైన కొత్త ప్రదేశమునకు
మార్చుచున్నాము.
'మాంగనీస్ హౌస్'
హార్బరురోడ్, విశాఖపట్టణం-1.
(టి. డి. కన్సార, జనరల్ మేనేజరు)